ఆదివారం వార్త
గత సంవత్సరాల్లో వింతలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 1 పేజీలు: 10+4 వెల: 6.50

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు మళ్లీ ఇడి సమన్లు
ఇమ్రాన్‌ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే..
5




# 'ఆత్మనిర్భర్'తో భారత్ ముందడుగు

## మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి దిక్సూచి



- చంద్రుని దక్షిణధ్రువంపై తొలిసారి అడుగిడిన అద్భుత విజయం
- జి-20 సదస్సు ఘనంగా నిర్వహించాం
- 370 ఆర్టికల్ రద్దు, మహిళలకు 33% రిజర్వేషన్లు ప్రభుత్వ ఘనతే..
- ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ నినాదంతో ముందుకు
- దేశంలో 25 కోట్ల మంది ప్రజలకు పేదరికం నుంచి విముక్తి
- కొత్త పార్లమెంటులో తొలిసారి ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 31:** భారత సంస్కృతి సాంప్రదాయాలు,సభ్యత సంస్కారాలు ఎంతోచైతన్యవంతమైనవని, మన పరిశోధనలు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఇపుడు ప్రపంచ దేశాలకు అనుసరణీయంగా మారాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పార్లమెంటు బడ్జెట్‌సమావేశాల సందర్భంగా తొలిరోజు ఉభయసభలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆత్మనిర్భర్‌దిశగా భారత్ ఎంతో ముందంజలో ఉందన్నారు. భారత్‌లోని శాంతినికేతన్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు లభించిందని, బిర్సా ముండా జన్మదినాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నామని ఆమెఅన్నారు. ఆదివాసీ యోధులను స్మరించు కోవడం భారత్‌కు గర్వకారణమని చంద్రుడి దక్షిణధృవంపై దిగిన తొలిదేశంగా భారత్ రికార్డు సాధించిందని రాష్ట్రపతి అన్నారు. ఆదిత్య ఎల్‌వన్ మిషన్‌ను భారత్ దిగ్విజయంగా ప్రయోగించిందని, భూమినుంచి 15 లక్షల కిలోమీటర్లదూరంలో ఉన్న కక్ష్యలోనికి ఆదిత్య ఎల్‌వన్ ప్రవేశించిందని ఆమె గుర్తుచేసారు.

జి20 దేశాల సదస్సును భారత్‌లోనిర్వహించడంద్వారా ప్రపంచదేశాలకు తలమానికంగా భారత్‌నిలిచిందని, ఆసియా క్రీడల్లో భారత్ తొలిసారి107 పతకాలుగెలిచి భారత్ క్రీడాపటిమను నిరూపించుకుందన్నారు. తొలిసారిగా భారత్‌చరిత్రలో నమోభారత్‌రైలును తెచ్చామని, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ నారీశక్తివందన్ అధినియం బిల్లును చట్టరూపంలోకి తీసుకురాగలిగామన్నారు. దీనివల్ల చట్టసభల్లో 33శాతం స్థానాలు మహిళ లకే రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. నాచిన్నప్పటినుంచి గరీబీ హటావో నినాదం వింటూనే ఉన్నానని, నిజమైన పేదరిక నిర్మూలన ఇప్పుడే కొనసాగుతున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు. లక్షకోట్లకు రక్షణ రంగ ఉత్పత్తులుపెరిగాయని, డిజిటల్ ఇండియా నిర్మాణం ఎంతోగొప్ప అంశమనిపేర్కొన్నారు. డిజిటల్ ఇండియాతోనే బ్యాంకింగ్ లావా దేవీలు మరింత సులువయ్యాయని ఆయుష్మాన్‌భారత్‌లో 57 కోట్లమంది >>2

# డిఎస్సీ నోటిఫికేషన్ జారీకి కేబినెట్ నిర్ణయం

- 16న వైఎస్సార్ చేయూత నిధులు విడుదల
- ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలకు రూ. 5వేల కోట్ల మేర నిధులు
- ఇంధన రంగంలో రూ. 22వేల కోట్ల పెట్టుబడులు
- వర్సిటీల్లో నాన్‌టీచింగ్ సిబ్బంది విరమణ 62 యేళ్లకు పెంపు
- మంత్రిమండలి కీలక నిర్ణయాలు



**విజయవాడ,జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ ఉపాధ్యాయు లకు శుభవార్త తెలిపింది.6100 టీచర్ల పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిఎం జగన్ అధ్యక్షతన బుధవారం సచివాల యంలో జరిగిన మంత్రి మండలి సమావేశం మొత్తం 40 అజెండా అంశాలతో పాటు డీఎస్సీ నిర్వహణపై కీలకంగా చర్చించింది. ఇందుకు సంబంధించిన ప్రకటన జారీకి నిర్ణయించింది. రెండేళ్ల పాటు గౌరవ వేతనం ఇచ్చేలా అప్రెంటిస్ విధానానికి అంగీకరించింది. డీఎస్సీకి హాజ రయ్యే ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఐదేళ్ల వయోపరి మితి సడలింపును ఇస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వెంటనే టెట్ పరీక్షను పూర్తి చేసి, ఫలితాలు ప్రకటించి డీఎస్సీనినిర్వహించే అంశం పైన మంత్రిమండలిలో చర్చ జరిగింది. వచ్చే వారంలోనే డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయించింది.దీనిపై విధి విధానాలను విద్యా మంత్రి బొత్స సత్యనారా యణ పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమావేశమై నిర్ణయిస్తారు. పాఠశాల విద్యా శాఖలో ఇతర ఖాళీలను పదోన్నతి,బదిలీ ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. వైఎస్సార్ చేయూత నాలుగవ విడుతకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఫిబ్రవరిలో 16వ తారీఖున వైఎస్సాఆర్ చేయూత నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది.

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు రూ.5వేల కోట్ల మేర నిధులు విడుదలకు ఆమోద ముద్ర వేసింది.ఎస్ఐపిబి సమావేశంలో నిన్న ఆమో దించిన అన్ని తీర్మానాలకు మంత్రి మండలి సమావేశం అనుమతించింది,ఇంధన రంగంలో రూ.22 వేల కోట్లు పెట్టుబ >>2

# భారీగా డిప్యూటీ కలెక్టర్ల బదలీలు

**రాజంపేట అర్బన్, జనవరి 31 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున డిఆర్ఒలు, ఆర్‌డిఒలు, డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను బదలీ చేస్తూ సిఎస్ జవహర్‌రెడ్డి జిఒఆర్‌టి నంబరు 217, 218, 219, 220, 221 జారీ చేశారు. బదలీ అయిన డిప్యూటి కలెక్టర్ల వివరాలిలా ఉన్నాయి. జె.పార్థసారధిని అల్లూరి సీతారామ రాజు జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా బదలీ చేశారు. పి.మురళీకృష్ణను తోటపల్లెబ్యారేజ్ యూనిట్-3 ఎస్‌డిసిగా బదలీ చేశారు. బి.సుదర్శన్‌దొరను శ్రీకాకుళంకెఆర్‌ఆర్‌సికి బదలీచేశారు. ఎం.అప్పా రావును శ్రీకాకుళం ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫిసర్‌గా బదలీ చేశారు. వెంకటసత్యసాయి రామ్మోహన్‌ను వంశదార ప్రాజెక్టు యూనిట్-4 ఎస్‌డిసిగా బదలీచేశారు. జి.జయదేవిని వైజాగ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా బదలీ చేశారు. వి.వెంకటరమణను అల్లూరి సీతారామరాజు జిల్లా కున్నవరం యూనిట్-2 ఎస్‌డిసిగా, రాజంపేట ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డిని అనంత పురం డిఆర్ఒగా, రాజంపేట ఆర్‌డి ఒగా గుంటూరు ఫారెస్ట్ సెటిల్‌మెంట్ >>2

# నేడు పార్లమెంటుకు ఓటాన్ అకౌంట్

## సమర్పించనున్న ఆర్థికమంత్రి నిర్మలమ్మ



**న్యూఢిల్లీ, జనవరి 31:** పార్లమెంటుఎన్నికలు జరగనున్న క్రమంలో పార్లమెంటులో ప్రవేశపెట్ట నున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై అందరి ఆశలు నెలకొన్నాయి. వాస్తవానికి ఈ బడ్జెట్‌లో వరాలేమీ ఉండబోవని ఇప్పటికే ఆర్థిక మంత్రి స్పష్టంచేసిన ప్పటికీ కేంద్రం ఎన్నికల తాయిలాలు ఏమైనా ప్రకటిస్తుందేమోనన్న ఉత్కంఠ సామాన్య మధ్య తరగతి కుటుంబాలతోపాటు వాణిజ్య, పారిశ్రా మికరంగంలో కూడా ఉంది. అదేవిధంగా మూల ధన వ్యయం పెంచడంద్వారా ఉపాధిపెంచే కార్యాచరణ ఏదైనా ఉందా అన్న అంశంపైనా నిరుద్యోగ యువత ఎదురుచూస్తోంది. ఆర్థిక స్థిరీ కరణకే ప్రభుత్వం ఎక్కువప్రాధాన్యత ఇస్తుందని పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు అంచనావేస్తు న్నాయి. మరీ ముఖ్యంగా అన్నదాతలకు మరింత అండగా నిలవాలని చూస్తోంది.

ఏడాదికి ఆరువేలుగా మూడుదఫాల్లో ఇస్తున్న పెట్టుబడిసాయం ఈసారి తొమ్మిదివేలకు పెంచు తుందన్న ప్రచారం ఉంది. మహిళా రైతులకు పెట్టుబడి సాయం రెట్టింపుచేసే ఛాన్స్ కూడా లేకపోలేదన్న వాదన ఉంది. దీనివల్ల మహిళా ఓటర్లను మోడీ సర్కారు తనవైపునకు లాక్కునే యత్నంచేస్తోంది. పారిశ్రామిక ఉత్పత్తి మందగిం చిన నేపథ్యంలో గ్రామీణప్రాంతాల్లో డిమాండ్‌ను పెంచే చర్యలకు ఊతం ఇస్తోంది.

ఎఫ్‌ఎంసిజి విక్రయాలు గతఏడాది గ్రామీణ భార తావనిలో 9.6శాతంగా ఉన్నాయి. గ్రామీణుల ఆదాయం, కొనుగోలు శక్తిపెంపుపై కేంద్రం దృష్టి సారించాలి. వ్యవసాయేతర ఆదాయం పెంచుకు నేలా చిన్నసన్న కారురైతులను ప్రోత్సహించాలి. విద్యవైద్యరంగాలకు కేటాయింపులుకూడా పెంచా ల్సిన అవసరం ఉంది. పిఎం ఆవాస్ యోజన, ఎంఎన్‌రేగాపథకాలకు ఈసారి >>2




# 5 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపి అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది.ఫిబ్రవరి 5,6,7 తేదీల్లో సమా వేశాలు జరగనున్నాయి.అందుకు అనుగు ణంగా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతుండటంతో ఈలోగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనుంది ప్రభుత్వం దీనికి సంబంధించి ఎప్పటి నుంచి సమావే శాలు నిర్వహించాలనే దానిపై ప్రభుత్వం అధికారులతో చర్చించింది. ఫిబ్రవరి ఐదో తేదీ సోమవారం నుంచి అసెంబ్లీ సమావే శాలు నిర్వహించాలని నిర్ణయించింది. మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వ హించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. అయితే ఎన్నికల దృష్ట్యా ఈ సారి పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది సర్కార్. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో డిమాండ్లపై పెద్దగా చర్చ కూడా జరిపే అవ సరం ఉండదు. అందుకే మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తే సరిపో తుందనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎన్నికలు పూర్తయి కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ అవసరమైన డిమాండ్లపై బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. >>2

# డిజిపి విఆర్‌ఎస్‌పై వెళ్లాలి

## పోలీసు వ్యవస్థను నడిపించలేని 'అధిపతి'

### మార్టూరు, క్రోసూరు ఘటనలే రౌడీ రాజ్యానికి నిదర్శనం: చంద్రబాబు


కార్యక్రమంలో మాట్లాడుతున్న చంద్రబాబు

**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పాలనా వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, ఊరూరా జగన్ గూండా రాజ్ మాత్రమే ఉందని టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మార్టూరులో మారణాయుధాలతో మైనింగ్ తనిఖీలు చేయటం, పల్నాడు జిల్లా క్రోసూరులో రౌడీమూకల విధ్వం సానికి పోలీసులు సహకారం.. అనేది పూర్తిగా గాడితప్పిన పాలనకు నిదర్శనం అనిఅన్నారు. మార్టూరులో గూండాలతో, మారణాయు ధాలతో గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీలుపేరిట చేసిన అరాచకం.. వ్యవస్థల విధ్వంసానికి నిదర్శనమని పేర్కొన్నారు. మైనింగ్ శాఖలో ఒక ఏడీ స్థాయి అధికారి రౌడీలతో తనిఖీలకు వచ్చిన ఘటన రాష్ట్రంలో గూండారాజ్‌కు ఉదాహరణగా నిలుస్తోందని చెప్పారు.. దీన్ని ప్రశ్నించిన వారిపైనే కేసులు పెట్టి అరెస్టు చేసినందుకు పోలీసులు, అధికారులు సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా క్రోసూరులో ఎమ్మెల్యే కుమారుడు వందల మందితో ప్రజల ఆస్తులపై దాడికి దిగితే చర్యలు తీసుకోకపోగా, పోలీసులు సహకరించారని ఆయన తప్పుబట్టారు.

రాష్ట్ర పోలీసుశాఖ గౌరవాన్ని దిగజార్చిన ఇలాంటి ఘటనలపై స్పందించని డిజిపి ఎందుకుని చంద్రబాబు ప్రశ్నించారు.. తాను అధిపతిగా ఉన్న వ్యవస్థను తానే నడిపించలేని పరిస్థితి వచ్చినపుడు డిజిపి ఆ స్థాయి పోస్టులో కూర్చోటానికి >>2

# ఐదో జాబితా విడుదలచేసిన వైఎస్సార్సీ

## నాలుగు ఎంపి, మూడు అసెంబ్లీ స్థానాలకు ఇన్‌ఛార్జీల మార్పు

**విజయవాడ,జనవరి31ప్రభాతవార్తప్రతినిధి:** సుదీర్ఘకసరత్తు తరువాత ఎట్టకేలకు వైకాంగ్రెస్ పార్టీ బుధవారం పార్లమెంటు, అసెంబ్లీ ఇన్‌చార్జిలతో ఐదవ జాబితాను విడుదల చేసింది.ఇప్పటికే నాలుగు జాబితాలను విడుదల చేసిన వైకాంగ్రెస్ పార్టీ అయిదువ జాబితాల్లో భారీ మార్పులు చేర్పులు ఉంటాయని భావించినా అలా జరుగలేదు. ఆ పార్టీ తాజా జాబితాల్లో నాలుగు ఎంపీ,మూడు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది.ఈ మేరకు వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది.కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్, మచిలీపట్టణం ఎంపీగా సింహాద్ర రమేష్‌బాబు, నర్సరావుపేట ఎంపిగ పాలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, తిరుపతి ఎస్సీ ఎంపీ స్థానానికి మద్దిల గురు మూర్తి, అరుకువేలి (ఎస్టీ) అసెంబ్లీకి రేగం మత్స్యలింగం, >>2

# ప్రభుత్వ పాఠశాలల్లో ఐబి సిలబస్

## విద్యారంగంలో మరో కీలక సంస్కరణ

### సిఎం జగన్ సమక్షంలో ప్రభుత్వం, ఐబి మధ్య ఒప్పందం

**విజయవాడ, జనవరి31, ప్రభాతవార్తప్రతినిధి:** ధనిక, పేద విద్యార్థుల మధ్య ఉన్న విద్యాంతరాలను రూపు మాపే దిశలో ప్రభుత్వం మరో కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టిందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హనరెడ్డి వెల్లడించారు.మన ప్రభుత్వ పాఠశాలల, కళాశాల విద్యార్థులు ప్రపంచస్థాయిలో పోటీ పడేలా నెగ్గేలా తీర్చిదిద్దడంలో మరో కీలక అడుగు వేసామ న్నారు.విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక సంస్కరణ చేపట్టింది.

ప్రపంచ స్థాయిలో పోటీ పడేవిధంగా ప్రభుత్వ పాఠ శాలల్లో అంతర్జాతీయ ఐబీ సిలబస్ తీసుకురా నున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్‌సీఈ ఆర్టీతో అంతర్జాతీయ విద్యాబోర్డు ఐబి భాగ స్వామ్యం కాబోతుంది.దీనికి సంబంధించి ఈ రోజు ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో ఒప్పందం కుదిరింది. సిఎం జగన్, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణల సమక్షంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్,ఐబీ చీఫ్ ఎడ్యుకేషన్ ఆఫీ సరు డాక్టర్ అంటాన్ బెగిన్‌లు పర స్పరం ఒప్పంద పత్రాలపై సంతకాలుచేసారు.

2025 విద్యా సంవ త్సరంనుంచి ఐబీ సిలబస్‌లో విద్యాబోధన చేపట్టను న్నారు. జూన్ 2026 నుండి రెండో తరగతిలో ఐబిలో విద్యాబోధన అందించే విధంగా ప్లాన్ చేస్తున్నారు. క్రమంగా ఒక్కో ఏడాది ఒక్కో తరగతికి పెంచుతూ 2035 నాటికి 12వ తరగతి వరకు ఐబీ సిలబస్ ప్రారంభించనున్నారు. విద్యార్థు లకు ఐబి, రాష్ట్ర బోర్డుల జాయింట్ సర్టిఫికేషన్ అందించను న్నారు. మొత్తంగా సీఎం జగన్ సమ క్షంలో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌సీఈఆర్టీ), ఇంటర్నేషనల బాకలారి యేట(ఐబి) అధికారులు ముఖ్యమంత్రి సమక్షంలో పరస్పరం ఎంవోయుపై సంతకాలు చేసిన ఈ కార్యక్రమం రాష్ట్ర విద్యారంగ చరిత్రలో ఒక కీలక మలుపుగా మారు తుందని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు.

ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగంలో పోటీపడి గెలవడానికి విద్యార్థులను సిద్ధం చేయడానికి రాష్ట్రం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలో ఈ రోజు బలీయమైన ముందు అడుగుపడిందన్నారు. ఇంగ్లీషు ప్రాథమిక స్థాయి నుంచి సీబీఎస్ఇ నుంచి ఐబికి మారడం ద్వారా బోధనా మాధ్యమంగా మార్చ బడింది. సబ్జెక్ట్ టీచరు కాన్సెప్ట్ 3వ తరగతి నుంచి ప్రవేశపెట్టబడింది. ద్విభాషా పాఠ్యపుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ నిఘంటువుతో సహా 9 అంశాలతో కూడిన జగనన్న విద్యాకానుక కిట్‌లు విద్యార్థులకు సరఫరా చేయబడుతున్నాయి.



బడ్జెట్ సమర్పించనున్న సందర్భంగా అధికారులతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# 5 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

>> మరో వైపు వైఎస్సార్సీపి ప్రభుత్వానికి ఈ అసెంబ్లీ సమావేశాలే చివరి సమావేశాలు కావడం విశేషం మళ్లి కొతనత సర్కార్ కొలువుదీరిన తర్వాత సమావేశాలు జరగనున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు సంబంధించి రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలపై శాఖల నుంచి ఆర్థిక శాఖ అధికారులు ప్రతిపాదనలు తీసుకున్నారు. బడ్జెట్‌పై సీఎం జగన్ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సమావేశాలు త్వరలో ప్రారంభం కానుండటంతో ఎమ్మెల్యేల అనర్హతపై ఈలోగానే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు వాసుపల్లి గణేష్‌లు స్పీకర్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. మరో ముగ్గురు ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కరణం బలరాం మద్దాలి గిరిధర్‌లు హాజరుకాలేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల వివరణ కూడా. తీసుకోవడంతో ఇక స్పీకర్ నిర్ణయమే మిగిలింది. దీంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభానికంటే ముందే ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.

# కలెక్టర్ల బదలీలు

>> ఆఫీసర్ మోహన్‌రావును నియమించారు. ఎం.లావణ్యను శ్రీకాకుళం ఎస్‌సి కార్పొరేషన్ ఇడిగా బదిలీ చేశారు. కోనసీమ జిల్లా కొత్తపేట ఆర్‌డిఒగా జివివి సత్యనారాయణను బదిలీ చేశారు. మన్యం జిల్లా డిఆర్‌ఒగా శ్రీనివాస్‌ను బదిలీ చేశారు. వైజాగ్ ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా గౌతమికుమారిని నియమించారు. ఎన్‌టిఆర్ జిల్లా డిఆర్‌ఒగా వల్లభనేని శ్రీనివాస రావును నియమించారు. అనకాపల్లె హౌసింగ్ పిడిగా ఎల్లంపల్లె శ్రీనివాసులును నియమించారు. అల్లూరు సీతారామరాజుజిల్లా డిఆర్‌ఒగా ఎస్‌వి లక్ష్మణమూర్తిని నియమించారు. కాకినాడ డిఆర్‌ఒగా తిప్పే నాయక్‌ను నియమించారు. ఏలూరు డిఆర్‌ఒగా డి.పుష్పమణిని నియమించారు. విజయవాడ ఆర్‌డిఒగా భవానిశంకర్‌ను నియమించారు. గుంటూరు డిఆర్‌ఒగా పెద్ది రోజాను నియమించారు. కృష్ణాజిల్లా డిఆర్‌ఒగా కె.చంద్రశేఖర్‌రావును నియమించారు. చీరాల ఆర్‌డిఒగా జి.సూర్యనారాయణరెడ్డిని నియమించారు. నరసరావుపేట ఆర్‌డిఒగా పి.సరోజినిని నియమించారు. కర్నూలు ఆర్‌డిఒగా ఎం.శేష రెడ్డిని నియమించారు. మదనపల్లె ఆర్‌డిఒ సి.హరిప్రసాద్‌ను నియమించారు. నంద్యాల డిఆర్‌ఒగా ఎ.పద్మజను నియమించారు. చిత్తూరు ఆర్‌డిఒగా బి.పుల్లయ్యకు పోస్టింగ్ ఇచ్చారు. డోన్ ఆర్‌డిఒగా బి.మహేశ్వర్‌రెడ్డిని నియమించారు. నగిరిఆర్‌డిఒగా కె.వెంకటరెడ్డిని నియమించారు. జమ్మలమడుగు ఆర్‌డిఒగా ఎ.శ్రీనివాస్‌ను నియమించారు. ధర్మవరం ఆర్‌డిఒగా శివరామిరెడ్డిని నియమించారు. పశ్చిమగోదావరి జిల్లా డిఆర్‌ఒగా జింకా ఉదయ్‌భాస్కర్‌ను నియమించారు.

# కేబినెట్ నిర్ణయం

>> దుల ప్రతిపాదనలకు కేబినేట్ ఆమోదం తెలిపింది, తద్వారా 5300మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.3350 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌ల ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 12,065 కోట్లు పెట్టుబడితో 3350 మెగా వాట్ల సోలార్ ప్రాజెక్టులను జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది.ఇందులో భాగంగా వైఎస్సార్ జిల్లా చక్రాయపేట వద్ద 400 మెగావాట్లు,సత్యసాయి జిల్లా ముదిగబ్బ వద్ద 1050 మెగావాట్లు, అనంతపురం జిల్లా కనగాన పల్లె,రాప్తాడుల్లో 1050 మెగావాట్లు అనంతపురం జిల్లాలో డీ.హీరాహాల్,బొమ్మనహాళ్ 850 మెగావాట్ల సోలార్ ప్లాంట్లఏర్పాటు చేయనుంది.ఈ ప్లాంటు ఏర్పాటు ద్వారా 3,300 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు దక్కుతాయి.నంద్యాల జిల్లా అవుకు మండలం కునుకుంట్ల, కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం జలదుర్గం వద్ద రెండు విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటుతో రూ.1287 కోట్లు పెట్టుబడి పెడుతూ, ప్రత్యక్షంగా 200మందికి ఉద్యోగాల కల్పన లభిస్తుంది.శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పులిగుండ్లపల్లెలో 1000 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు ఏర్పాట్లు చేయనున్న సోలార్ ప్రాజెక్టును అగ్వాగ్రీన్ ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్‌కు రూ.4వేలు కోట్లు ఖర్చు అవుతుంది.1000మందికి ఉపాధి లభిస్తుంది.కర్నూలు జిల్లా ఆస్పరి వద్ద 200 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్‌ను ఎక్రోన్ ఎనర్జీ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ చేస్తుంది. రూ.1350 కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు ద్వారా 200మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి. అనంతపురం ఉమ్మడిజిల్లాలో రెన్యూ విక్రంశక్తి ప్రైవేటు లిమిటెడ్, రూ.3600 కోట్లుతో 600లమెగావాట్ల విండ్‌పవర్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనుంది.దీని వలన 600 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్‌ఐపిబీ) ఇందుకు నిన్న జరిపిన సమావేశంలో ఆమోదించింది. మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ లభించింది.ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్ అమలుకు ఆమోదాన్ని కేబినేట్ తెలిపింది. యూనివర్శిటీల్లో నాన్ టీచింగ్ సిబ్బంది పదవి విరమణ వయస్సు 62ఏళ్ళకు పెంపుకు ఆమోదం తెలిపింది.అటవీశాఖలో 689 పోస్టుల భర్తీకి ఏపీకేబినెట్ ఆమోదం తెలిపింది.డిస్కంలకు రూ.1500కోట్ల రుణం తీసుకునేందుకు బ్యాంకు హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. న్యాయవాదుల సంక్షేమ చట్టసవరణకు ఆమోదం తెలిపింది.అసైన్డ్ భూముల మార్పిడి నిషేధ చట్ట సవరణ బిల్లుకు అంగీకారం తెలిపింది. ఏపి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెజిస్లేచర్ స్టడీస్ అండ్ ట్రైనింగ్ సంస్థ ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి కుటుంబ భద్రతకు ఏర్పాటు చేసే స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో 25మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి మంత్రిమండలి అంగీకారం తెలిపింది. డిజిటల్ ఇన్‌ఫ్రా కంపెనిని రద్దు చేస్తూ కేబినేట్ నిర్ణయం తీసుకుంది.ప్రతి గ్రామ పంచాయతీకి తప్పని సరిగా పంచాయతీ కార్యదర్శి ఉండాలన్న నిర్ణయానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. 500లోపు జనభా ఉన్న పంచాయతీలకు కార్యదర్శి నియామకం చేయాలని కేబినేట్ నిర్ణయం తీసుకుంది.

## ఇడి అదుపులో జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్

**రాంచి, జనవరి 31:** భూకుంభకోణానికి సంబంధించి నిధులు బదలాయించారని, అనేక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఇడి అధికారులు జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్‌ను ఏనిమిషంలో అయినాఅరెస్టుచేయవచ్చన్న భావనతో సోరెన్ తన పదవికి రాజీనామాచేసారు. ఆయనభార్య కల్పనాసోరెన్‌కు పదవిని కట్టబెడతారని ముందుగా ప్రచారం జరిగినా అంచనాలు తల్లకిందులుచేస్తూ ముఖ్యమంత్రి పీఠంపై కొత్త పేరును తెరపైకి తెచ్చారు. జార్ఖండ్ కొత్త సీఎంగా హేమంత్‌కు అత్యంత సన్నిహితుడయిన చంపై సోరెన్‌ప్రమాణస్వీకారానికి రంగం సిద్ధం అయింది. ప్రస్తుతం సోరెన్ మంత్రివర్గంలో ఆయన కేబినెట్‌మంత్రిగా కొనసాగుతున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటనుంచి రాంచీలోని హేమంత్‌సోరెన్ నివాసానికి వచ్చిన ఈడీ అధికారుల బృందం భూకుంభకోణం కేసులో ఆయనను సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలోనే ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ హేమంత్‌సోరెన్‌ను అరెస్టుచేసే అవకాశాలు ఉన్నట్లు కనిపించాయి. ఈక్రమంలోనే సీఎం పదవికిహేమంత్‌సోరెన్ రాజీనామాచేసారు. రాజ్‌భవన్‌కు చేరుకున్న సోరెన్ గవర్నర్‌కు రాజీనామా లేఖను అందించారు. జార్ఖండ్‌ముక్తిమోర్చా ఎమ్మెల్యేలు అంతా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. వారితోపాటు కూటమిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.



బీహార్‌లోని కతిహార్‌లో బుధవారం జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# డిజిపి విఆర్ఎస్‌పై వెళ్లాలి

>> అనర్హులు అని అన్నారు. ఒకపుడు దేశం కీర్తించిన మన పోలీసుశాఖ కళ్లముందు పతనం అవుతుంటే కట్టడి చేయలేని డిజిపి తక్షణమే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని సూచించారు. కిందిస్థాయి అధికారులు తప్పుచేస్తే సరిదిద్దాల్సిన జిల్లా ఎస్పీలు, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అరాచకాలకు కొమ్ముకాసున్నారని అన్నారు. చట్టాన్ని అమలు చేయలేని ఆయా జిల్లాల ఎస్పీలు ఖాకీ యూనిఫాం తీసేసి వైఎస్సార్సీ జెండానే యూనిఫాంలా కుట్టించుకోవాలని చంద్రబాబు సూచించారు. పోలీసు శాఖలో ఇలాంటి అసమర్థ ఎస్పీలు, అధికారులు హోంగార్డులతో సెల్యూట్ కొట్టించుకునేందుకు కూడా అర్హులుకాదని చంద్రబాబు మండిపడ్డారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న అధికారులు, చట్టానికి కట్టుబడి పనిచేయాలని చంద్రబాబు అన్నారు. మరో రెండు నెలల్లో ఈ రౌడీమూకలను ప్రజాకోర్టు శిక్షిస్తుందని, తప్పు చేసిన అధికారులను న్యాయస్థానాలు తప్పక శిక్షిస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఎన్నికల కోసమే డిఎస్సీ పేరుతో జగన్నాటకం

### పరీక్ష ఎప్పుడు.. పోస్టుల భర్తీ ఎప్పుడు?: లోకేష్

**అమరావతి, జనవరి 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలకు రెండు నెలల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ అంటూ సిఎం సరికొత్త జగన్నాటకానికి తెరలేపారని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.. 4 సంవత్సరాల 10 నెలలుగా ఉపాధ్యాయుల భర్తీని పట్టించుకోకుండా ఇపుడు రాజకీయ ఎత్తుగడలో భాగంగా ఎన్నికల ముందు హడావుడి చేస్తున్నారని అన్నారు. అబద్ధాలు, మోసం, వంచనకు బ్రాండ్ అంబాసిడర్ అయిన జగన్ ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయి, మెగా డిఎస్సీ ఇస్తాఅని అన్నారని, ఆ తర్వాత ఏడాదికి ఒక డిఎస్సీ అన్నారని, గిరిజన యువతకు ప్రత్యేక డిఎస్సీ అన్నారని గుర్తుచేశారు. ఇపుడు చివరకు ప్రజాగ్రహానికి గురై ఇంటికెళ్లే ముందు 6 వేల పోసనఉటలు భర్తీచేస్తానంటున్నారని తెలిపారు.. 2021-22 నాటికి ఎపిలో 50వేల టీచర్ పోస్టులు ఖాళీగాఉన్నాయని, 12,386 పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నామని కేంద్రం పార్లమెంట్ సాక్షిగా చెప్పిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 18వేల ఖాళీలు ఉన్నాయి కానీ, 8,366 పోస్టులు భర్తీచేస్తామని మంత్రి బొత్స అసెంబ్లీలో సెలవిచ్చారన్నారు.. ఇపుడు అందులో కూడ 2,366 పోస్టులు కోత పెట్టి 6వేలపోస్టులకు నోటిఫికేషన్ అంటున్నారని లోకేష్ విమర్శించారు..సిఎం జగన్, మంత్రి బొత్స మాత్ర పూటకోమాట చెబుతూ, చివరకు నిరుద్యోగులను నిండా ముంచేశారన్నారు.

## వైఎస్సార్సీలో మాజీ మంత్రి రావెల కిశోర్

**విజయవాడ.జనవరి31,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి రావెళ కిశోర్‌బాబు బుధవారం సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్ పార్టీలో చేరారు.వైకాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి సిఎం జగన్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న నిజమైన నేత సిఎం జగన్ అన్నారు. సిఎం జగన్ స్ఫూర్తితో తాను స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు కిశోర్ తెలిపారు.ఆయన ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు.ఐఆర్‌టీఎస్ మాజీ అధికారిగా అయిన రావెల 2014లో టీడీపీ పక్షాన పత్తిపాడు(ఎస్సీ) నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏ గెలిచారు.కొంత కాలం మంత్రిగా పనిచేసారు.అనంతర కాలంలో జనసేన,బిజెపి, బిఆర్ఎస్‌లో పనిచేసారు.ప్రస్తుతం వైకాంగ్రెస్‌లో చేరారు.

## విడుదలచేసిన వైఎస్సార్సీ

>>అవనిగడ్డ అసెంబ్లీకి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, సత్యవీడు(ఎస్సీ) అసెంబ్లీ స్థానానికి నూకతోటి రాజేష్‌లను ఎంపిక చేసారు.అయిదవ జాబితాల్లో చాలా సంచలనాలు చోటు చేసుకుంటాయనుకున్న దశలో వైకాంగ్రెస్ పలు అభ్యర్థుల ఎంపిక విషయంలో సున్నిత అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# భారత్ ముందడుగు

>> సభ్యులున్నారని, జాతీయ రహదారులపరంగా లక్షా 40 వేల కిలోమీటర్లు నిర్మించామని రాష్ట్రపతి పేర్కొన్నారు. 39 వందేభారత్‌రైళ్లు, యువశక్తి, నారీశక్తి, రైతులు, పేదల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. పదిలక్షల ఉజ్వలగ్యాస్‌కనెక్షన్లు ఇచ్చామని, కరోనా మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ద్రౌపది ముర్ము అన్నారు. అంతేకాకుండా పదిలక్షల కిలోమీటర్లదూరంగ్యాస్‌పైపులైన్లు ఏర్పాటుచేసామని, ముంబయిలో అటల్‌సేతు అతిపెద్ద వంతెనను ప్రారంభించామన్నారు. అదేవిధంగా ఆసామాన్య మధ్యతరగతికి అందుబాటులోకి పన్నుల వ్యవస్థను తెచ్చామని, ఏడు లక్షల ఆదాయం వరకూ పన్నులే లేవని, రెండుకోట్లమంది మహిళలు స్వయం సమృద్ధి సాధించామన్నారు. పిఎం కిసాన్‌ద్వారా పదికోట్లమంది రైతులకు పెట్టుబడిసాయం అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో 25 కోట్లమంది ప్రజలను పేదరికంనుంచి విముకినతకల్పించామని, సరళీకృత వాణిజ్యంలో మోడీ సర్కారు విప్లవాత్మక మార్పులుతెచినచందన్నారు. లక్షకుపైగా స్టార్టప్‌లను ప్రోత్సహించామని, డీబీటి కింద రూ.25 లక్షలకోట్లు ప్రజలకు నేరుగా అందించామన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలో 46శాతం భారత్‌దేనని అన్నారు. విద్యాపరంగా జాతీయ విద్యావిధానం ఎంతో మేలైనదన్నారు. ఇంజనీరింగ్,మెడిసిన్ విద్యలు కూడా మాతృభాషలో చదివే అవకాశం కల్పించామని, వైద్యకళాశాలలను గణనీయంగాపెంచామని అన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌తో భారత్ స్వయం సమృద్ధిని సాధించిందన్నారు. శతాబ్దాలుగా కలలుకన్న రామాలయ నిర్మాణం సాకారం అయిందని, ఎన్నో అడ్డంకులు అధిగమించి ఆలయం ప్రారంభించామన్నారు. 5జి నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందని కొత్తక్రిమినల్‌చట్టాలు తెచ్చామని, ఏక్‌భారత్‌శ్రేష్ట్‌భారత్ నినాదంతో ముందుకుపోతున్నామన్నారు. కరోనాకాలంలో 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందించామన్నారు. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నామని, సౌర విద్యుదుత్పత్తిలో మనదేశం ప్రపంచంలోనే ఐదోస్థానంలో నిలిచిందని, దేశంలో లక్షకకుపైగా స్టార్టప్‌లున్నాయన్నారు.పర్యాటకరంగంలో యువతకు ఉపాధి కల్పించామని,అ ండమాన్, లక్షద్వీప్ వంటిప్రాంతాలపై పర్యాటకులకు ఆసకినతపెరిగిందని, అయోధ్యలోప్రాణప్రతిష్ట తర్వాత 13 లక్షలమంది బాలక్‌రామ్‌ను దర్శించుకున్నారని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# ఓటాన్ అకౌంట్

>> బడ్జెట్‌లో ప్రాధాన్యం పెరగవచ్చన్న అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళికరిస్థితులు భారత్‌పై ఎంతమాత్రం ప్రభావంచూపించలేదు. 2023-24లో దేశ జిడిపి వృద్ధిరేటు 7నుంచి 78.3శాతం ఉంటుందని ఆర్బీఐ అంచనావేసింది. 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా మారాలని, 2025కల్లా ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా రావాలన్న పట్టుదలతో ఉంది. ఇందుకుగాను మేకిన్‌ఇండియాను మరింత ప్రోత్సహించాలి. రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరు 5.7శాతంగా ఉంది. కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆదాయపు పన్నుశ్లాబుల్లో ఈసారి పెద్దగా మార్పులుండకపోవచ్చు. అల్పాదాయ, మధ్యాదాయ వేతన జీవులకు ఊరటనిచ్చేలా ప్రామాణిక తగ్గింపు పరిమితిని లక్షకు పెంచవచ్చని భావిస్తున్నారు. బడ్జెట్‌లో హైస్పీడ్ రైళ్ల ప్రస్తావన ఉంటుంది. తాత్కాలికపద్దులోనే ఏకంగా 2.8నుంచి మూడులక్షలకోట్లవరకూ రైల్వేలకు కేటాయింపులుండొచ్చని తెలుస్తోంది. ఇక పునరుత్పాదక ఇంధనం, ఫిన్‌టెక్, విద్యుత్ వాహనాలు,ఆరోగ్యసేవలు బీమా బయోటెక్నాలజీ, కృత్రిమ మేధ వంటి రంగాలకు బడ్జెట్‌లోప్రోత్సాహకాలు కూడా ఉంటాయన్న ఆశలున్నాయి. భారత ఎగుమతుల్లో 40శాతం ఎంఎస్ఎంఇ రంగానిదే. వారికి రుణపరపతి వెసులుబాటు మరింతపెరగాలని ఆ రంగం డిమాండ్‌చేస్తోంది. ఉత్పత్తిరంగం, సేవలరంగంపై వ్యయం పెరిగితే ఉపాధి మరింతపెరుగుతుంది. మూలధన వ్యయం పెరిగితే జిడిపి వృద్ధిరేటు పెరుగుతుంది. కొత్త కొలువులు వస్తాయి. ఇపుడు ద్రవ్యలోటు జిడిపిలో 5.9శాతంగా ఉంది. 2025-26కల్లా 4.5శాతానికి తగ్గిచేందుకు కృషిజరుగుతోంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు బడ్జెట్‌లో విధించిన లక్ష్యాలకు మించి రావడం సర్కారుకు మంచిదే. ప్రస్తుతం మూలధన వ్యయం 10.01 లక్షలకోట్లుగా ఉంటుందని అంచనా ఉంది. దీనివల్ల నిరుద్యోగ సమస్య తగ్గడంతోపాటు వృద్ధికారకమైన మౌలిక ప్రాజెక్టులు ఉంటాయి. మొత్తంగాచూస్తే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో నిర్మలమ్మ పెద్దగా ఉపశమనంకల్పించే ప్రయోజనాలు ఉండకపోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 01-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.షష్ఠి మ.2.04, చిత్త రా.3.48
వ.ఉ.10.01-11.47, దు.ఉ.10.35-11.20
2) మ.3.08-3.53, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.5.30-6.30
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**వృషభం :** ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త రుణాల వేట కొనసాగిస్తారు. వస్తు లాభం.

**మిథునం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ధనలాభం.

**సింహం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. సభలలో పాల్గొంటారు.

**కన్య :** జీవితభాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు. సంతానం సాంకేతిక అవకాశాలు పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఊరట లభిస్తుంది.

**వృశ్చికం :** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. వివాదాలు పరిష్కారమవుతాయి.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం :** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** నూతన అవకాశాలు లభిస్తాయి. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 495724
2nd Prize Rs.7000/- 20159
3rd Prize Rs.3500/-
05371 16065 21115 33176 47391
47607 51993 54226 64166 98338
4th Prize Rs.200/-
0865 3289 3855 4090 5314 6532 7000
7559 8137 9953
5th Prize Rs.100/-
0259 0425 0434 0889 1238 2292 6274
8645 9780 9803
6th Prize Rs.50/-
0057 1855 2889 4529 5964 7152 8366
0093 1985 3293 4646 6064 7381 8468
0253 2024 3447 4862 6183 7542 8730
0399 2081 3499 4912 6187 7592 8804
0404 2121 3645 4966 6213 7677 9218
0479 2149 3792 4981 6229 7685 9220
0513 2242 3801 4996 6376 7729 9361
0592 2264 3875 5005 6388 7818 9579
0621 2455 3993 5237 6441 7856 9613
1055 2543 4011 5292 6485 7932 9992
1172 2573 4022 5469 6628 7949
1250 2591 4275 5534 6720 8145
1405 2712 4286 5593 6932 8226
1533 2851 4332 5691 7064 8288
1569 2869 4439 5727 7132 8337

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 395180
2nd Prize Rs.7000/- 10436
3rd Prize Rs.3500/-
36525 57605 58458 61534 62455
63811 76208 81979 84893 90695
4th Prize Rs.200/-
0162 0219 0826 1399 3064 5154 6757
7513 8221 9711
5th Prize Rs.100/-
2777 2973 3518 3948 4179 4592 4814
4948 6415 9442
6th Prize Rs.50/-
0129 2106 3460 4837 6156 7784 9054
0301 2202 3476 4912 6223 7875 9426
0635 2264 3501 4921 6361 7899 9520
0659 2279 3755 5013 6499 7996 9536
0814 2374 3857 5078 6637 8018 9729
0877 2453 3919 5110 6713 8402 9768
1016 2559 4045 5249 6776 8434 9833
1243 2611 4139 5282 6861 8528 9881
1409 2724 4306 5411 7016 8567 9898
1498 2741 4600 5622 7312 8614 9944
1509 2786 4630 5701 7348 8628
1603 2790 4656 5844 7360 8870
1961 3044 4668 5913 7473 8903
2060 3272 4704 6066 7586 8928
2074 3282 4774 6111 7708 8929

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 728563
2nd Prize Rs.7000/- 30290
3rd Prize Rs.3500/-
01301 07867 15360 16253 27183
61013 65535 69054 82612 83356
4th Prize Rs.200/-
0743 1038 2704 3320 4149 5033 6862
7159 8123 8766
5th Prize Rs.100/-
1046 1484 1766 4567 5062 5157 6256
7326 7515 8696
6th Prize Rs.50/-
0133 1283 2701 4392 6397 7813 9144
0181 1284 2823 4402 6422 7927 9255
0459 1304 3138 4687 6752 8089 9436
0467 1433 3145 4823 6858 8154 9606
0521 1708 3374 5089 6899 8155 9611
0543 1769 3376 5160 7031 8189 9642
0611 1785 3393 5445 7175 8301 9769
0709 2022 3465 5476 7193 8353 9846
0844 2025 3965 5562 7260 8523 9865
0850 2045 4026 5687 7547 8599 9956
0851 2241 4106 5827 7557 8676
1097 2249 4220 5836 7597 8686
1228 2461 4224 5923 7676 8703
1240 2587 4255 5960 7742 8833
1256 2678 4262 6196 7801 8978

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 841427
2nd Prize Rs.7000/- 56309
3rd Prize Rs.3500/-
02055 05608 45395 56228 60207
61904 69361 83883 98077 99939
4th Prize Rs.200/-
0488 2251 3445 3912 4975 6612 8519
8983 9383 9675
5th Prize Rs.100/-
0250 1112 4055 5044 5454 5789 6331
6414 8708 9771
6th Prize Rs.50/-
0060 1999 3572 4943 5914 7620 8976
0260 2025 3716 5008 5974 7783 9075
0484 2221 3804 5019 5987 7938 9088
0792 2224 3931 5036 6007 8192 9101
1045 2245 3963 5098 6233 8292 9173
1399 2295 3978 5175 6323 8294 9394
1420 2404 4038 5225 6368 8355 9587
1428 2430 4060 5266 6379 8357 9720
1521 2443 4353 5455 6416 8415 9742
1526 2499 4428 5525 6959 8534 9909
1819 2507 4548 5695 7041 8542
1829 2613 4588 5712 7160 8596
1892 2837 4741 5737 7367 8783
1943 3343 4843 5738 7482 8949
1998 3554 4871 5814 7543 8975

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 137222
2nd Prize Rs.7000/- 09401
3rd Prize Rs.3500/-
00035 17072 28141 31484 38203
60583 65816 68395 78982 81051
4th Prize Rs.200/-
0289 1488 1587 1787 2286 6646 6727
7886 8391 9968
5th Prize Rs.100/-
0551 1803 1840 3050 5679 6180 6376
6928 8621 9019
6th Prize Rs.50/-
0002 1696 3352 4973 6271 8116 9213
0084 1753 3441 5122 6371 8226 9291
0162 1838 3565 5232 6436 8255 9377
0303 1968 3829 5316 6497 8310 9380
0314 2257 3988 5485 6628 8427 9388
0512 2290 4031 5559 6750 8482 9554
0589 2370 4081 5601 7076 8620 9564
0663 2372 4087 5612 7089 8705 9617
0790 2395 4176 5694 7259 8863 9627
0848 2543 4202 6047 7277 8865 9873
0886 2669 4389 6087 7293 8890
1336 2867 4581 6105 7421 9018
1485 3186 4647 6192 7451 9048
1498 3232 4724 6227 7727 9049
1512 3244 4827 6237 8050 9136

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 241702
2nd Prize Rs.7000/- 47281
3rd Prize Rs.3500/-
01458 09716 12845 15942 40464
40735 42083 44052 86141 94343
4th Prize Rs.200/-
0276 0534 2135 2190 3375 3518 3780
4895 7324 7694
5th Prize Rs.100/-
0171 0220 2414 3154 3731 4109 4118
5968 6260 7652
6th Prize Rs.50/-
0002 1895 3634 4481 5722 6770 8279
0061 2066 3769 4603 6017 7009 8365
0374 2302 3822 4914 6028 7032 8493
0716 2341 3971 4926 6037 7083 8908
0959 2464 4051 5043 6128 7108 9126
1061 2655 4105 5180 6186 7283 9568
1107 2733 4142 5262 6197 7296 9624
1130 2791 4145 5313 6214 7491 9694
1213 2894 4152 5324 6339 7514 9743
1322 2988 4155 5328 6377 7590 9937
1406 3186 4181 5341 6507 7817
1486 3365 4291 5387 6520 7830
1505 3455 4364 5427 6522 7870
1660 3528 4446 5479 6612 8086
1854 3612 4455 5568 6643 8129

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 567248
2nd Prize Rs.7000/- 93240
3rd Prize Rs.3500/-
08844 12386 14430 23136 48673
65501 77750 81246 99647 99927
4th Prize Rs.200/-
0155 2707 5263 5396 5773 6397 6415
6833 8046 8998
5th Prize Rs.100/-
0810 1539 2392 4013 4543 5364 5960
6515 8129 8836
6th Prize Rs.50/-
0016 1153 3380 4735 6127 7488 8885
0153 1415 3416 4899 6138 7493 8899
0184 1560 3502 5001 6353 7547 9031
0299 1659 3702 5076 6453 7551 9115
0377 1816 3704 5107 6538 7577 9317
0459 2295 3748 5149 6641 8123 9411
0508 2312 3852 5230 6735 8159 9660
0581 2363 3914 5308 6821 8179 9724
0666 2372 3961 5332 6894 8214 9825
0681 2679 3969 5425 6984 8250 9915
0753 2777 4204 5447 7188 8482
0846 2780 4304 5675 7243 8524
1040 3103 4314 5961 7281 8572
1069 3141 4568 6030 7315 8658
1111 3191 4592 6040 7480 8706

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 685842
2nd Prize Rs.7000/- 26214
3rd Prize Rs.3500/-
01777 39698 49450 68262 85673
87672 88667 88793 95278 98900
4th Prize Rs.200/-
0200 1063 1932 3781 4297 5294 6415
7604 8254 8439
5th Prize Rs.100/-
0293 1209 1564 2629 3741 6385 6668
7451 7780 8140
6th Prize Rs.50/-
0119 1665 3205 4594 5729 6925 8513
0158 1742 3283 4611 5911 6948 8905
0373 1769 3286 4673 6090 6957 8948
0399 2054 3609 4682 6165 7053 9031
0500 2154 3744 4765 6190 7329 9278
0558 2215 3763 4828 6245 7447 9374
0618 2217 4151 4834 6258 7751 9486
0725 2284 4203 4837 6288 7881 9673
0837 2532 4247 4980 6351 8038 9847
0914 2651 4263 5115 6405 8045 9909
1042 2661 4273 5216 6422 8191
1176 2738 4393 5347 6679 8213
1289 2776 4452 5393 6687 8356
1556 3054 4467 5424 6877 8454
1600 3169 4487 5522 6923 8457

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:31/01/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 922939
2nd Prize Rs.7000/- 77212
3rd Prize Rs.3500/-
15343 15693 28385 36010 40259
53044 81129 90892 94768 98975
4th Prize Rs.200/-
0076 0332 1082 3368 4077 5174 5276
5733 8605 9663
5th Prize Rs.100/-
0284 3346 3347 5732 6183 6292 6859
7224 7285 7841
6th Prize Rs.50/-
0030 1896 3043 4608 5974 7516 8979
0205 1915 3153 4663 6060 7541 9060
0435 1989 3183 4754 6130 7694 9153
0530 2179 3276 4792 6441 7859 9372
0571 2303 3418 4856 6497 7877 9378
0612 2561 3543 5028 6508 7976 9673
0692 2621 3581 5042 6569 8429 9747
0717 2643 3592 5048 6635 8436 9754
0784 2699 3639 5050 6726 8469 9882
0847 2760 3691 5273 6849 8488 9891
0887 2800 3734 5287 7070 8586
1031 2836 3817 5315 7103 8752
1045 2934 4117 5327 7151 8832
1061 2985 4266 5779 7399 8890
1845 3006 4574 5837 7493 8931

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 435261
2nd Prize Rs.7000/- 58769
3rd Prize Rs.3500/-
16226 20377 28999 31458 47970
59112 66490 70499 78490 79427
4th Prize Rs.200/-
0211 1985 3597 6519 7070 7398 7431
8028 8964 9942
5th Prize Rs.100/-
2027 3899 4732 5899 6764 6910 8121
8438 8572 9704
6th Prize Rs.50/-
0030 1101 1882 4148 6230 7743 9024
0064 1125 1918 4274 6390 7808 9175
0097 1220 2139 4477 6749 7864 9235
0109 1252 2370 4481 6824 7963 9260
0117 1266 2383 4505 6893 7996 9266
0185 1329 2601 4511 6919 8172 9324
0264 1374 2641 4695 6957 8186 9575
0265 1527 2859 4783 7050 8465 9623
0346 1637 3631 5071 7243 8483 9666
0416 1662 3777 5206 7263 8583 9778
0774 1663 3794 5274 7284 8755
1033 1685 3810 5451 7344 8969
1044 1724 3824 5648 7417 8997
1067 1800 3954 5796 7517 9005
1074 1877 4125 6182 7663 9022

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:31/01/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 831444
2nd Prize Rs.7000/- 75546
3rd Prize Rs.3500/-
18878 29490 31929 42702 53443
53629 64279 75177 86348 97399
4th Prize Rs.200/-
1156 1385 2167 4633 5427 6157 6346
7090 7819 9918
5th Prize Rs.100/-
0016 1239 1460 1732 2544 2850 4044
4912 5032 5289
6th Prize Rs.50/-
0036 1680 2768 4192 5698 7298 8803
0060 1707 2840 4305 5778 7482 8871
0129 1798 2889 4334 5963 7816 8989
0136 1921 2935 4412 5972 7926 9010
0541 1922 2985 4530 6162 8050 9028
0555 1936 3024 4673 6223 8079 9138
0605 1937 3040 4927 6493 8134 9291
0827 2139 3213 5060 6560 8225 9315
0828 2309 3363 5082 6711 8274 9826
0996 2326 3364 5163 6729 8415 9891
1002 2394 3424 5216 6758 8426
1480 2454 3529 5313 6797 8475
1564 2519 3670 5315 6931 8571
1596 2536 4099 5447 6984 8579
1608 2672 4151 5464 7215 8718

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 574148
2nd Prize Rs.7000/- 96872
3rd Prize Rs.3500/-
17375 17974 28147 39172 39845
41521 52250 63641 74331 85917
4th Prize Rs.200/-
0537 0881 1243 3520 4416 7402 7837
7938 8402 8596
5th Prize Rs.100/-
0749 1224 1779 2700 4105 5347 8484
9086 9363 9481
6th Prize Rs.50/-
0115 1554 3242 4874 6509 8045 9068
0141 1609 3510 5112 6554 8049 9087
0154 1744 3624 5466 6566 8138 9133
0164 2001 3644 5471 6812 8159 9227
0279 2124 3688 5565 6822 8291 9276
0428 2153 3708 5684 6877 8326 9302
0507 2211 3754 5770 6903 8468 9310
0585 2237 4024 5970 7001 8519 9659
0588 2273 4123 6045 7048 8542 9944
0696 2358 4440 6337 7053 8644 9947
0883 2597 4532 6358 7345 8667
1261 2679 4587 6371 7484 8771
1387 2848 4733 6412 7659 8871
1403 2918 4750 6414 7963 8927
1404 3115 4835 6420 8020 8989

# రాష్ట్రంలో సీఎం జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

## సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణు



**విజయవాడ, జనవరి31, ప్రభాతవార్త ప్రతినిధి:** విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, కుతంత్రాలు పన్నినా సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్ ప్రభుత్వ ఘనవిజయాన్ని ఆపలేరని ఏపీ సమాచారశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ(వేణు) వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 2.20లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలన్నింటిని భర్తీ చేసే క్రమంలోనే డీఎస్సీని నిర్వహిస్తున్నామన్నారు. బీసీ కులగణను పవన్ కల్యాణ్ తప్పుపట్టడాన్ని ఆయన తీవ్ర అంశంగా పరిగణించాలన్నారు. ఎందుకు పవన్ ఈ డిమాండ్ చేస్తున్నారు. పేదలకు మంచి జరుగుతుంటే పవన్ తప్పు పడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎవరెన్ని బాణాలు వేసినా, బండలేసినా సీఎం జగన్‌కు అవి హారాలుగా మారుతున్నాయన్నారు. ఇప్పుడు 175 మాలలు జగన్ మెడలో వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆయన రాష్ట్రమంత్రి మండలి సమావేశం అనంతరం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ పేదల గురించి, వారి అభ్యున్నతి గురించి ఆలోచిస్తారన్నారు. మధ్యతరగతి జనం బాగుండాలని భావిస్తారన్నారు. ఆ దిశలోనే చర్యలుంటాయన్నారు. అందుకే జనగణన జరుగుతుందన్నారు. అనుకున్న నిర్దిష్ట లక్ష్యాలకు ఇది పూర్తవుతుందన్నారు, చంద్రబాబు ఎన్నడు పేదల సంక్షేమం పట్టదన్నారు. జనగణనకు అడ్డుపడాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. ఆయనకు రాష్ట్ర ప్రజలు మరో పర్యాయం తీవ్రస్థాయిలో బదులు చెబుతారన్నారు. మంత్రి మండలి సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆజేయూకెటికి రిజిస్ట్రార్ పోస్టు ఏర్పాటుకు అందులో భాగంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. ఉద్యోగాల కల్పన విషయంలో తాము ప్రభుత్వ మంచి ఫలితాలను సాధించిందని మంత్రి వేణు స్పష్టం చేసారు. మహిళా చేయూతకు తమ ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రయోజనం కల్పిస్తుందన్నారు. వారికి వచ్చే నెలల్లో రూ.5000లకుపైగా ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘనస్వాగతం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 31, ప్రభాతవార్త:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 13,14,మరియు 15 స్నాతకోత్సవాల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి గైట్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నందు జిల్లా కలెక్టర్ కె.మాధవీలత, ఇతర అధికారులు బుధవారం మధ్యాహ్నం గైట్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి పుష్పగుచ్ఛాలు అందించిన స్వాగతం పలికారు.

వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, వైస్ ఛాన్సలర్ ప్రో. కె.పద్మరాజు, ఆర్డీఓ ఏ.చైత్ర వర్షిణి, ఇతర అధికారులు, గైట్ కళాశాల ప్రతినిధులు, తదితరులు ఘన స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొని రాజమహేంద్రవరం నగరంలోని నన్నయ యూనివర్సిటీ అతిథి గృహానికి చేరుకున్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్ కాంగ్రెస్ అజెండా

## ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని వర్గాల వారి అభ్యున్నతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అజెండాగా పనిచేస్తోందని, మనదేశంలో ఏరాష్ట్రంలో కూడా జరుగని అభివృద్ధి పనులు మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురంలో మంగళవారం రూ.50 లక్షల ఎస్‌టి నిధులతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లను ప్రారంభించటంతోపాటు 100 మంది లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పట్టాలను విప్ ఉదయభాను పంపిణీచేశారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో రూ.1.61 కోట్లతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బికె కేంద్ర, తిరుమలగిరి నుండి చిల్లకల్లు వరకు ఏర్పాటుచేసిన రోడ్డు తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్‌ల ఏర్పాటుతో గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. గడచిన ఐదేండ్ల కాలంలో నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వం అందించిన అభివృద్ధి-సంక్షేమ పథకాలే తిరిగి అధికారానికి చేరువ చేస్తాయని ధీమా వ్యక్తంచేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన నందునే ప్రజల ముందుకు మరోసారి వస్తున్నామని అన్నారు. రెండు నెలల్లో రానున్న ఎన్నికల్లో సామినేని ఉదయభాను 25 వేల ఓట్లతో గెలుపొందటం ఖాయమని, అభివృద్ధి పనులు నిర్వహించటంలో ఉదయభానుకు సాటి మరొకరు లేరని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. సోమవారం రాత్రి పట్టణశివారులోని బి కన్వెన్షన్ హాలులో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాబోవు ప్రభుత్వంలో ఉదయభానును మంత్రిగా చూస్తామన్నారు. జగ్గయ్యపేట చరిత్రలో నిలిచిపోయే ఉదయభానుకు ప్రజలు ఈ ఎన్నికల్లో విజయం అందించి మరింత అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ వద్ద ఎంపి నిధులు రూ.23 లక్షలతో ఏర్పాటుచేసిన 4 నీటి ట్యాంకర్లను, 2 కొత్త ట్రాక్టర్లను, 7వ వార్డు ఆర్టీసి కాలనీలో ఎంపి నిధులు రూ.70 లక్షలతో నిర్మించిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్ర భవనాన్ని, జగ్గయ్యపేట-చిల్లకల్లు మధ్య 5 కిలో మీటర్లమేర రూ.1 కోటితో ఏర్పాటుచేసిన ఫోరల్‌లైన్ డివైడర్‌పై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు.



అభివృద్ధి పథకాలను ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

# రాష్ట్రంలో మొరాయిస్తున్న సర్వర్లు, ఆగిన రిజిస్ట్రేషన్‌సేవలు

**విజయవాడ, జనవరి31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సర్వర్లు రెండు రోజులుగా మొరాయిస్తుండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి,.కాసేపు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనుకుంటే ఇంతలోనే సర్వర్లు పనిచేయడం లేదం టున్నారు. రిజిస్ట్రేషన్ సంబంధిత అప్లికేషను ఓపెన్ అవకపోవడంతో ప్రక్రియ ముందుకు కదలడం లేదు, బుధవారం సర్వర్లు పూర్తిగా షట్‌డౌన్ అయ్యాయి, సర్వర్లు షట్‌డౌన్ కావడంతో రిజిస్ట్రేషను సేవలు నిలిచిపోయాయి, దీంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు .విజయవాడ పటమట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజుకి 70 నుంచి 80 రిజిస్ట్రేషన్లు అవ్వాల్సి ఉంది. అయితే వాటిలో సగం కుడా అవ్వని పరిస్థితులున్నాయి, వారం రోజులుగా దాదాపు రాష్ట్రం అంతటా వివిధ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి ఉందంటున్నారు.

# ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుంటున్నారు, నేను పార్టీ మారను : బాలినేని శ్రీనివాసరెడ్డి

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుని రాసుకుంటున్నారు. నేను పార్టీ మారుతున్నాని చేస్తున్న ప్రచారం అవాస్తవం మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి అని కొట్టిపారేశారు. తాను పార్టీకి విధేయున్ని అన్నారు. కొన్ని అంశాలపై సీఎం జగన్‌తో తన మనోభావాలు పంచుకుంటా నన్నారు. తాను ఆయన అసంతృప్తితో ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో రావడం దారుణమన్నారు. తానేప్పుడు పార్టీ వ్యవహారాలు, తన అభిప్రాయాలను ఏ మీడియా దగ్గర మాట్లాడలేదన్నారాయన. ఒంగోలులో 25 వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేయాలనేది. నా ఆశ అన్నారు. ఎంపీ సీటు విషయంలో అన్ని నియోజవర్గాల అభ్యర్థులకు బాగుంటుందనే మాగుంట శ్రీనివాసుల రెడ్డి కోసం ప్రయత్నం చేశా. మిగతా నియోజకవర్గాల ఇంఛార్జీలు, ఎమ్మెల్యేలు పట్టీపట్టనట్లున్నారు. అధిష్టానం దృష్టిలో నేను ఒక్కడినే ప్రశ్నించినట్లవుతోంది. నేను అందరి శ్రేయస్సు కోసం అడుగుతున్నా. మిగతావాళ్లకు పట్టనప్పుడు నాకు మాత్రం ఎందుకు ? అని ప్రశ్నించారు తాను అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. నా ఒంగోలు నియోజకవర్గ పేదల కోసం ప్రయత్నం చేసుకున్నా. వాళ్ల పట్టించుకొనప్పుడు నాకు మాత్రం ఎందుకు? అని ఎదురు ప్రశ్నించారు బాలినేని నేను సీఎం వైఎస్ జగన్ పిలిస్తే వెళ్లనన్నానని చెప్పటం కరెక్ట్ కాదన్నారు. నేనే పార్టి మారుతున్నానని చేస్తున్న ప్రచాం అవాస్తవమన్న ఆయన నేను ఏ మీడియాతో మాట్లాడలేదు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు ఊహించుకుని రాసుకుంటున్నారు.

నేను ఒంగోలు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం కోసం పనిచేస్తాను అని స్పష్టం చేశారు. ఇక ఏ ఎంపీ అభ్యర్థి వచ్చినా నాకు ఏ అభ్యంతరం లేదు.

నా పని నేను చేసుకుంటానని బాలినేని శ్రీనివాస్‌రెడ్డి. తెలిపారు.

# టెట్ దరఖాస్తులు నేటి నుంచి స్వీకరణ

**విజయవాడ జనవరి 31 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్), డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఈ క్రమంలో రెండు పరీక్షలను విడివిడిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో టెట్ పరీక్షకు ఫిబ్రవరి ఒకటి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పరీక్షల షెడ్యూల్ నిర్ణయిస్తారు. ఒక వేళ టెట్‌కు దరఖాస్తులు భారీగా వస్తే పరీక్షల నిర్వహణకే 15 రోజులు పట్టే అవకాశం ఉంది. టెట్ తర్వాత 10-15 రోజులు కాస్త అటు ఇటుగా డీఎస్సీకి దరఖాస్తులు స్వీకరణ, అనతరం పరీక్షల నిర్వహణ చేపట్టాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. మొత్తం 6 వేల పోస్టులను డీఎస్సీలో భర్తీ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య, టెట్, డీఎస్సీకి సంబంధించి జనవరి 31న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపనున్నారు. అనంతరం వెనువెంటనే షెడ్యూల్ ప్రకటిస్తారు. మొదటి టెట్ నిర్వహించి ఫలితాలు ఇచ్చిన తర్వాత డీఎస్సా పరీక్ష నిర్వహించనున్నారు. కాగా డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.. ఈ సారి టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటి) పోస్టులకు పేపర్-1, స్కూల్ అసిస్టెంట్లకు పేపర్-2 విడివిడిగా టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఎస్జీటీ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు డీఈడీ లేదా నాలుగేళ్ల బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఓసీలకు ఇంటర్మీడియట్‌లో 50 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు ఉన్నవారు మాత్రమే టెట్ రాసేందుకు అర్హులు స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులైన అభ్యర్థులకు డిగ్రీలో 40 శాతం అర్హత మార్కులు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీనిని ఈ ఒక్కసారి మాత్రమే అనుమతిస్తామని, తదుపరి జరిగే డీఎస్సీ పరీక్షలకు ఇది వర్తించదని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2018లో చివరిసారిగా డీఎస్సీ నిర్వహించారు. అప్పట్లో మొత్తం 7,902 పోస్టులకు ప్రకటన ఇచ్చారు. ఈ పోస్టులకు 6.08 లక్షల మంది దరఖాసునత చేసుకున్నారు. గతంలో ఎస్జీటీ పోస్టులకు కూడా బీఈడీ చేసిన వారికి అర్హత కల్పించారు. దీంతో ఈ పోస్టులకు డీఎస్సీ, టెట్ కలిపి ఒకేసారి 100 మార్కులకు నిర్వహించారు. టీజీటీ వారికి ఆంగ్ల భాషలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. అయితే ఈసారి మాత్రం టెట్, డీఎస్సీ పరీక్షలను విడివిడిగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# రాష్ట్రంలో 21 మంది అదనపు ఎస్పీ స్థాయి పోలీసు అధికారుల బదిలీ

**విజయవాడ, జనవరి31, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది అదనప ఎస్పీ స్థాయి అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. టిపి విఠలేశ్వరరావు క్రైమ్స్ ఎస్కెఎల్‌ను ఏసీబీ అడిషనల్ ఎస్పీగాను, తిప్పస్వామి అడ్మినిస్ట్రేటర్ ఎస్కెఎల్‌ను అప్పా అడిషినల్ ఎస్పీగాను, డీజీపీ కార్యాలయ పరిధిలో వెయిటింగ్‌లో ఉన్న ఐ.సుధాకర్‌ను కడప అడిషనల్ ఎస్పీగాను, ఎస్,వెంకటేశ్వరరావు ఎస్ఐబీ విజయనగరంను అడిషినల్ డీసీపీ విశాఖకు, డాక్టర్ ప్రేమ్ కాజల్ కాకినాడ అడిషినల్ ఎస్పీని శ్రీకాకుళంకు, పాడేరు ఎఎస్ఆర్ అనుసంధాన ఎసీబీ అడిషినల్ ఎస్పీ అనిల్‌కుమార్‌ను రాజమండ్రి అడిషినల్ ఎస్పీగాను, తూర్పుగోదావరి క్రైమ్స్ అడిషినల్ ఎస్పీని కృష్ణా జిల్లా అడిషినల్ ఏస్పీగాను, జీ.స్వప్నరాణి అడిషినల్ ఎస్పీని ఏలూరుకు, ఎంవీవీ భాస్కరరావును కాకినాడకు, వెయింటింగ్‌లో ఉన్న ఎవి సుబ్బరాజును చిత్తూరు అడిషినల్ ఎస్పీగాను, జీవి రమణమూర్తి డీసీపీ విజయవాడను గుంటూరు అడిషినల్ ఎస్పీగాను, సిహెచ్ లక్ష్మీపతిని పల్నాడు అడిషినల్‌ఎస్పీగాను, ఆర్.శ్రీహరిబాబు కృష్ణాను విజయవాడ సీటీఎఫ్‌కు, కె.సుప్రజన గుంటూరు అడ్మినిస్ట్రేషన్ నుంచి ఏసీబి అడిషినల్ ఏస్పీగాను, చిత్తూరు ఎస్ఐబీ ఎస్పీ శ్రీలక్ష్మిని కాకినాడకు, కడప నుంచి కె.ప్రవీణ్‌కుమార్‌ను నంద్యాల ఎఎస్పీగాను, జి,వెంకటరాముడిని నంద్యాల నుంచి కడపకు, టి.కనకరాజు వెయిటింగ్ నుంచి విజయవాడ అడిషినల్ డీసీపీ. బి.ఉమామహేశ్వరరావును శ్రీకాకుళం అడిషినల్ ఎస్పీగాను, నాగేంద్రుడును విశాఖ నుంచి అక్కడే ఏసీబీ అడిషినల్ ఎస్పీగా నియమిస్తున్నారు.

# జీరుపాలెంలో విషాదం - అనుమానాస్పదంగాచిన్నారి భవాని మృతి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 31ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలం మండలం జీరుపాలేం గ్రామంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. మత్స్యకార కుటుంబమైన ఒకే కుటుంబానికి చెందిన సికోటి భవాని (8) అనే చిన్నారి అక్కడికక్కడే మృతి చెందగా బర్రి లక్ష్మీ (55), సికోటి సంధ్య (29), రాజు (10) అపస్మారకస్థితిలో పడి ఉన్నారు. భర్త నాగరాజు సముద్రంలో చేపల వేటకు వెళ్లే సమయంలో ఈ సంఘటన జరిగింది. ఈ సంఘటనపై పలు అనుమానాలు రేకెత్తించాయి. వీరు విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు పుకార్లు పుట్టుకొచ్చాయి. చిన్నారి భవ్యశ్రీ సంఘటన స్థలంలోనే మృతి చెందగా అపస్మారక స్థితిలో పడి ఉన్న సికోటి రాజు, బర్రి లక్ష్మీ, సికోటి సంధ్యలను హుటాహుటీనా శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి జెఆర్‌పురం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి రామచంద్రరరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. జెఆర్‌పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో జీరుపాలేం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు గల కారణాలు ఏమై ఉంటాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రౌడీలతో భయభ్రాంతులకు గురిచేస్తున్న వైఎస్సార్సీ

## -రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం: 'కన్నా' ధ్వజం

**సత్తెనపల్లి (అచ్చంపేట-పల్నాడుజిల్లా), జనవరి 31, ప్రభాతవార్త :** ఎన్నికల సమయం రాబోతున్న తరుణంలో తప్పుడుకేసులు బనాయించి ఇబ్బంది పెట్టిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు నేడు రౌడీలు గూండాలు, తాగుబోతులతో అలజడులు సృష్టించి టిడిపి కేడర్‌ను భయంభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని పల్నాడుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు..


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
నిట్ నెం. 8/To/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 24.01.2024
పెద్దాపురం (R&B) డివిజన్‌లో 2 పనుల కొరకు రూ.34.50 లక్షల ధరతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నమోదిత కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరుతున్నారు. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 08.02.2024 సా.4.00గం. వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నెం: 9440818526.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, పెద్దాపురం.
DIPR.No. 12703/CL/Advt/1/1/2022-23 తేది: 31.01.2024



CSB Bank
Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 401 | PEDDAPURAM | REDDYPALLI SAI RAM | 7418105 | 1 | 131978.14 | 26.9 |
| 402 | PEDDAPURAM | SAINAM RATNARAJU | 7419062 | 1 | 88313.13 | 18 |
| 403 | PEDDAPURAM | KUNCHE VEERA VENKATA SATYANARAYANA MURTHY | 7428384 | 2 | 260152.48 | 52.7 |
| 404 | PEDDAPURAM | GUNNAM RAMMOHAN | 7429536 | 4 | 867992.67 | 178.6 |
| 405 | PEDDAPURAM | ALLADI MANIKANTA | 7430376 | 4 | 711659.79 | 146 |
| 406 | PEDDAPURAM | SEERAM RANDAL PATRICKEDWIN VARMA | 7435467 | 1 | 233465.41 | 48.1 |
| 407 | PEDDAPURAM | YENDRU SURYA SAI DATTA | 7456468 | 1 | 224987.67 | 52.9 |
| 408 | PEDDAPURAM | KOTHA SWAMY | 7474575 | 4 | 959656.76 | 196 |
| 409 | PEDDAPURAM | BONGU SATYAVATHI | 7482350 | 2 | 563668.8 | 115.1 |
| 410 | PEDDAPURAM | PATI VENKATESWARARAO | 7484319 | 1 | 41379.45 | 8.8 |
| 411 | PEDDAPURAM | GOKEDA SUNEETHA | 7518859 | 2 | 1000396.62 | 201.7 |
| 412 | PEDDAPURAM | ADABALA RAMADASU | 7530759 | 1 | 93029.86 | 18.9 |
| 413 | PEDDAPURAM | GOKINA SRINIVASU RAO | 7559061 | 2 | 608442.91 | 128.9 |
| 414 | PEDDAPURAM | BADAMPALLI SATISH | 7571041 | 1 | 150367.97 | 30.8 |
| 415 | PEDDAPURAM | DUVVA NAGAMANI | 7639573 | 1 | 189107.85 | 38.7 |
| 416 | PEDDAPURAM | KAVADA LAKSHMIGANAPATI | 7651261 | 2 | 320990.72 | 67.3 |
| 417 | PEDDAPURAM | BALLA VEERABABU | 7658213 | 1 | 51698.89 | 10.5 |
| 418 | PEDDAPURAM | MEDISETTI DEVI | 7679938 | 1 | 46917.86 | 9.7 |
| 419 | PEDDAPURAM | KANDULA PRABHUJI | 7699271 | 1 | 49873.25 | 10.9 |
| 420 | PEDDAPURAM | INJUMALLA DHARMARAO | 7707509 | 1 | 32954.78 | 7.9 |
| 421 | PEDDAPURAM | GAVARASAANA MANIKANTA SWAMI | 7714183 | 1 | 181215.49 | 37.6 |
| 422 | PEDDAPURAM | KALDARI CHARAN | 7725185 | 1 | 248468.19 | 50.2 |
| 423 | PEDDAPURAM | YELURI HARISH KUMAR | 7736255 | 1 | 77012.59 | 15.9 |
| 424 | PEDDAPURAM | SIRIKI SAI DURGA | 7739514 | 1 | 223991.49 | 50 |
| 425 | PEDDAPURAM | SWATHI KUMARI NEELADRI | 7739897 | 2 | 162256.19 | 33.5 |
| 426 | PEDDAPURAM | BONASU JYOTHI | 7742856 | 3 | 405889.44 | 84.6 |
| 427 | PEDDAPURAM | GANIREDDY SAI PRASAD | 7751087 | 1 | 328837.83 | 67.9 |
| 428 | TUNI | NELAPARTHI SWETHA | 4334066 | 1 | 45857.58 | 10 |
| 429 | TUNI | CHITIKELA SRIRAM | 4335281 | 1 | 81521.69 | 20 |
| 430 | TUNI | MANCHALA BHARGAVA RAMESH | 4336554 | 2 | 152130.6 | 31.2 |
| 431 | TUNI | YEDHURUPAKA PRAKESH | 4353962 | 1 | 140878.31 | 34 |
| 432 | TUNI | BOTTA LAKSHMI | 4381223 | 1 | 154444.15 | 31.3 |
| 433 | TUNI | BALLA SANTHA KUMARI | 4420781 | 1 | 191909.57 | 39.5 |
| 434 | TUNI | CHEEPURUPALLI SIVA GANESWARA RAO | 4456347 | 2 | 165115.61 | 33.7 |
| 435 | TUNI | JAGU NAGABABU | 4458537 | 1 | 159745.24 | 32.5 |
| 436 | TUNI | MEDISETTY LAKSHMANA RAO | 7350467 | 1 | 302967.71 | 61.6 |
| 437 | TUNI | LOVAPRASAD KORUPAKALA | 7355935 | 1 | 222638.41 | 49 |
| 438 | TUNI | MASA GOPI KISHORE | 7367714 | 1 | 107379.93 | 21.9 |
| 439 | TUNI | MARNEEDI SAI MONOJ | 7379031 | 1 | 147386.89 | 30.2 |
| 440 | TUNI | ADDALA PRASAD | 7392933 | 1 | 567666.15 | 116.9 |
| 441 | TUNI | NANABOINA NAGARAJU N | 7398192 | 1 | 436904.86 | 88.5 |
| 442 | TUNI | YADALA RAJU | 7400694 | 3 | 493655.7 | 100.5 |
| 443 | TUNI | NANABOINA SANDHYA | 7407837 | 1 | 380932.24 | 77.2 |
| 444 | TUNI | DASARI RAJA | 7409727 | 1 | 80176.45 | 19.3 |
| 445 | TUNI | BAVISETTI ANANTHALAKSHMI | 7435312 | 1 | 548626.76 | 111.1 |
| 446 | TUNI | GOWROJU PALLAYYA | 7436992 | 1 | 490702.52 | 100 |
| 447 | TUNI | GOWROJU VENKATA SRI DEVI | 7461635 | 1 | 624691.27 | 127.2 |
| 448 | TUNI | DAMISETTY SATISH KUMAR | 7467020 | 1 | 547112.3 | 111.7 |
| 449 | TUNI | GOWROJU LEELA VENKATA DURGA PRASAD | 7467373 | 1 | 643242.68 | 131 |
| 450 | TUNI | GOVADA CHANDRAKANTH SUDHEER | 7467457 | 2 | 843365.06 | 174 |
| 451 | TUNI | NANABOINA NOOKARATNAM | 7477013 | 1 | 586980.32 | 120.9 |
| 452 | TUNI | KURELLA VENKATA SURYANARAYANA | 7477076 | 1 | 531298.23 | 108.2 |
| 453 | TUNI | GAVIREDDI SRINIVASA RAO | 7501580 | 1 | 109051.16 | 26.2 |
| 454 | TUNI | UNDRASAPU RAJIV GANDHI | 7507665 | 1 | 71865.23 | 14.6 |
| 455 | TUNI | AKULA MANOHAR | 7513566 | 2 | 202612.92 | 41.6 |
| 456 | TUNI | YERRA VENKATA SAI GANGADHAR | 7514268 | 1 | 216257.47 | 44.1 |
| 457 | TUNI | VASIREDDY VARAHALA BABU | 7541775 | 1 | 154026.24 | 31.2 |
| 458 | TUNI | UTAKOTTI CHINNARAO CHINNARAO | 7549973 | 1 | 577854.77 | 117.9 |
| 459 | TUNI | DANDU RAVI | 7561983 | 1 | 319657.86 | 64.5 |
| 460 | TUNI | DADALA SUNIL KUMAR | 7570444 | 2 | 364249.21 | 74.4 |
| 461 | TUNI | CHIDAGALA SANYASI RAO | 7571013 | 1 | 228003.64 | 46.3 |
| 462 | TUNI | CHALLA VEERABABU | 7581019 | 1 | 65293.97 | 13.3 |
| 463 | TUNI | SETTY KUSUMA | 7586026 | 2 | 785122.97 | 158.7 |
| 464 | TUNI | BATTINA RATNAM | 7600553 | 1 | 166975.08 | 40 |
| 465 | TUNI | PEDAKAPU NAGESWARA RAO | 7606773 | 1 | 446949.7 | 90 |
| 466 | TUNI | ADIGARLA TRINADHA RAO | 7607681 | 1 | 169425.06 | 34.6 |
| 467 | TUNI | KUNDRAPU RAJUBABU | 7609748 | 1 | 108868.05 | 22.1 |
| 468 | TUNI | THATIPAKA SITA MAHALAKSHMI | 7614371 | 1 | 55263.13 | 13 |
| 469 | TUNI | NOOTHI SYAMAYA ATCHUTA GIREESH | 7618368 | 1 | 99015.51 | 20.1 |
| 470 | TUNI | GADI SATYA VENKATA RAMANAMMA | 7619094 | 1 | 159822.15 | 32.5 |
| 471 | TUNI | KOPPIREDDY VARA LAKSHMI | 7620705 | 4 | 626330.81 | 126.8 |
| 472 | TUNI | SAKHILETI SHEKAR | 7623039 | 1 | 218991.49 | 52.3 |
| 473 | TUNI | KARE TRINATH | 7624916 | 1 | 301120.22 | 62.2 |
| 474 | TUNI | KILLADA SRINIVASU | 7625850 | 1 | 51774.01 | 10.5 |
| 475 | TUNI | NEMALA MANIKANTA | 7683405 | 1 | 56408.75 | 11.6 |
| 476 | TUNI | GURRAM KONDA BABU | 7724883 | 1 | 144842.55 | 29.3 |
| 477 | TUNI | MEGADULA LAVANYA | 7731659 | 1 | 392070.63 | 79 |
| 478 | TUNI | JIVIREDDY VENKATA SATYANARYANA | 7735386 | 1 | 109145.42 | 22.1 |
| 479 | TUNI | KOLLURU VENKATA PRAKASA RAO | 7736271 | 1 | 318992.91 | 64.5 |
| 480 | TUNI | NAGALLA GANGA BABU | 7737333 | 1 | 231967.9 | 47 |
| 481 | TUNI | BAVISETTI VASANTHA | 7739050 | 2 | 819876.2 | 166.3 |
| 482 | TUNI | PIRLA GOVINDU | 7741749 | 1 | 169426.08 | 34.5 |
| 483 | TUNI | KADIYALA NAGAMANI | 7743543 | 1 | 453389.52 | 92.2 |
| 484 | TUNI | KOPPIREDDY VINAY KUMAR | 7745440 | 2 | 858231.46 | 174.8 |
| 485 | TUNI | DHONI GOPI | 7747664 | 1 | 382349.76 | 78 |
| 486 | TUNI | KOVIRI VENKATESWARLU | 7747941 | 1 | 407328.48 | 83 |
| 487 | TUNI | GADI GAYATHRI | 7752860 | 1 | 168880.61 | 34.5 |
| 488 | TUNI | DULAM NAGA VEERA GANESH BABU | 7753610 | 1 | 212746.22 | 43.5 |
| 489 | TUNI | JETTI SAMBASIVARAO | 7754085 | 1 | 136192.91 | 28 |
| 490 | TUNI | ALLARAPU HEMA DURGARAO | 7756328 | 1 | 88237.64 | 18.2 |
| 491 | TUNI | VELAGA JYOTHI | 7756919 | 1 | 276703.16 | 57 |
| 492 | RAVULAPALEM | GOLLAPALLI SURENDRA KUMAR | 4393998 | 1 | 138628.9 | 28.7 |
| 493 | RAVULAPALEM | KADIYALA ANASUYA | 4510010 | 1 | 76305.4 | 15.7 |
| 494 | RAVULAPALEM | DUNDI VENKATALAKSHMI | 4522949 | 1 | 44337.78 | 9 |
| 495 | RAVULAPALEM | PANDRAKULA KONDALA RAO | 4527491 | 1 | 53713.64 | 10.8 |
| 496 | RAVULAPALEM | BANDARU NAGA DHANA RAJU | 4532034 | 1 | 89104.04 | 18.1 |
| 497 | RAVULAPALEM | MAGAPU MADHU KUMAR | 4532115 | 1 | 94576.09 | 19.1 |
| 498 | RAVULAPALEM | GURRALA DURGA SAI | 4535060 | 1 | 18664.42 | 3.8 |
| 499 | RAVULAPALEM | KONTELA ARUN KUMAR | 4553675 | 1 | 140986.96 | 28.7 |
| 500 | RAVULAPALEM | POTHULA RAJESH | 4557322 | 1 | 17407.21 | 3.5 |
| 501 | RAVULAPALEM | DANGETI HEMA KUMAR | 4561961 | 1 | 28695.06 | 5.9 |
| 502 | RAVULAPALEM | VEERAVILLI SURYA BRAMMA | 4611318 | 1 | 20530.5 | 4.15 |
| 503 | RAVULAPALEM | PASIM SURI BABU | 4616339 | 1 | 57658.69 | 11.7 |
| 504 | RAVULAPALEM | KONDAKA RAJARAO | 4616488 | 3 | 262395.42 | 53.4 |
| 505 | RAVULAPALEM | AINAVELLI DURGA MAHALAKSHMI | 4643571 | 2 | 271922.75 | 55 |
| 506 | RAVULAPALEM | KARRI LOKESH MANIKANTA REDDY | 4644343 | 1 | 147097.47 | 29.7 |
| 507 | RAVULAPALEM | VANDE YESU | 4647379 | 1 | 103625.89 | 20.95 |
| 508 | RAVULAPALEM | VENDE VENKATA RAO | 4647418 | 1 | 78906.76 | 16.95 |
| 509 | RAVULAPALEM | PALLI JYOTHI | 4647678 | 1 | 74742.48 | 15.1 |
| 510 | RAVULAPALEM | KARRA RAVI KUMAR | 4658383 | 1 | 46791.01 | 9.5 |
| 511 | RAVULAPALEM | YEDIDHA VENKATA MAHALAXMI | 4663425 | 2 | 253288.26 | 51.35 |
| 512 | RAVULAPALEM | NIMMAKAYALA SARADA LATHA | 4667005 | 4 | 392314.21 | 85.95 |
| 513 | RAVULAPALEM | TADI SIRISHA | 4667088 | 1 | 94179.83 | 19.2 |
| 514 | RAVULAPALEM | CHELLA SANTHOSH | 4670092 | 1 | 90476.17 | 18.6 |
| 515 | RAVULAPALEM | CHIRRA NAGA MAHESH | 4670701 | 1 | 212796.43 | 52.9 |
| 516 | RAVULAPALEM | GUNAPATI RAMESH | 7359029 | 1 | 193037.61 | 40.1 |
| 517 | RAVULAPALEM | NUKELLA SATYANARAYANA | 7375239 | 2 | 182934.34 | 36.7 |
| 518 | RAVULAPALEM | VELAGALA ESWAR REDDY | 7392164 | 4 | 490273.37 | 99.9 |
| 519 | RAVULAPALEM | SAMAYAMANTHULA BHAGYA LAKSHMI | 7403262 | 1 | 27804.65 | 5.8 |
| 520 | RAVULAPALEM | SAIPUREDDY SRINIVASA RAO | 7419816 | 1 | 218323.4 | 44.4 |
| 521 | RAVULAPALEM | VETSA SATYANARAYANA | 7447194 | 3 | 839681.87 | 169.6 |
| 522 | RAVULAPALEM | CHUKKA VENKATARATNAM | 7463866 | 3 | 91549.72 | 18.76 |
| 523 | RAVULAPALEM | RELANGI SATISH RAJU | 7492511 | 1 | 17877.28 | 3.7 |
| 524 | RAVULAPALEM | MANDAPAKA DURGA | 7497869 | 1 | 168442.78 | 33.9 |
| 525 | RAVULAPALEM | KUDUPUDI SAI KIRAN | 7525950 | 1 | 12246.26 | 2.6 |
| 526 | RAVULAPALEM | DAMODARA VIJAYA | 7527725 | 1 | 109835.99 | 22.3 |
| 527 | RAVULAPALEM | BETALA MUTYALA RAO | 7538916 | 1 | 18583.12 | 3.8 |
| 528 | RAVULAPALEM | GEDDADA SATISH | 7545774 | 1 | 165388.06 | 36.2 |
| 529 | RAVULAPALEM | CHITTURI RAJARATNAM | 7554038 | 1 | 92620.41 | 18.91 |
| 530 | RAVULAPALEM | GRANDHI NAGALAKSHMI PADMAVATHI | 7581501 | 2 | 2253191.31 | 456.6 |
| 531 | RAVULAPALEM | GRANDHI LAKSHMI SURYAKANTHAM | 7581679 | 1 | 1520042.81 | 308.3 |
| 532 | RAVULAPALEM | GARIKELA SATYATEJA | 7588551 | 1 | 17599.03 | 3.6 |
| 533 | RAVULAPALEM | KAVITI CHINNAVENU | 7590525 | 2 | 107640.79 | 21.71 |
| 534 | RAVULAPALEM | KAAVITI HARI KRISHNA | 7608378 | 1 | 153161.09 | 31.4 |
| 535 | RAVULAPALEM | CHIRRA NAGARAJU | 7617394 | 1 | 142716.55 | 29.2 |
| 536 | RAVULAPALEM | KATRALAPALLI SURYA PRABHAKAR | 7639255 | 1 | 216909.47 | 43.8 |
| 537 | RAVULAPALEM | UDDESHA VARALAKSHMI | 7649904 | 4 | 959915.99 | 195.6 |
| 538 | RAVULAPALEM | CHUKKA SRAVANI | 7651648 | 1 | 219718.81 | 44.6 |
| 539 | RAVULAPALEM | ILLA PRASHANTHI | 7665648 | 1 | 11209.69 | 3.6 |
| 540 | RAVULAPALEM | ANJURI SILUVARAJU | 7702106 | 1 | 869628.49 | 177.8 |
| 541 | RAVULAPALEM | GOLLAPALLI VARAPRASAD | 7706876 | 1 | 37616.66 | 7.95 |
| 542 | RAVULAPALEM | GUBBALA VARAPRASAD | 7710995 | 2 | 266953.01 | 53.8 |
| 543 | RAVULAPALEM | CHOLLANGI VENKATA DURGA BHAVANI | 7718643 | 1 | 33131.19 | 6.65 |
| 544 | RAVULAPALEM | PRATHI SATYA VARAPRASAD | 7723608 | 1 | 79766.53 | 16.1 |
| 545 | RAVULAPALEM | GEEDA VENKATESH | 7723744 | 2 | 192629.13 | 39.1 |
| 546 | RAVULAPALEM | THOTA DEVI | 7724025 | 1 | 2161270.98 | 435.6 |
| 547 | RAVULAPALEM | PACHAMALLA BABU PRASAD | 7725428 | 1 | 548706.01 | 110 |
| 548 | RAVULAPALEM | CHINIMILLI SATYANARAYANA | 7727594 | 1 | 1038216.89 | 210 |
| 549 | RAVULAPALEM | ILLA SRINU | 7731727 | 1 | 401479.06 | 80.8 |
| 550 | RAVULAPALEM | CHAPPIDI NAGALAXMI | 7732460 | 1 | 592275.45 | 119.2 |
| 551 | RAVULAPALEM | PERAVALI MARY VASUNDHARA | 7738423 | 1 | 1022732.31 | 206.8 |
| 552 | RAVULAPALEM | NELAPUDI NAGA PANDU | 7754159 | 1 | 103621.17 | 22.4 |
| 553 | RAVULAPALEM | NEDUNURI KUMARI | 7755466 | 1 | 336641.86 | 69.4 |
| 554 | RAVULAPALEM | GANDHAM MERY | 7756274 | 1 | 177586.56 | 36.5 |
| 555 | SUNKARAPALEM | SHAPA VISHNU | 4374949 | 1 | 19553.41 | 4 |
| 556 | SUNKARAPALEM | TANANKI DURGAYYA | 4675846 | 1 | 20984.15 | 4.3 |
| 557 | SUNKARAPALEM | CHEEKATLA RAMAKRISHNA | 7358957 | 2 | 434034.7 | 87.3 |
| 558 | SUNKARAPALEM | PENTA JANAKI RAMAYYA | 7363975 | 2 | 1311653.59 | 272.5 |
| 559 | SUNKARAPALEM | NOOKALA CHALAPATHI | 7366923 | 1 | 28819.9 | 5.9 |
| 560 | SUNKARAPALEM | KANAKALA RAMAKRISHNA DAS | 7371421 | 2 | 403113.57 | 81.1 |
| 561 | SUNKARAPALEM | JAMPANA SRIHARI | 7378054 | 1 | 49607.89 | 10.1 |
| 562 | SUNKARAPALEM | SADANALA SRINU | 7378481 | 2 | 348219.42 | 70.6 |
| 563 | SUNKARAPALEM | DADALA VISHNU VARDHAN | 7379326 | 1 | 78789.67 | 16 |
| 564 | SUNKARAPALEM | KULUKURI PRADEEP | 7379996 | 1 | 38625.02 | 7.8 |
| 565 | SUNKARAPALEM | DANDUPROLU VEERRAJU | 7381170 | 1 | 162649.07 | 33 |
| 566 | SUNKARAPALEM | MALLADI DILEEP | 7381632 | 1 | 534586.55 | 107.4 |
| 567 | SUNKARAPALEM | KATTIMENU VISHNU | 7384750 | 2 | 181191.37 | 36.5 |
| 568 | SUNKARAPALEM | TEKUMUDI BHASKARA VENKATA SRINIVASARAJU | 7384861 | 1 | 134028.06 | 27 |
| 569 | SUNKARAPALEM | VEERA MANIKANTAKRISHNA SAI | 7385200 | 1 | 493590 | 100.1 |
| 570 | SUNKARAPALEM | MEDISETTI SRINIVAS | 7389136 | 2 | 197830.97 | 40.1 |
| 571 | SUNKARAPALEM | KALLA VEERRAJU | 7393823 | 2 | 468380.93 | 95.9 |
| 572 | SUNKARAPALEM | KARRI NAGABABU | 7394547 | 2 | 312334.47 | 63 |
| 573 | SUNKARAPALEM | KARREI BHU DEVI | 7395406 | 1 | 308350.75 | 62.2 |
| 574 | SUNKARAPALEM | DANTULURI VEERABHADRARAJU | 7395986 | 1 | 228109.13 | 46 |
| 575 | SUNKARAPALEM | DODDA SATISH | 7399558 | 2 | 49254.54 | 10 |
| 576 | SUNKARAPALEM | POTHURI VENKATA RAJU | 7400023 | 1 | 89426.57 | 18 |
| 577 | SUNKARAPALEM | VENTAPALLI SATISH BABU | 7400396 | 1 | 66599.2 | 13.4 |
| 578 | SUNKARAPALEM | BHUPATHIRAJU SUMALATHA | 7402327 | 1 | 375288.39 | 76.2 |
| 579 | SUNKARAPALEM | BHUPATHIRAJU SATYANARAYANA RAJU | 7402361 | 1 | 187193.31 | 38 |
| 580 | SUNKARAPALEM | MEESALA TRIMURTHULU | 7404751 | 4 | 351957.78 | 71 |
| 581 | SUNKARAPALEM | JANIPALLI SRINIVASA RAO | 7410023 | 1 | 565121.88 | 113.8 |
| 582 | SUNKARAPALEM | KANDIKATLA RAMJI REDDY | 7411610 | 1 | 44873.54 | 9.1 |
| 583 | SUNKARAPALEM | PEYYALA VENKATA RAMANA | 7412372 | 4 | 268466.64 | 54.6 |
| 584 | SUNKARAPALEM | KATNAM SATYANARAYANA | 7412885 | 1 | 273551.32 | 55 |
| 585 | SUNKARAPALEM | DEVU SHIVA NAGA MALLESWARA RAO | 7415795 | 1 | 18252.28 | 3.7 |
| 586 | SUNKARAPALEM | MORTHA MANIKAYLARAO | 7415979 | 1 | 203289.31 | 41.1 |
| 587 | SUNKARAPALEM | SADANALA DURGA | 7416538 | 1 | 203707.6 | 41.3 |
| 588 | SUNKARAPALEM | V VENKATESWARA RAO | 7416680 | 3 | 626982.13 | 126.2 |
| 589 | SUNKARAPALEM | VASAMSETTI NAGU | 7417418 | 2 | 583253.96 | 117.4 |
| 590 | SUNKARAPALEM | VASAMSETTI MANGA | 7417457 | 1 | 613048.7 | 123.4 |
| 591 | SUNKARAPALEM | CHEEKATLA VINAYAKI NAGARATHANAM | 7422489 | 1 | 219837.79 | 44.3 |
| 592 | SUNKARAPALEM | VASAMSETTI SRAVANI | 7424620 | 2 | 407420.24 | 82 |
| 593 | SUNKARAPALEM | REVU NARESH | 7425509 | 1 | 34885.48 | 7 |
| 594 | SUNKARAPALEM | SALADI ESWARARAO | 7426983 | 4 | 375630.96 | 76 |
| 595 | SUNKARAPALEM | POTHURAJU SESHUKIMARI | 7427720 | 1 | 11783.18 | 6.6 |
| 596 | SUNKARAPALEM | CHINTA DURGAPRASAD | 7428475 | 1 | 38625.02 | 7.8 |
| 597 | SUNKARAPALEM | DASARI UMA DINESH KUMAR | 7429106 | 1 | 198330.96 | 40.8 |
| 598 | SUNKARAPALEM | KANAKALA BHAGYALAKSHMI | 7433759 | 1 | 472333.65 | 95 |
| 599 | SUNKARAPALEM | KATAMSETTY MOHAN GANDHI | 7434443 | 1 | 260353.45 | 53.6 |
| 600 | SUNKARAPALEM | SIRANGU MANI BABU | 7436201 | 2 | 943999.23 | 190.6 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

EAST GODAVARI | 01 February 2024

వార్త

చెడును ఉపేక్షించడం అంటే మంచిని నిర్లక్ష్యం చేయడం అన్నమాట.

-టాల్‌స్టాయ్

# ప్రమాదాలకు అంతం లేదా?

ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు వందలు కాదు. దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ప్రభుత్వం ఎంత చెబుతున్నా, ఎన్ని సమీక్షా సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తాడన్నభరోసా లేకుండాపోతున్నది. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు వికలాంగమో వీరస్వర్గమో అన్నట్లుగా దాపురించాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాల సంఖ్యభారీ స్థాయిలోనే జరుగుతున్నది. యేటా సరాసరి రెండు లక్షల యాభైవేల మంది వరకు మృత్యువాతపడుతున్నట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. గతపదేళ్లలో దేశవ్యాప్తంగా దాదాపు పదమూడులక్షల మందికిపైగా మరణించగా, యాభైలక్షల మందికిపైగా గాయపడినట్లు అంచనా. ప్రపంచంలోనే మొత్తం వాహనాల్లో ఒక్కశాతం కలిగి ఉన్న ఇండియాలో రోడ్డుప్రమాదాల్లో మాత్రం పది శాతానికి పైగా చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నది. రోడ్డు ప్రమాదాల వల్ల భారత్‌కు యేటా లక్షాముప్పైవేల కోట్ల రూపాయలకుపైగా నష్టంవాటిల్లుతున్నట్లు అంచనా. తెలుగు రాష్ట్రాల్లో కూడా జరుగుతున్న ప్రమాదాలు తక్కువేమీ కాదు. యేడాది యేడాదికి పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఈసంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందంటున్నారు. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి గత పదేళ్లలో లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్నమానసిక వేదన వర్ణనాతీతం. ఆదివారం రాత్రి అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు చిన్నారులతోసహా ఆరుగురు మృతిచెందారు. దైవదర్శనానికి వెళ్లి వస్తూ మరో ఐదు, పదినిమిషాల్లో ఇంటికి చేరుకుంటున్నారన్న సమయంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొనడంతో కారు పల్టీకొట్టి అక్కడికక్కడే ఐదుగురు మరణించగా ఆస్పత్రిలో మరో చిన్నారి మరణించింది. ఇలా నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాల్లో అమాయకులు బలైపోతున్నారు. ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలు జరగడం లేదనిపిస్తుంది. అలాని సమీక్షలకు, సమావేశాలకు కొదవ లేదు. జనవరి 15 నుంచి ఫిబ్రవరి 15వరకు రోడ్డు భద్రతా మాసాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సోమవారం తెలంగాణ డిజిపి రవి గుప్తా ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకు సమిష్టిగాకృషి చేయాల్సిన అవసరాన్ని గురించి జిల్లా ఎస్పీలకు, ఇతర అధికారులకు దిశానిర్దేశనం చేశారు. రోడ్డు భద్రతా మాసాన్ని కేవలం ఒక నెలకే పరిమితం చేయకుండా నిరంతరం అమలు చేసేందుకు కృషి చేయాలని డిజిపి పిలుపునిచ్చారు. ఇప్పుడే కాదు ఎన్నోసార్లు భద్రతా మాసోత్స వాలు జరపడమేకాదు. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు లేక ప్రమాదాల్లో పెద్దలు చనిపోయినప్పుడు నేతలు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. అనేక తర్జనభర్జనల అనంతరం రోడ్‌సేఫ్టీ ఆథారిటీని కూడా ఏర్పాటు చేశారు. డిజిపి స్థాయిగల అధికారిని అక్కడ నియమించారు. గత రెండు,మూడు దశాబ్దాలుగా అక్కడ ఉన్నతాధికారిని నియమిస్తున్నా సిబ్బందిని,నిధులు యేటా ఇవ్వడం విస్మరించారు. ఆ విభాగం నామమాత్రంగానే మిగిలిపోతున్నది. ఒకరకంగా చెప్పాలంటే కూర్చోబెట్టి యేటా లక్షలాది రూపాయల జీతం ఇస్తున్నారనే చెప్పొచ్చు. చివరకు రోడ్‌సేఫ్టీ ఆథారిటీ పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే తమ కక్షలు తీర్చుకోవడానికి పనిష్మెంట్ కింద అక్కడ పోస్టింగ్ ఇస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అది వాస్తవం కూడా. ఇక దేశస్థాయిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ భద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ ఆ కమిటీ 2007లో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆ మేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. ఆ తర్వాత కూడా చట్టంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారు. భారీగా జరిమానాలు విధించే విధంగా రూపకల్పన చేశారు. కానీ అవేమీ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకురావాలి. దీనికితోడు మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై పటిష్టమైన చర్యలు చేపట్టాలి. దేశంలో జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తులో జరుగుతున్నవే. ఈ విషయంలో అనేక అధ్యయనాల్లోనూ పరిశీలనల్లోనూ వెలుగుచూశాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నివారణ చర్యలు తీసుకోకపోతే మృతుల సంఖ్య ఊహించని విధంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్టీఏ విభాగంలో అవినీతిపై, మధ్యదళారీ వ్యవస్థపై ఉక్కుపాదం మోపాలి. ఇష్టానుసారంగా రవాణాను నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోవాలి. కొన్నివిదేశాల్లో లాగా మొదటితప్పుకు ఒక హెచ్చరిక, రెండో తప్పుకు మూడు నెలల లైసెన్స్ సస్పెన్షన్. ఆ తర్వాత అలాగే చేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలు చేయాలి. రోడ్‌సేఫ్టీ ఆథారిటీకి సిబ్బందిని, నిధులను కేటాయించి మరింత పటిష్టపరచాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. అప్పుడే కొంతమేరకైనా ఆశించిన ఫలితాలు లభిస్తాయి. మరణాల సంఖ్య తగ్గుతుంది.



పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.

నాని పాల్కీవాలా



వినియోగించుకుంటే పుస్తకాలంత మంచివి ఏవీ లేవు. సరిగ్గా వినియోగించుకోకపోతే వాటంత చెడ్డవీ మరేమీ లేవు.

వివేకానందుడు

# ధరల పెరుగుదలను నియంత్రించలేరా?

**వ్యవసాయ రంగంలో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవ సరాలను తీర్చేవిధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది. 1970దాకా పెద్దఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు, నూనెలు అదే తరహాలో దిగమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వలన వాటి ధరలు నిరంతరంనపెరుగుతూ సామాన్య కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి.**

**బొల్లిముంత సాంబశివరావు**

ఆయుధాలే కాదు ఆహార ధాన్యాలకు కూడా విదేశాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితులను నేడు దేశం ఎదుర్కొంటున్నది. అధికార మార్పిడి జరిగిన దగ్గర నుండి పాలక ప్రభుత్వాలను వ్యవసాయ రంగంలో స్వతంత్ర విధానాలు అమలు జరిపి దేశ ప్రజల ఆహార అవసరాలను తీర్చేవిధంగా కాకుండా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుకూలమైన వ్యవసాయ విధానాలు అమలు జరపడం వల్లే పప్పు, నూనె గింజల్లో స్వయం సమృద్ధి లేకపోవడానికి కారణమైంది. 1970దాకా పెద్దఎత్తున బియ్యాన్ని దిగుమతి చేసుకుంటే నేడు పప్పులు,నూనెలు అదే తరహాలో దిగమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పప్పులు, నూనెల కొరత, దిగుమతుల వలన వాటి ధరలునిరంతరంనపెరుగుతూ సామాన్యకుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి. దేశంలో ప్రతి కుటుంబం తప్పని సరిగా కందిపప్పును ఆహారంలో వినియోగిస్తాయి. పేదలకు సామాన్యులకు లభించే పోషకాహారకందిపప్పే. ఇప్పుడు ఆ కందిపప్పు కూడా వారికి అందుబాటులో లేని విధంగా ధర పెరుగుతూ సంపన్న వర్గాలకే పరిమితమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. నాలుగైదు సంవత్సరాల క్రితం60 లేక 70 రూపాయలకు లభించిన కందిపప్పు నిరంతరం పెరుగూతూ నేడు కిలో 180 రూపాలకు చేరింది. 2023 ఫిబ్రవరి సీజన్‌లో 90 నుండి 100 రూపాయల ధర ఉన్న కందిపప్పు జూన్‌లో రూ.135 పెరిగి నేడు 185 రూపాయలకు ధర ఎగబాగికింది. మారుమూల ప్రాంతాల్లో 200 రూపాయలకు, మినపప్పు 80 నుండి 120, మేలురకం 160 దాకా కిలోధర పలుకుతున్నది. సెనగపప్పు కూడా 70నుండి 100రూపాయలకు చేరింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఇప్పటి వరకు దేశంలో కంది సాగు 40.20 లక్షల ఎకరాలుగా ఉంటే, అందులో 11% కంటే ఎక్కువగా సాగు విస్తీర్ణత తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో 12 లక్షలు,తెలంగాణలో 6లక్షల ఎకరాల్లో మాత్రమే కంది సాగుతున్నది. ఇది గత విస్తీర్ణత కన్నా తక్కువ. తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో కూడా కందిపంట సాగు చేస్తున్నారు. కందిసాగు విస్తీర్ణత తగ్గటానికి ఆ పంటపై రైతాంగానికి న్యాయమైన ధర లభించకపోవటమే. 2018లో దేశంలో మొత్తం కందిపప్పు ఉత్పత్తి 43 లక్షల టన్నులు ఉండగా 2023లో 34 లక్షల టన్నులకు పడిపోయింది. 2022-23 పంటసీజన్లో కందిపప్పు ఉత్పత్తి లక్ష్యం45.50 లక్షల టన్నులుగా ఉండగా ఉత్పత్తి మాత్రం 34.30 లక్షలుగా ఉంది. ఫలితంగా భారతవార్షిక పప్పుధాన్యాల వినియోగంలో 15శాతం దిగుమతి చేసుకుంటుండగా, 2020-21లో 24.66 లక్ష టన్నుల పప్పులను దిగుమతి చేసుకుంటే, 2021-22 లో 26.99 లక్షల టన్నుల పప్పులను దిగుమతి చేసుకున్నాం. కందిపప్పు కనీస దిగుమతి ధరను 351 రూపాయలకు పెంచమని సెంట్రల్ అరెకానట్ అండ్ కోకో మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ ఆపరేటివ్(క్యాంప్కో) లిమిటెడ్ కోరగా అందుకు కేంద్రంఆమోదం తెలిపింది. ఇదే కాకుండా కందిపప్పు, మినపప్పు దిగుమతులపై 2025 వరకు ఎటువంటి ఆంక్షలు ఉండవని ప్రభుత్వం పేర్కొన్నది. ఫలితంగా దేశీయ మార్కెట్లో కందిపప్పు ధర పెరుగుతూ ఉంది. దేశ అవసరాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని పండించి బియ్యం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామని చెప్పే దేశ పాలకులు, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందం ప్రకారం విదేశాల నుంచి బియ్యం దిగుమతి చేసుకోవటాన్ని ఎందుకు మభ్యపెడుతున్నారు. దేశంలో బియ్యం ధరలుఎందుకు పెరుగుతున్నాయో కూడా చెప్పటం లేదు. దేశ అవసరాలనుమించి ధాన్యం ఉత్పత్తి జరిగి బియ్యం ఎగుమతి స్థాయికి చేరినప్పుడు బియ్యం ధరలు తగ్గాలి గాని పెరగకూడదుగదా! ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. కోట్లాది మంది ప్రజలు ఆకలితో ఎందుకు అలమటిస్తున్నారు. 2022లో గోధుమ ఎగుమతులను, 2023లో బియ్యం ఎగుమతులపై నిషేధం ఎందుకు విధించారు అన్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సమా



ధానం రావటంలేదు. 2018లో కిలో 40రూపాయలు ఉన్న మేలు రకం బియ్యం ఇప్పుడు 58 రూపాయలకు ఎందుకు చేరింది. ప్రైవేట్ మార్కెట్లో 75కేజీల మేలు రకం ధాన్యం బస్తాకు 2వేల ధర ప్రస్తుతం లభిస్తున్నది. బస్తాకి 45కేజీల పాలీష్ బియ్యం లభిస్తుంది. కేజీ 45 రూపాయలు పడుతుంది. వ్యాపారులకు మూడు రూపాయలు కలిపినా 48 రూపాయలకు మించదు. మార్కెట్లో మాత్రం వినియోగదారులు 58 రూపాయలు చెల్లిస్తున్నారు. అంటేవ్యాపారులకు మూడు రూపాయలు కలిపినా 48 రూపాయలు మించదు. మార్కెట్లో మాత్రం వినియోగదారులు 58రూపాయలు చెల్లిస్తున్నారు. అంటే కేజీపై అదనంగా వినియోగదారుల నుంచి 10 రూపాయలు వ్యాపారులు పొందుతున్నారు. దీనిప్రకారం బస్తాధాన్యంపై వ్యాపారులు 450 రూపాయలు ప్రజల నుంచి కాజేస్తున్నారు. ఈ దోపిడీని పాలకులు ఎందుకు అరికట్టలేకపోతున్నారు. మద్దతు ధర ప్రకారమైతే మేలురకం బియ్యం కేజీ 35రూపాయలకే ప్రజలకు అందించవచ్చు. ఆ పని ప్రభుత్వాలు ఎందుకు చేయటం లేదు. వంట నూనెల ఉత్పత్తిలో భారతదేశం చాలావెనుకబడి ఉంది. అవసరమైన వినియోగంలో 56% పైగా నూనెలు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. పామాయిల్ దిగుమతిలో 50% పైగా ఇండోనేషియా,మలేషియాల నుండి వస్తున్నది. 2022లో 80వేల కోట్ల విలువైన 1కోటి మెట్రిక్ టన్నులను ముడి పామాయిల్‌ను భారతదేశం దిగుమతి చేసుకుంది. దేశంలో 3లక్షల టన్నుల పామాయిల్ ఉత్పత్తి మాత్రమే జరుగుతున్నది. ఉక్రెయిన్, రష్యా,బ్రెజిల్ దేశాల నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్,యుఎస్ నుండి సోయాబిన్ దిగుమతి చేసుకుంటున్నాము. పామాయిల్ దిగుమతులు పెరగటానికి ప్రధాన కారణం ఎగుమతి దేశాలైన ఇండోనేషియా, మలేషియాలు అక్కడి పరిశ్రమలకు పెద్దఎత్తున ప్రోత్సాహం కల్పిస్తున్నాయి. ఇతర దేశాలకన్నా తక్కువ రేటుకు ఎగుమతి చేస్తున్నాయి. ఇది కాక ప్రపంచంలోనే ప్రముఖంగా కూరగాయల కొనుగోలు దారుగా భారత్ ఉంది. నూనెలకు ఎక్కువగా దిగుమతులపై ఆధారపడటం వలన అంతర్జాతీయమార్కెట్లో వీటి ధరలు ఆధారపడి ఉన్నాయి. మార్కెట్ ధరలను తమ ప్రయోజనాలకు అనుకూలంగా బడా అంతర్జాతీయ వ్యాపార సంస్థలు ధరలను నిర్ణయిస్తున్నాయి. వాటి ప్రయోజనాలు కోసమే అప్పుడప్పుడు ధరలు తగ్గించినట్లు ప్రచారం చేస్తున్నాయి. అందులో భాగంగా భారత్‌లో నేడు ధరల తగ్గింపు ప్రచారం. తగ్గింపు ప్రచారం కొన్నిసంస్థలు లీటరు పైనా రూ. 15 నుంచి 30తగ్గించినట్లు ప్రచారం చేస్తున్నాయి. 2021లో సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటర్ 190నుంచి 200, పామాయిల్ 160 నుంచి 170 వరకు ధర పెరిగింది. 2023 మేలో కూడా సన్‌ఫ్లవర్ ఆయిల్ 180 రూపాయల ధర ఉంది. ప్రస్తుతం దాని ధర తగ్గిన మాట వాస్తవమే. వంట గ్యాస్ ధర 700 పెంచి రెండు వందలు తగ్గించునట్లు ప్రచారం చేసినట్లుగానే, వంట నూనెల ధరలు బాగా పెంచి 20 రూపాయలు తగ్గిందని చెబితే అది వంచన మాత్రమే. కొద్ది రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరిగాయనే పేరుతో దేశంలో వంటనూనెల ధరలు తిరిగి పెరుతాయనటంలో సందేహానికి ఆస్కారం లేదు. అపరాలు, బియ్యం, నూనెలధరలు పెరగటానికి పాలకప్రభుత్వాలు అనుకరిసున్న విధానాలు, పంటల సమతుల్యత లోపించుట మౌలికకారణం అన్నది అర్థం కావాలి. 1970 దాకా గ్రామీణ రైతు కుటుంబాలు నూనెలు,పప్పులు, బియ్యం విషయంలో స్వయం సమృద్ధికలిగి ఉన్నారు. ధాన్యంతోపాటు కంది, మినుము, పెసర,నువ్వులు, ఆవాల పంటలుపండించేవారు. ధాన్యంతో పాటు, కందులు, మినుములు సంవత్సరానికి సరిపోను ఇంట్లో నిల్వచేసుకునేవారు. బయట మార్కెట్లో చాలా తక్కువమంది మాత్రమే కొనుగోలు చేసేవారు. రాయలసీమ, ఇతర గరువు నేలల ప్రాంతాల్లో వేరుశనగ పండించేవారు. నూతనంగా ఆర్థిక విధాల ప్రవేశంలో పంటల సమతుల్యత స్థానాన్నే ఎగుమతికి అవసరమైన వాణిజ్య ధరలు పెరుగుతున్నాయి. నూనె గింజల సేద్యం విస్తీర్ణత, ఉత్పత్తి పెరగకపోవటం వలన దేశంలో వంటనూనెల కొరత ఏర్పడి దిగుమతులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని ఫలితమే నూనెధరల పెరుగుదల. దేశంలో అన్ని రకాల సాధారణ బియ్యం ఎగుమతులపై నిషేధం విధించి, మేలు రకాల బియ్యం ఎగుమతికి అనుమతించటమే దేశంలోని దాని ధరల పెరుగుదలకు కారణమైంది. దేశ ప్రయోజనాలకు అనుకూలమైన సొంత వ్యవసాయ విధానాలు అమలుజరిపి, ఆహార పంటల సమతుల్యత పాటించి, మేలురకమైన విత్తనాలతో కందులు,మినుములు, వేరుశనగ,సన్‌ఫ్లనర్ ఆయిల్, నువ్వుల పంట విస్తీర్ణత పెంచి, వాటి దిగుబడులు పెరిగేలా చేసి స్వయం సమృద్ధిని సాధించినప్పుడే పప్పుల, నూనెల ధరలు తగ్గుతాయి. ఇందుకోసం ప్రజలు ఉద్యమించాలి. •

# నిధుల లేమితో నీరుగారిపోతున్న బాలల సంరక్షణ!

**సంపతి రమేశ్**

జాతికి నిజమైన సంపద బాలలే. కావున వీరి భావితరానికి బంగారు బాటలు వేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అందుకు వారి ఎదుగుదలకు కావలసిన వనరులను సమకూర్చాలి. అప్పుడే ఉత్తమ పౌరసమాజం నిర్మితమవుతుంది. బాలల హక్కుల సంరక్షణ జరగాలంటే వారికి శారీరక, మానసిక ఒత్తిడి నుంచి రక్షణ కల్పించాలి. అంతేకాకుండా పౌర, సాంస్కృతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కులు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడాలి. ముఖ్యంగా బాలల మనుగడకు ప్రభుత్వాలు సమకూర్చే నాణ్యమైన ఆహారం,ఆరోగ్యం, విద్య, వినోదం, అభివృద్ధి, కుటుంబ జీవనంపై ఆధారపడి ఉంటుంది. దీనికై బడ్జెట్లో నిధులుకేటాయింపే కీలకం కానుంది. గత కొన్ని సంవత్సరాలుగా బాలలకు జరిగే కేటాయింపు, ఖర్చుల మధ్య అంతరాలు ఏర్పడుతున్నాయి. మరోవైపు వారి వారి పథకాలను హేతుబద్ధీకరించడం ఆందోళన కలిగిస్తుంది. 2016లో నేషనల్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఫర్ చిల్డ్రన్ బాలల సంక్షేమానికి కనీసం ఐదుశాతం కేంద్రబడ్జెట్లో ఖర్చు చేయాలని సిఫార్సు చేసింది. అయినప్పటికీ ఖర్చులు, కేటాయింపులు 2.3 నుండి 3.4 శాతం వరకు ఉన్నాయని విశ్లేషకుల అంచనా. కావున ఇప్పటికైనా వారిపట్ల కొనసాగుతున్న దుర్విచక్షణను రూపుమాపడానికి బడ్జెట్లో నిధులు కేటాయించాలని బాలల హక్కుల ఉద్యమకారుల ప్రధాన డిమాండ్. భారతదేశ విషయానికి వస్తే బాలల అభివృద్ధికి భారత రాజ్యాంగం, చట్టాలు వాళ్ల హక్కులకు ప్రత్యేక రక్షణలను కల్పించింది. అయినప్పటికీ బాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది. తాజాగా జాతీయ నేరగణాంక సంస్థ విడుదల చేసిన నివేదికల్ని పరిశీలిస్తే ఆ కుటుంబాలు ఎంతగాఆవేదన చెందుతున్నాయో స్పష్టమవుతోంది. దేశంలో 2018తర్వాత అదృశ్యమైపోతున్న చిన్నారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. జాతీయ నేర రికార్డుల బ్యూరో తాజా నివేదిక ప్రకారం 2017-18 నుండి 2022 -23 మధ్య ఐదుసంవత్సరాలలో 47 వేల మంది చిన్నారుల ఆచూకీ తెలియడం లేదు. వారిలో 71.4 శాతంమంది మైనర్ బాలికలేనని ఆ నివేదిక తెలిపింది. అంతేకాకుండా కనీసం అవసరాలను పొందలేని పిల్లలసంఖ్య కూడా నేటికీ తాండవిస్తోంది. దీని ప్రభావం పిల్లలపై తీవ్రంగాపడింది. భారతదేశ జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే 2019-20 ప్రకారం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సుఉన్న పిల్లల్లో 35.5శాతం ఎదుగుదల లోపం, 19.3 శాతం బలహీనంగా, 32.1 శాతం తక్కువ బరువుతో ఉన్నట్లు పేర్కొంది. బాలల పోషణకు సరైన రీతిలో నిధుల కేటాయింపు జరగకపోవడమే దీనికి కారణం. పాఠశాలకు వెళ్లే పిల్లల్లో అత్యధికులు శారీరక దృఢత్వం లేకుండా బలహీనంగా ఉంటున్నారని ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన స్పోర్ట్స్ విలేజ్ దేశవ్యాప్త సర్వేలో వెల్లడించింది. ఈ క్రమంలో బాలల శారీరక,మానసిక అభివృద్ధికి మరిన్ని చర్యలకు శ్రీకారం చుట్టి వారి భావి జీవితానికి బాటలు వేయాలి. అధిక జనాభాగల భారతదేశం బాలలహక్కులను సంరక్షణ నిధులతో ముడిపడిఉంది. మొత్తం జనాభాలో 37శాతం బాలలున్నారు. ముఖ్యంగా అందరికీ ఉచిత విద్య, వైద్య అవకాశాలు మెరుగుపరచడానికి ప్రస్తుతం ఉన్న చట్టాల, విధానాలను పునఃసమీక్షించాలి. పిల్లలను పేదరికం నుండి విముక్తి చేయడానికి కుటుంబ సామాజిక భద్రత పథకాలపె ఆడపిల్లల అభివద్ధికి ప్రత్యేక ప్రాధాన్యంఇవ్వాలి. ఒత్తిడి,భయం, అభద్రత తదితర ప్రతికూల ప్రభావాలు తొలగించి సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రత్యేక కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించడానికి మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్నభోజన సౌకర్యం కల్పించాలి. దీనికై ఇప్పుడున్న నిధుల కన్నా అధికంగా కేటాయింపు జరగాలి. పిల్లల్లోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, నైపుణ్యాన్ని పెంపొందించే విద్యను అందించాలి. బాలల హక్కుల సంరక్షణకు మరిన్ని చట్టాలుచేసి పటిష్టంగా అమలుపరచాలి. బాలల సంరక్షణ కోసంపోక్సో చట్టం 2012, బాలల న్యాయ చట్టం 2015, బాల హక్కుల పరిరక్షణ కమిషన్ 2005 లాంటివి ఉన్నాయి. వీటిని పటిష్టంగా అమలుపరచాలి. •

# స్మగ్లింగ్ నిరోధంలో తీరరక్షణ దళం పాత్ర కీలకం

**రామ కిష్టయ్య సంగనభట్ల**

భారత తీర రక్షణ దళం నావికాదళం, మత్స్యశాఖ, రెవెన్యూశాఖ కేంద్ర,రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1977 ఫిబ్రవరి 1వ తేదీన భారత తీర రక్షణ దళం ఉనికిలోకి వచ్చింది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ కావడం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి, తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్నిపిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం, నౌక వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీర రక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌదురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగస్టు 1971లో భారతదేశంలోని విస్తారమైన తీరప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ షిప్పింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన,సుసంపన్నమైన రక్షణశక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు,సిబ్బంది సంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక, చట్ట అమలు పనుల కోసం భారత నావికా దళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేశారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ అవశ్యకతను,దానిస్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సి అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా 1974 సెప్టెంబరులో భారత మంత్రివర్గం ఖుస్రోఫరాముర్జ్ రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీ కమిటీని ఏర్పాటుచేసింది. నేవీ,వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత, చట్టం అమలులో అంతరా




లను పరిశీలించడానికి భారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాలు,బొంబయి హై నుండి చమురు ఆవిష్కరణ, సముద్ర చట్ట అమలు,రక్షణ సేవ అవసరాన్ని మరింతనొక్కి చెప్పింది. ఈ కమిటీ 31జులై 1975న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈసేవను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ కింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977న తాత్కాలిక ఇండియన్ కోస్ట్‌గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు, ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదలీ చేయబడ్డాయి. కోస్ట్‌గార్డ్ చట్టంలో రక్షణదళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనికి భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికా దళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి.ఎ కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీదేశాయ్ గార్డ్‌ఆఫ్ ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయడానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈప్రణాళిక పూర్తి లక్ష్యంనెరవేరలేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం,1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ ఒక ప్రత్యేక సముద్రనేవీ చట్టం కలిగిఉంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ రక్షణ మంత్రిత్వశాఖ కింద పనిచేస్తుంది. ఇది భారతదేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ (ఐ.సి.జి)ప్రపంచంలోని ఇతర కోస్ట్‌గార్డ్‌లతో కలిసి సమన్వయంతో పనిచేస్తుంది. మే 2005 లో పాకిస్థాన్,మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006లో ఇండియన్ కోస్ట్‌గార్డ్ తన జపనీస్,కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008ముంబై దాడుల తరువాత భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్ ఆస్తులు,మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్నివిషయాలలో కేంద్ర, రాష్ట్రసంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు,నావికులకు రక్షణ,సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ,స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ,ఇతర అధికారులకు సహాయం,రక్షణ ప్రాదేశిక, అంతర్జాతీయ జలాల్లో చట్టం అమలు, తదితర కార్యక్రమాలను నిర్వహిస్తుంది. •

# ప్రజావాక్కు



### లౌడ్ స్పీకర్లతో ఇబ్బంది

రాష్ట్రంలోని వివిధ మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలలో లౌడ్ స్పీకర్లు చేసే శబ్దాలు అంతా ఇంతా కాదు. ప్రజలకుఎంతోఇబ్బంది కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు,వృద్ధులు, పసిపిల్లలు, గుండెజబ్బులు గలవారు. ఇతర వ్యాధిగ్రస్తులుపడే బాధలు వర్ణనాతీతం. తెల్లవారు జాముననాలుగు గంటలు మొదలు రాత్రి పదకొండు గంటల వరకు, ముఖ్యమైన రోజుల్లో అర్ధరాత్రి దాటిన వరకుసాగుతుంది. దేవునిపై భక్తి ఉండటం తప్పు కాదు. శబ్దకాలుష్యం నేరం. నిశ్శబ్దంగా లేదా మైకులు లేకుండా ప్రార్థనలు, భజనలు, పూజలు చేసుకోవచ్చు. అంతేగాని బహిరంగంగా మైకులుపెట్టి మితిమీరిన శబ్దంతో పాటలు పాడటం, భజనలు చేయడం ప్రార్థనలు చేయడం వలన ప్రజలలో చికాకు కలిగించడమే కాకుండా ఉన్న భక్తిని పోగొడుతుంది. ఎంతో మందిని గుండె జబ్బులు, మానసిక వ్యాధులకు గురిచేస్తుంది. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### అదనంగా ఆర్టీసీ బస్సులు నడపాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంవల్ల మహిళలు, ప్రయాణికులు సరైన సమయానికి బస్సులు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సులకోసం గంటల తరబడి వేచి చూడటం జరుగుతుంది. దీంతో ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. బస్సులలో మహిళలు సీట్ల కోసం ఘర్షణ పడుతున్న సందర్భాలు చూస్తున్నాం. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కడంతో బస్సు అదుపు తప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చూస్తున్నాం. కావున వీటి అన్నిటికిని పరిష్కారం అదనంగా బస్సులు నడపడమే రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన పని.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

### పేలుడు పదార్థాల నిల్వను అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా పేలుడు పదార్థాలు నిల్వచేసే గోదాములు అనేక చోట్ల నిర్వహించబడుతున్నాయి. పేలుడు పదార్థాల నిల్వ చేసే గోదాముల పట్ల పర్యవేక్షణ కొరవడిందనే ఆరోపణలు లేకపోలేదు. ఈ గోదాముల నిర్వహణ పట్ల విధి విధానాలు, నియమనిబంధనలు ప్రకటించాలి.

- కె.నాగరాజు, నల్గొండ జిల్లా

### అవినీతిని అంతమొందించాలి

ఈ మధ్యకాలంలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు బరితెగించి ప్రజల నుండి ప్రభుత్వం ద్వారా తీసుకునే వేలాది రూపాయల వేతనాలు చాలక, మరీ కక్కృతికి, అత్యాశకుపోయి మామూళ్ల మత్తులో జోగాడుతున్న వైనం ఈ సమాజానికి సంబంధించి అత్యంత సిగ్గుచేటైనా, జుగుప్సాకరమైన విషయం. ఒక విధంగా చెప్పాలంటే వీరి వ్యవహారశైలిని చూస్తే అత్యంత బాధ్యాతాయుతమైన,గౌరవకరమైన వృత్తిలో కొనసాగుతూ కూడా వారి పవిత్ర వృత్తికి మచ్చ తెచ్చేలా, కళంకం వచ్చేలా ఇలా నానా గడ్డి మేస్తుండటం ఏ మేరకు,ఎంత మేరకు సబబో ఒక్కసారి వారి మనస్సాక్షిని ప్రశ్నించుకుంటే బాగుంటుంది. అయితే ఇలాంటి మితిమీరిన లంచం తీసుకునే ప్రభుత్వ అధికారులు ఉన్న నేటిసమాజంలో కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ తమ వృత్తిని దైవప్రదంగా భావిస్తూ, నీతి, నిజాయితీ, నడుచుకునే ప్రభుత్వ ఉద్యోగులకు సైతం కొదువ లేదు. కాసులకు కక్కుతిపడేకొంతమంది ప్రభుత్వఉద్యోగుల మూలాన మొత్తం ప్రభుత్వ వ్యవస్థనే అప్రతిష్టపాలు చేస్తున్నారు.

-బుగ్గనమధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ప్లాస్టిక్‌తో పర్యావరణానికి హాని

ఇటీవల కాలంలో ప్రపంచంలో ముఖ్యంగా మనదేశంలో ప్లాస్టిక్ వ్యర్థల వలన పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వలన కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు మిగిల్చిపారేయడం వలన అవి గోవులు, బర్రెలు తినిచనిపోతున్నాయి. కూల్‌డ్రింగ్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తాగి ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నారు. అవి అలాగే పేరుకొనిపోయి పర్యావరణం దెబ్బతింటుంది. కావునా ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

–సరికొండ రవిప్రకాశ్ రాజు, సూర్యాపేటజిల్లా

### ప్రజాయుద్ధ నౌక

జీవిత కాలం ప్రజల కోసం పోరాడిన ప్రజల మనిషి గద్దర్. ప్రత్యేక తెలంగాణ కోసం ఆట,పాట, మాట అందించినవారు. వెన్నులో తుపాకీ గుండు మోస్తూ ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసినారు. ప్రభుత్వం గద్దర్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలి. చాలా చోట్ల కొన్ని విగ్రహాలను దుండగులు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయి. ప్రజల ఆవేశాన్ని విగ్రహాల మీద చూపించకూడదు.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాహుల్ జోడోయాత్ర వాహనంపై రాళ్లు




## వెనుక అద్దం పగిలినా అదే వాహనంపై రాహుల్ యాత్ర

**పాట్నా, జనవరి 31:** భారత్‌జోడో న్యాయ్ యాత్రలో రాహుల్‌ప్రయాణిస్తున్న కారు విండ్‌షీల్డ్ పగిలిపోవడంతో యాత్రకు కొంతమేర ఆటంకాలు ఏర్పడ్డాయి. కటిహార్‌లోని డిఎస్ కళాశాల సమీపంలో ఉత్సాహం ఎక్కువయిన కార్యకర్తలు వాహనం చుట్టూచేరి నినాదాలు చేయడంతోను, కారు అద్దాలను గుద్దుతూ నాయకుడు కావాలన్న నినాదాలు పెరిగి పోవడంతో కారు విండ్‌షీల్డ్ పగిలింది. అయినా కూడా రాహుల్‌గాంధీ అదే వాహనం టాప్‌పై కూర్చుని యాత్రను కొనసాగించారు. రాహుల్ ప్రయాణిస్తున్న కారుపై రాళ్లురువ్వారని, పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఈ సంఘటన జరిగిందని, ఇదంతా యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనేనని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ ఆధిర్‌రంజన్‌చౌదరి మాట్లాడుతూ మాల్దాలోని హరిశ్చంనరదాపూర్ ప్రాంతంలో గుర్తు తెలీని పురుషులు రాహుల్ కాన్వాయ్‌పై రాళ్లురువారని ఆరోపించారు. వాహనం వెనుక అద్దం రాళ్ల తాకిడికి పూర్తిగా పగిలిపోయిందని ఇది ఎంతమాత్రం ఆమోద యోగ్యం కాదని చౌదరి అన్నారు. బీహార్‌లో ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఇండియా కూటమికి విఘాతం కలిగిస్తాయని భావించినా యాత్రకు భారీ ఎత్తున స్పందన లభించింది. పార్టీ నాయకుడు జైరామ్‌రమేష్ యాత్రకు లభించిన ఆదరణనుచూసి విస్మయాన్ని వ్యక్తంచేసారు. బీహార్ రాజకీయాల్లో ఒక్కసారిగా నితీష్‌కుమార్‌చేసిన జంపింగ్‌కు కూటమి కుదుపునపడింది. పూర్నియాలో హాజరయిన కార్యకర్తలుప్రజలనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడుతూ నితీష్‌కుమార్ మళ్లీ ఎన్డీయే కూటమిలోకి వెళ్లడంపై మాట్లాడుతూ బీహార్ రాజకీయాల వాస్తవరంగులు అర్ధం అవుతున్నాయన్నారు. బిజెపి ఆధ్వర్యంలోని కేంద్రం నుంచి ఒత్తిళ్లు పెరగడం వల్లనే ఆయన జెండా మార్చారని సామాజిక న్యాయ సాధనలో నితీష్‌కుమార్ బీహార్‌కే కాదు జాతీయ రాజకీయాలకు సైతం ఎంతమాత్రం అవసరం లేదని అన్నారు. పూర్నియా తర్వాతనుంచి ఆరారియా జిల్లాలోని అంబేద్కర్‌చౌక్‌నుంచి మళ్లీ యాత్రను కొనసాగించారు. కటిహార్‌లో రోడ్‌షోతోపాటు మార్గం పొడవునా లభించిన జనాదరణకు కాంగ్రెస్ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.



# సోరెన్ 'అదృశ్యం' వెనుక కేజ్రీవాల్

## బిజెపి తీవ్ర ఆరోపణలు

**రాంచీ, జనవరి 31:** కొన్ని గంటల పాటు కనిపించకుండా పోయిన జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడంపై బిజెపి విమర్శలు గుప్పించింది. ఆయన ఢిల్లీ నుంచి రాంచీకి వచ్చేందుకు సిఎం అరవింద్ కేజ్రీవాల్ సహాయం చేసినట్లు ఆ పార్టీ నేత నిషికాంత్ దూబే ఆరోపించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న హేమంత్ సోరెన్‌ను విచారించేందుకు ఇడి అధికారులు ఢిల్లీలోని ఆయన నివాసానికి సోమవారం వచ్చారు. రాత్రి వరకు ఎదురుచూసినా ఆయన రాలేదు. దీంతో ఆయనకు చెందిన రెండు కార్లు, రూ.36 లక్షల నగదు, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకుని అధికారులు వెళ్లిపోయారు. ఆ తర్వాత ఢిల్లీ నుంచి రాంచీకి సోరెన్ చేరుకున్నారు. సంకీర్ణ ప్రభుత్వ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. 'హేమంత్ సోరెన్ తిరిగి రాంచీ చేరుకోవడానికి సిఎం అరవింద్-కేజ్రీవాల్ సహాయం చేసినట్లు మాకు సమాచారం అందింది.

ఢిల్లీ నుంచి వారణాసికి చేరుకున్న సోరెన్‌ను అక్కడి నుంచి జార్ఖండ్ మంత్రి ఒకరు రాంచీకి తీసుకెళ్లారు' అని ఎక్స్‌లో నిషికాంత్ దూబే ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సోరెన్ ఏర్పాటు చేసిన సమావేశానికి 35 మంది ఎమ్మెల్యేలు మాత్రమే హాజరయ్యారని, ఆయన సతీమణి కల్పనా సోరెన్‌కు సిఎం బాధ్యతలను అప్పగించే ప్రతిపాదనపై సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదని పేర్కొన్నారు.



# బస్సు, ట్రక్కు ఢీ 19 మంది మృతి

**మెక్సికో, జనవరి 31:** మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకుంది. ఓ బస్సు, ట్రక్కు ఢీకొన్న ఘటనలో 19 మంది మరణించారు. మరో 18 మంది గాయపడ్డారు. దీంతో గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వివరాల్లో వెళితే, ఉత్తర మెక్సికోలోని సినలోవాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు, ట్రక్కు ఢీకొనడం వల్ల 19 మంది మృతి చెందగా, మరో 22మంది గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 43 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా పసిఫిక్ తీర రాష్ట్రం సినాలోవాలోని జాతీయ రహదారిపై సరుకులను రవాణా చేసే ట్రక్కు, బస్సు ఢీ కొనడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రమాద ఘట నకు సంబంధించి సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

# వీసాలమోసాలకు అమెరికా చెక్!

**వాషింగ్టన్, జనవరి 31:** హెచ్‌వన్‌బీ వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో మోసాలను అరికట్టేందుకు అగ్రరాజ్యం అమెరికా కీలకనిర్ణయం తీసుకుంది. 2025 ఆర్థిక సంవత్సరానికి జారీచేసే వీసాల ఎంపికప్రక్రియకు కొత్త నిబంధనలు ప్రకటించింది. ఇకపై ఒక లబ్దిదారు బహుళ దరఖాస్తులు చేసుకున్నా ఒకే దరఖాస్తుగా పరిగణిస్తారు. రిజిస్ట్రేషన్ల సంఖ్యతో సంబంధం లేకుండా దరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించడంకోసం ఈ కేంద్రీకృత ఎంపిక ప్రక్రియ నిర్ణయం తీసుకున్నట్లు అమెరికా పౌరసత్వ వలస సేవల విభాగం యుఎస్‌ఐసిఎస్ వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను మొదలయ్యే వీసాల రిజిస్ట్రేషన్‌ప్రక్రియలో ఈ నిబంధనలను అమలుచేయనున్నారు. అంతే కాకుండాప్రతి లబ్దిదారు సరైన పాస్‌పోర్టు వివరాలు ప్రయాణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలి. తప్పుడు సమాచారం ఇస్తే ఆ పిటిషన్లను తిరస్కరించే లేదా రద్దుచేసే అధికారం యుఎస్‌సిఐఎస్‌కు ఉంది. పాస్‌పోర్టు, ఇతర




గుర్తింపు వివరాల ఆధారంగా దరఖాస్తుదారడి రిజిస్ట్రేషన్‌ను పరిగణనలోనికి తీసుకుంటారు. హెచ్‌వన్ వీసాలకోసం మొదటి రిజిస్ట్రేషన్ పీరియడ్ మార్చి ఆరునుంచి మార్చి 22వరకూ కొనసాగుతుంది.

ఈ వ్యవధిలో పిటిషనర్లు, సంస్థలు రిజిస్ట్రేషన్ దరఖాస్తు రుసుము చెల్లింపులకోసం తప్పనిసరిగా యుఎస్‌సిఐఎస్ ఆన్‌లైన్ అకౌంట్‌ను వినియోగించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 28 నుంచి కంపెనీలు తమ ఖాతాలు తెరుచుకునేందుకు అనుమతిస్తారు. ఫామ్ ఐ129, నాన్‌క్యాప్‌హెచ్‌వన్‌బి పిటిషన్లకోసం ఫామ్ ఐ907 పత్రాలను ఆన్‌లైన్‌లోనమోదుచేయాల్సి ఉంటుందని యుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. వృత్తి నిపుణులకు ప్రతి ఏడాదిపరిమిత సంఖ్యలో హెచ్‌వన్‌బీ వీసాలుజారీచేసానతరు. ఇందుకోసం ఏటా కొత్తగా దాదాపు 65 వేల వీసాలతోపాటు అమెరికాలో మాస్టర్స్ డిగ్రీకోసం మరో 20 వేల వీసాలను కేటాయిస్తారు. అమెరికాలో కొంత కాలం ఉండేందుకు ఇచ్చే హెచ్‌వన్‌బీ వీసాలు పొందేవారిలో ఎక్కువగా భారతీయులే ఉంటారు. కంప్యూటరైజ్డ్ లాటరీ విధానంతో వీటిని జారీచేస్తుంటారు. గత కొంతకాలంగా ఈ విధానాన్ని కొందరు దుర్వినియోగంచేస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. గత ఏడాది ఈ వీసాలకోసం ఏకంగడా 7.80 లక్షల దరఖాస్తులువచ్చాయి. ఒకే లబ్దిదారుని తరపున బహుళ రిజిస్ట్రేషన్లు సమర్పించి కొన్ని సంస్థలు లాటరీ విధానంలో అనుచితప్రయోజనం పొందేందుకు యత్నిస్తున్నాయి. దీనితో వీటిని అరికట్టేందుకు తాజా నిబంధనలు తీసుకువచ్చారు.

# ప్రధాని మోడీ 190 అడుగుల కాంస్య విగ్రహం!

**న్యూఢిల్లీ, జనవరి 31:** దేశంలో ఎన్నో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎన్నో వంతెనలను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో తొలిసారిగా ప్రధాని మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. అది కూడా 190 అడుగుల కాంస్య విగ్రహం. 200 కోట్ల రూపాయలతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఈ విగ్రహం మొత్తం 60 అడుగుల పీఠభాగంతో కలుపుకొని విగ్రహం ఎత్తు 250 అడుగులు ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై తనకున్న అభిమానాన్ని అస్సోంకు చెందిన ఓ వ్యాపారవేత్త ఈ విధంగా తీర్చుకుంటున్నారు. మోడీపై తనకున్న అభిమానంతో 190 అడుగుల ఎత్తైన ప్రధాని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సోమవారమే ఆ వ్యాపారవేత్త భూమి పూజ కూడా ప్రారంభించారు. అస్సోంకి చెందిన వ్యాపారవేత్త నవీన్‌చంద్ర బోరా. గువాహటి నగరానికి సమీపంలో ఉన్న తన స్థలంలోనే ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. దీని శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా ఆయన మూడు రోజుల పాటు నిర్వహించారు. ఈ విగ్రహం మెడ భాగంలో అస్సోం సంస్కృతికి చిహ్నంగా గమోసా ఉంటుందని నవీన్‌చంద్ర బోరా తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన వివరాలతో గత సంవత్సరం ప్రధాని కార్యాలయానికి లేఖ కూడా పంపినట్లు ఆయన చెప్పారు. నవీన్ చంద్ర బోరా ప్రధానమంత్రి నరేంద్రమోడీకి వీరాభిమాని. ఆయన చేతుల మీదుగా 2016లో ప్రశంసాపత్రాన్ని కూడా అందుకోవడం జరిగింది. ఆ సమయంలోనే మోడీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సొంతడబ్బులతో, గౌహతిలోని జలుక్‌బరిలోని బస్టాండ్ సమీపంలోని తన సొంత స్థలంలో ఈ విగ్రహ ఏర్పాటుకు ఆయన పనులు ప్రారంభించారు. ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రధాని మోడీ హాజరవుతారని ఆశిస్తున్నానని నవీన్‌చంద్ర వెల్లడించారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో భారీ హిమపాతం

## అటల్ టన్నెల్ వద్ద 300 మందిని రక్షించిన పోలీసులు




**సిమ్లా, జనవరి 31:** భారీ హిమపాతం కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోహ్‌తంగ్‌లోని అటల్ టన్నెల్ సౌత్ పోర్టల్ సమీపంలో భారీ మంచు కారణంగా చిక్కుకుపోయిన దాదాపు 300 మంది పర్యాటకులను పోలీసులు రక్షించారు. ఎటిఆర్ సౌత్ పోర్టల్ సమీపంలో దాదాపు 50 వాహనాలు, ఒక హిమాచల్‌రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సు చిక్కుకుపోయాయి. వీటిలో దాదాపు 300 మంది పర్యాటకులుఉన్నారని, ఈ క్రమంలో ఎటిఆర్ నుంచి వాళ్లను ఖాళీ చేయించినట్లు కులు ఎస్పీ సాక్షివర్మ తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో తనతోపాటు మనాలీ ఎస్డీఎం, తహసీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నట్లు చెప్పారు. అంతకుముందు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 3 వరకూ హిమాచల్‌ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. ఫలితంగా లాహౌల్, స్పితి, కిన్నౌర్, చంబా, కులు, మండి, సిర్మౌర్, సిమ్లా జిల్లాల్లోని ఎత్తైన ప్రాంతాలు సిమ్లా, పరిసర ప్రాంతాలలో భారీ హిమపాతం, వర్షాలు కురిసే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రంలోని దిగువ కొండలు, మైదానాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే ఛాన్స్ ఉందని, ఎత్తైన పర్వతాల్లోని పలుప్రాంతాల్లో ఈ కాలంలో ఈదురు గాలులను రావచ్చని అంచనా వేసింది. రాబోయే ఆరు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని ఎత్తైన ప్రాంతాలలో వర్షం కురిసే అవకాశం ఉంది. జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీల్లో చంబా, లాహౌల్,స్పితి, కిన్నౌర్, కులు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ మంచు కురిసే అవకాశం ఉంది. ఈ ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశాం. కాంగ్రా, బిలాస్‌పూర్, సిమ్లా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశాలు ఉన్నాయని ఐఎండి సీనియర్ శాస్త్రవేత్త సందీప్‌కుమార్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఇండిగో విమానం రద్దుతో ప్రయాణికుల ఆగ్రహం

**న్యూఢిల్లీ, జనవరి 31:** ఇండిగో విమానం ఆలసనయం అవడంతో కొందరు ప్రయాణికులు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో నిరసనకు దిగారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రమంలో కొందరు ప్రయాణికులు బుధవారం నిరసనకు దిగి ఎయిర్‌లైన్‌సకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేవగఢ్‌కు వెళ్లాల్సిన ఇండో విమానం ఆలసనంయకాకడమే ఇందుకు కారణం. ఢిల్లీ నుంచి ఝార్ఖండ్‌లోని దేవగడ్‌కు బుధవారం విమానం వెళ్లాల్సి ఉంది. కొన్ని కారణాలవల్ల రద్దు చేయడంతో ప్రయాణికులు నిరసరకు దిగడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. దీనిపై ఎయిర్‌పోర్టు అధికారులు స్పందిస్తూ ఎయిర్‌పోర్ట్ టేకాఫ్, ల్యాండింగ్ జరుగుతున్న ప్పుడు క్యాట్ త్రీలో లేని విమానాలకు సమస్యలు తలెత్తవచ్చు. ప్రయాణీకులు ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని కోరు తున్నాం. అసౌకర్యానికి చింతిస్తుంది. ఇటీవల పొగమంచు కారణంగా విమానాల అంతరాయం కలిగిన టేకాఫన ఆలస్యంకావడంతో ఓ ప్రయాణి కుడు ఆగ్రహం చేస్తే పైలట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలో పొగమంచు కారణంగా విజిబిలిటీ పడిపోయింది. వీటలో 11 విమానాలు రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు అంత రాయ సూచిక 3.0కి పెరిగింది. ట్రాకర్‌ప్రకారం వాతావరణ ప్రతికూల పరిస్థితుల వ్ల 94 విమా నాలు

# రాజ్యసభ ఎంపిగా రెండు సార్లు ప్రమాణం చేసిన స్వాతి మలివాల్



**న్యూఢిల్లీ,జనవరి 31:**ఆమ్ ఆద్మీ పార్టీ నేత, డిసిడబ్ల్యూ మాజీ చీఫ్ స్వాతి మలివాల్ పార్లమెంటు సభ్యురాలిగా రాజ్యసభలో బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిరోజు ఆమె ప్రమాణ స్వీకారం చేసినప్పటికీ, ఒకసారి కాకుండా రెండుసార్లు ప్రమాణం చేయాల్సి వచ్చింది. తొలుత ప్రమాణ స్వీకారం అనంతరం చివర్లో 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ స్వాతి మలివాల్ ముగించారు. దీనిపై బిజెపినేత పీయూష్ గోయల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆమె ప్రమాణ స్వీకారాన్ని రద్దు చేశారు. అనంతరం సభా విధానాలకు అనుగుణంగా స్వాతి మలివాల్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగి ఢిల్లీ రాజ్యసభ ఎన్నికల్లో అప్ అభ్యర్థిగా స్వాతి మలివాల్ ఆ పార్టీ నిలబెట్టగా, ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# మాల్దీవుల ప్రాసిక్యూటర్ జనరల్‌పై పట్టపగలే దాడి

**మాలె, జనవరి 31:** మాల్దీవుల్లో కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మొదలైన రాజకీయ ఘర్షణలు పతాక స్థాయికి చేరాయి. ప్రతిపక్షం నియమించిన ప్రాసిక్యూటర్ జనరల్ హుస్సేన్ షమీమ్‌ను రాజధాని మాలెలో గుర్తు తెలియని దుండగుడు పదునైన వస్తువుతో దారుణగా పొడిచాడు. ఆయన ఉదయం పూట వ్యాయమం చేస్తుండగా ఈ దాడి చోటు చేసుకొంది. షమీమ్ ఎడమ చేతికి గాయమైనట్లు స్థానిక పోలీసులు చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఈ దాడి కలకలం సృష్టిస్తోంది. 2019లో ఎంపిడి అధికారంలో ఉన్న సమయంలో నాటి అధ్యక్షుడు ఇబ్రహీం సోలి, షమీమ్‌ను ప్రాసిక్యూటర్ జనరల్‌గా నియమించారు. ఆయన పదవీకాలం నవంబర్ వరకు ఉంది. ఇప్పటికే ఆ దేశంలో గ్యాంగులు పలు మార్లు రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకున్నాయి. అధ్యక్షుడు మహమ్మద్ ముయిజు'పై అభిశంసనకు విపక్షాలు పట్టుబట్టిన సమయంలో ఈ ఘటన జరగడం విశేషం. మరోవైపు ప్రతిపక్ష ఎంపీలు అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానానికి అవసరమైన సంతకాల సేకరణలో తలమునకలయ్యారు. త్వరలోనే ఈ తీర్మానాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఇటీవల ముయిజు 'ప్రభుత్వంలో ముగ్గురు మంత్రుల నియామకాన్ని పార్లమెంట్ తిరస్కరించిన విషయం విదితమే. ఈ క్రమంలో అక్కడే ఉన్న అధికార పక్షమైన పిఎన్‌సి-పిపిఎం సభ్యులు ఎండిపి ఎంపిలతో ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో పలువురు సభ్యులు గాయపడడంతో వారిని చికిత్స నిమిత్తం తరలించారు. ఈ దృశ్యాలు వైరల్‌గా మారాయి.

అధ్యక్షుడు ముయిజు' చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్ వ్యతిరేక వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయన అండ చూసుకొని ఇటీవల కొందరు మంత్రులు భారత ప్రధానిపై హద్దులు మీరి వ్యాఖ్యలు చేయడంతో అక్కడ రాజకీయ వివాదం మొదలైంది. ఆతర్వాత సదరు మంత్రులను పదవుల నుంచి తప్పించారు. అధికార పక్ష వైఖరిని ప్రతిపక్ష ఎండిపి తప్పు పడుతోంది. న్యూఢిల్లీతో విరోధం మాలెకు ఏ మాత్రం క్షేమం కాదని చెబుతోంది.

# తైవాన్‌కు డ్రాగన్ వేధింపులు

**బీజింగ్, జనవరి 31:** ద్వీపదేశం తైవాన్‌ను వేధించేందుకు చైనా మరో ఎత్తుగడ వేసింది. ఆ దేశ పౌర వైమానిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చేందుకు ప్రయత్నించింది. ఇందుకోసం అత్యంత సున్నితమైన తైవాన్ జలసంధిలోని మీడియన్ లైన్‌కు సమీపంనుంచి తమ పౌర విమానాలు ఎగిరేలా ఏర్పాట్లు చేసింది. ఈ చర్యతో తైపీ వైమానిక రంగం, ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై ఒత్తిడి పెరిగిపోతుంది. చైనా పౌర విమానయానశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. వైమానిక మార్గంలో తమ విమానాలు తైవాన్ జలసంధి వద్ద మీడియన్ లైన్‌కు ఆరు నాటికల్ మైళ్లదూరంలో వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీంతో చైనా విమానాలు ఆ రేఖకు అత్యంత సమీపంలోకి వెళ్లేఅవకాశం లభించింది. వాస్తవానికి 2015లో ఆ రేఖకు ఆరు నాటికల్ మైళ్ల దూరంలో ప్రయాణించేలా ఇరు పక్షాలు ఒప్పందం చేసుకొన్నాయి. ఎం503 మార్గాన్ని అనుసంధానించేలా ఫుజియాన్ ప్రావి న్స్‌లోని ఫుజువా, షియామిన్‌నగరాలనుంచి మరో రెండు అనుబంధ మార్గాలనుకూడా ప్రారంభిస్తున్నట్లు బీజింగ్ తెలిపింది. ఈ నిర్ణయంతో తైవాన్‌లోని మట్సు, కిన్మెన్ ద్వీపాల మీదుగా ప్రయాణించే పౌరవిమానాలు ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొంటాయి. ఈ నిర్ణయంపై తాము తీవ్రంగా ఆందోళన చెందుతూ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తైపీ ప్రకటించింది. తైవాన్‌లో చైనా వ్యవహారాలను పర్యవేక్షించే మెయిన్ ల్యాండ్ అఫైర్స్ కౌన్సిల్ స్పందిస్తూ వైమానిక రంగం భద్రతను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమేనని పేర్కొంది.

# కేజ్రీవాల్‌కు ఇడి మళ్లీ సమన్లు

## రేపు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనంరేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి)మరోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి అధికారులు సమన్లలో కోరారు. ఇడి అధికారులు లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేయడం ఇది ఐదవసారి. ఇంతకు ముందు నాలుగుసార్లు సమన్లు దాఖలు చేసినా ఒక్కసారి కూడా ఆయన విచారణకు హాజరు కాలేదు. కేజ్రీవాల్‌కు నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన వరుసగా ఇడి సమన్లు జారీ చేయడం తెలిసిందే. నాలుగుసార్లు విచారణకు రాకపోవడంతో ఈసారి విచారణకు తప్పకుండా హాజరు రావాలని ఇడి అధికారులు కోరారు. ఈసారి విచారణకు కేజ్రీవాల్ రాకుంటే అరెస్టు వారంట్ జారీ చేసే వీలుందని ఢిల్లీలో వార్తలు వెలువడుతున్నాయి.

# ఇమ్రాన్ ఖాన్ ఇక జీవితాంతం జైల్లోనే!

## తోడుగా భార్య..ఎన్నికల్లో పోటీకీ అనర్హుడు



**ఇస్లామాబాద్, జనవరి 31:** పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ అధినేత, ఆ దేశ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌కు ప్రత్యేక న్యాయస్థానం బిగ్ షాక్ ఇచ్చింది. ఊహించినట్టే సంచలనం రేపిన సైఫర్ కేస్ ఆయనకు మెడకు చుట్టుకుంది. ఈ కేసులో ఆయనను దోషిగా తేల్చింది ప్రత్యేక న్యాయస్థానం. ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహ్మద్ ఖురేషీ ఇదే కేసులో దోషిగా తేలారు. వారిద్దరికీ 10 సంవత్సరాల కారాగార శిక్షను విధించింది. ఈ మేరకు ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి అబ్దుల్ హస్నత్ మహ్మద్ జుల్కర్ తుది తీర్పును వెలువడించారు. దీని నుంచి తేరుకోకముందే మరో బిగ్ షాక్ తగిలిందాయనకు. మరోకేసులో కూడా ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలారు. అత్యంత వివాదాస్పదమైన తోషాఖానా కేసులో దోషిగా గుర్తించింది న్యాయస్థానం. 14 సంవత్సరాల కఠిన కారాగార శిక్షను విధించింది. ఇదే కేసులో ఆయన తొలి భార్య బుష్రా బీబికి కూడా 14 సంవత్సరాల జైలు శిక్షను వర్తింపచేసింది. అక్కడితో ఆగలేదు న్యాయస్థానం. 10 సంవత్సరాల పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోకూడా ఏ రూపంలో అయినా ఇమ్రాన్ ఖాన్ పని చేయడానికి అనర్హుడని తేల్చింది. అలాగే 787 మిలియన్ల జరిమానాను విధించింది. దీన్ని బట్టి చూస్తే ఫిబ్రవరి 8వ తేదీన జరగబోయే పాకిస్థాన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన పోటీకి అనర్హుడని స్పష్టం చేసినట్లయింది. వెంటవెంటనే రెండు కీలక కేసుల్లో ఇమ్రాన్ ఖాన్ దోషిగా తేలడం సంచలనం రేపింది.

పాకిస్థాన్ రాజకీయాల్లో ప్రకంపనలను పుట్టించింది. ప్రస్తుతం ఆయన పిటిఐ తరపున సార్వత్రిక ఎన్నికలకు సిద్ధపడుతున్న పరిస్థితుల్లో రెండు కేసుల్లో కలిపి 24 సంవత్సరాల పాటు జైలు శిక్షను ఎదుర్కోవాల్సి రావడం కలకలం సృష్టించింది. తాజా తీర్పులపై పిటిఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్‌కు వెళ్తామని తెలిపింది. ఫిబ్రవరి 8వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇమ్రాన్ ఖాన్‌పై అక్రమ కేసులను బనాయించి, రాజకీయంగా లబ్ధి పొందాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు ఆరోపించింది.

# డిపాజిట్లు సేకరించవద్దని పేటిఎంకు ఆర్బీఐ ఆదేశాలు!





**ముంబయి, జనవరి 31:** పేటిఎం పేమెంట్స్ బ్యాంకును డిపాజిట్లు సేకరించడం చెల్లదని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి కస్టమర్ ఖాతానుంచి కూడా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఆదేశాలు జారీచేసారు. వాలెట్లు, ఫాస్టాగ్‌లు ఎలాంటిప్రీపెయిడ్ వ్యవస్థలనుంచి అయినా డిపాజిట్లు సేకరించడానికి వీలులేదని ఫిబ్రవరి 29వ తేదీనుంచి ఈ సేకరణను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీచేసింది. ఎలాంటి డిపాజిట్లుకానీ, క్రెడిట్ లావాదేవీలు కానీ, టాప్‌అప్‌లుకానీ పేటిఎంలోకి అనుమతించబోమని ఆర్బీఐ స్పష్టంచేసింది. అంతేకాకుండా వడ్డీ క్యాష్‌బ్యాక్‌లు, రీఫండ్లు మాత్రం అనుమతించింది. నిల్వలను విత్‌డ్రాచేసుకోవడం లేదా ఉన్న నిధులను వినియోగించుకోవడం అనేది కస్టమర్లపైనే ఆధారపడి ఉంటుందని, సేవింగ్ బ్యాంకు ఖాతాలు, కరెంటు ఖాతాలు, ప్రీపెయిడ్ వ్యవస్థలు, ఫాస్టాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డులు వంటి వాటిని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనసాగించవచ్చని వారి ఖాతాల్లో ఉన్న నిల్వలకు అనుగుణంగా లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ సూచించింది. 2022 మార్చినెలలో ఆర్బీఐ పేటిఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌ను కొత్తకస్టమర్లను చేర్చుకోవడం వెంటనే నిలిపివేయాలనిఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఆర్బీఐ ఆదేశాలతో ఇపుడు పేటిఎం కస్టమర్ల సంఖ్యకూడా భారీఎత్తున కుప్పకూలే అవకాశం ఉంది. వీరంతా మరో సమాంతర వ్యవస్థలను అన్వేషించుకుంటున్నారు. అంతేకాకుండా సంస్థ ఆర్థిక పరిపుష్టికి కూడా కుదుపులు తప్పవని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

## డ్రైయిన్లలోకి నేరుగా వదిలేస్తున్న ఆక్వా స్లడ్జ్

## బోడసకుర్రు వద్ద కుమ్మరి కాలువలోకి బురదను మళ్లిస్తున్న వైనం

**అల్లవరం, జనవరి 31 (ప్రభాతవార్త) :**



మన సాగు అంతా పంటకాలువులు, డ్రైయినేజిలపై ఆధారం. ఇంతటి కీలకమైన ఈ వ్యవస్థపై నిర్లక్ష్యపు నీడలతో రైతులకు కడగండ్లు మిగులుస్తున్నాయి. కొందరు ఆక్వారైతులు చేస్తున్న తప్పిదం ఎంతో మంది రైతుల పాలిట శాపంగా మారుతుంది. ఆక్వా రైతులు తమ చెరువులలోని బురద(స్లడ్జ్) ను బయటకు మోటార్ల సహాయంతో మళ్లిస్తుంటారు. నీటితోపాటు బురదను తోడేటప్పుడు ఆమొత్తాన్ని డ్రైయిన్లలోకి వదులుతుండటంతో ఆ బురధతో డ్రైయిన్లలో పూడిక పేరుకుపోయి వరదలు ముంపు వంటి సమయాల్లో రైతులు తమ వరిచేలలోని ముంపు నీరు మళ్లక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా తీర ప్రాంత మండలాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. అల్లవరం, ఉప్పలగుప్తం, కాట్రేనికోన, సఖినేటిపల్లి, మలికిపురం మండలాల్లో ఈ తరహా ఘటనలు కనిపిస్తున్నాయి. తాజాగా బోడసకుర్రు వద్ద కుమ్మరకాలువలోకి చెరువులలోని బురద(స్లడ్జ్) ను మళ్లిస్తున్నారు. ఈ పరిస్థితి గత రెండేళ్లుగా అధికంగా ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు. బురధ నీటిని ఇలా డ్రైయిన్ లోకి మళ్లించటంతో డ్రైయిన్ కాస్తా మెరకగా మారి ఈ డ్రైయిన్ ద్వారా ముంపు సమయాల్లో నీరు మళ్లె పరిస్థితి లేకుండా పోవటంతో తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ప్రధానంగా కొందరు ఆక్వా రైతులు చేస్తున్న ఈ తప్పిదంతో అందరికి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడింది. ఇప్పికైనా అధికారులు కల్పించుకుని ఇలా బురద (స్లడ్జ్) ను డ్రైయిన్ లలోకి మళ్లిస్తున్న ఘటనలపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవటంతోపాటు అవసరమైతే చెరువులకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఘనంగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ స్నాతకోత్సవం.

**విద్యార్థులు తమ ప్రతిభను తమ ప్రాంత సమాజాభివృద్ధికి దోహదం చేయాలని**

**- గవర్నర్ పిలుపు**

**--యూనివర్సిటీ ఛాన్సిలర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా సర్టిఫికేట్స్ ప్రదానం.**

**-సుదా కృష్ణమూర్తికి గౌరవ డాక్టరేట్**

**-సామాజిక రంగంలో పీహెచ్ డి చేసి బంగారు పతాకాన్ని కైవసం చేసుకున్న జక్కంపూడి విజయలక్ష్మి**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**

**జనవరి 31 (ప్రభాతవార్త):**

విద్యార్థులు తమ ప్రతిభను తమ ప్రాంత సమాజాభివృద్ధికి దోహదం చేయాలని విశ్వవిద్యాలయంలో మీరు పొందిన జ్ఞానం, మీరు ప్రపంచ పౌరులుగా మారడానికి సహాయం చేస్తుందని అదే సమయంలో మీ మూలాలను మరువరాదని, మీ ప్రాంతం అభివృద్ధికి స్థిరమైన నిర్ణయాలతో ముందడుగు వేయాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఛాన్సిలర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపు నిచ్చారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండల పరిధిలో ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 13,14,15 వ స్నాతకోత్సవం సందర్భంగా గౌరవ డాక్టరేట్ గ్రహీత సుధా మూర్తి, గోల్డ్ మెడల్ సాధించిన, పిహెచ్ డీ పూర్తి చేసిన విద్యార్థులకు గోల్డమెడల్ పిహెచ్ డీ , డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. పద్మరాజు, రిజిస్ట్రార్ జి. సుధాకర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అకడమిక్ సెనేట్, అధ్యాపకులు, బోధన బోధనేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ కళాశాలలు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రముఖులు అవార్డు గ్రహీతలు,అతిథులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






మిగతా 7 లో


# ఉత్తమ ప్రతిభకు పురష్కారం

**అల్లవరం, జనవరి 31 (ప్రభాతవార్త) :**

గ్రామ పంచాయతీ పాలనకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు బోడసకుర్రు గ్రామ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీనివాస్ కు అవార్డు దక్కింది. గణతంత్ర దినోత్సంలో బాగంగా జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారిని వి.కృష్ణకుమారి చేతులమీదుగా ఈ ప్రసంసా పత్రాన్ని అందుకున్నారు. అవార్డు అందుకున్న శ్రీనివాస్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి బొజ్జి రాజు తదితరులు ఉన్నారు.



# ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు ఘనస్వాగతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,**

**జనవరి 31 ప్రభాతవార్త**

నన్నయ్య స్నాతకోత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన గవర్నర్ కి స్వాగతం పలికిన కలక్టర్, ఎస్పీ, జేసీ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం 13, 14,15 స్నాతకోత్సవాలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రపదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి డైట్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ కే. మాధవీలత, ఇతర అధికారులు బుధవారం మధ్యాహ్నం గైట్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. తొలిసారి జిల్లా పర్యటనకు విచ్చేసిన గౌరవ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి పుష్ప గుచ్చాలు అందించిన స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీ లత, జిల్లా ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, వైస్ ఛాన్సెలర్ ప్రో. కే. పద్మరాజు, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి, ఇతర అధికారులు, గైట్ కళాశాల ప్రతినిదులు, తదితరులు ఘన స్వాగతం పలికిన వారిలో ఉ న్నారు. అనంతరం స్నాతకోత్సవంలో పాల్గొనడానికి గవర్నర్ రాజమహేంద్రవరం నగరంలోని నన్నయ్య యూనివర్సిటీ అతిధి గృహానికి చేరుకున్నారు.





# తెలుగుదేశం పార్టీకి అండ బీసీలే

**- ఐక్యతతో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలి**

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు**

**కొత్తపేట జనవరి 31 (ప్రభాత వార్త)**

తెలుగుదేశం పార్టీకి ఆది నుంచి అండగా ఉంటున్న బీసీలు వచ్చే ఎన్నికల్లో ఐక్యతతో పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో బుధవారం మండల బీసీ సెల్ అధ్యక్షులు కముజు వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి అండగా వుండేది బీసీలే అని అదే విధంగా బీసీలకు తెలుగుదేశం పార్టీ వెన్నంటి ఉంటుందని అన్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతలు సైతం బీసీ వర్గానికి చెందిన అచ్చెన్నాయుడుకి కట్టబెట్టి గౌరవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, చంద్రబాబుకి బీసీలపై ఉన్న అభిమానానికి ఇదే నిదర్శనమని గుర్తు చేసారు. జగన్ ప్రభుత్వంలో బీసీలపై దాడులు అధికంగా జరిగాయని, ప్రశ్నించిన బీసీలను సైతం అణగతొక్కిన పార్టీ వైసీపీ అని సత్యానందరావు ధ్వజమెత్తారు. బీసీల్లో అధికంగా ఉన్న శెట్టిబలిజలు 2019 ఎన్నికల్లో జగన్ కు అండగా నిలబడి గెలిపిస్తే వారికి అండగా ఉండడం అటుంచితే వారిపైనే దాడులు చేసిన ఘటనలు అనేకం జరిగాయన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి చైర్మెన్ పదవులు ఇచ్చి కనీసం కుర్చోవడానికి కుర్చీ కూడా ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేసారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందన్నారు. అన్నివర్గాలకు ఉ పయోగపడే విధంగా సూపర్ సిక్స్ పథకాలను తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిందని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వాడ్రేవుల వీరబాబు, రాష్ట్ర నూర్ భాషా కమిటీ కన్వీనర్ షేక్ శుభాన్, కేతా శ్రీనివాసరావు, యల్లమిల్లి జగన్మోహన్, కాసా విజయసాగర్, రెడ్డి రామకృష్ణ,, రెడ్డి తాతాజీ, మిద్దె ఆదినారాయణ, జక్కంశెట్టి చంటి, గుత్తుల పట్టాభి రామారావు, బొంతు రాంబాబు, మసకపల్లి త్రిమూర్తులు, వాసంశెట్టి దత్తుడు, దేవపాటి వెంకటేశ్వరరావు, బయ్యె రాంబాబు, వాసంశెట్టి సత్యనారాయణ, కముజు తాతాజీ, బొక్కా కుమార్, కడలి పార్ధసారధి, గుబ్బల సత్తిపండు, పార్టీ బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాలసీ కాజేద్దామనే దురుద్దేశంతో కటకటాలకు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 31 (ప్రభాతవార్త):**

తనంతట తాను చనిపోయినట్లుగా సమాజానికి ఇన్సూరెన్స్ కంపెనీ వారిని మోసం చేద్దామనే ఉ ద్దేశంతో పథకం ప్రకారం నలుగురు కలిసి చేసిన చిత్రీకరణను పోలీసులు ఛేదించి నలుగురిని కటకటాలకు పంపిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం పాతవీరంపాలెంలో జరిగింది. డీఎస్పీ కిషోర్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు అనపర్తి సి ఐ, రంగంపేట ఎస్సై రెండు టీములుగా విభజించి దర్యాప్తు చేయగా అసలు విషయం బయటపడిందని తెలిపారు. జనవరి 26వ తేదీన రంగంపేట మండలం పాతవీరంపాలెం కేత మల్ల గంగారావు పొలం ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫారం వద్ద గుర్తు తెలియని కాలిపోయి ఉన్నదని సదరు వ్యక్తి కేతమల్ల వెంకటేశ్వరరావు ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని కేసు నమోదు చేయడం జరిగిందని దీనిపై దర్యాప్తు చేయగా కేతమల్ల వెంకటేశ్వరరావు ఇన్సూరెన్స్ పాలసీ సాధారణ మరణం అయితే 20 లక్షల మాత్రమే వస్తుందని యాక్సిడెంట్లు పాలసీ అయితే 40 లక్షల రూపాయలు వస్తుందనే దురుద్దేశంతో తనకు తానుగా చనిపోయినట్లుగా చిత్రీకరించుకునేందుకు వందే శ్రీను, చీర చిన్ని, తలారి సుబ్బారావుతో కలిసి ఒక మగ శవాన్ని తీసుకుని వచ్చి కేతమల్ల గంగారావు పొలం వద్ద ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మగవాన్ని కి నిప్పు పెట్టి నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో వారి నలుగురిని రిమాండ్ కు పంపించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో జిల్లా ఎస్పీ జగదీష్ సకాలంలో కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.



# శిలాపలకాలకే పరిమితమైన పనిని వైసీపీ ప్రభుత్వంలో చేసి చూపించాం

**- రావులపాలెంలో డ్రైనేజి పనులు పరిశీలించిన**

**- ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి**

**రావులపాలెం, జనవరి 31 (ప్రభాతవార్త) :**

గత ప్రభుత్వంలో శిలాఫలకానికే పరిమితమైన పనిని జగనన్న ప్రభుత్వంలో పూర్తి చేసి చూపించామని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం లో డాన్ బోస్కో రోడ్డు, ఇందిరాకాలని మీదుగా వెళ్లే డ్రైనేజి గత కొన్నేళ్లుగా మురుగు పేరుకుపోయి అస్తవ్యస్తంగా మారి దుర్వాసనతో స్థానికులను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంకొంటున్న నేపథ్యంలో అధికారులు ఇటీవల డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభించారు. బుధవారం ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి డ్రైనేజి నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తిచేసి స్థానికులు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, తాడి నాగ మోహన రెడ్డి, కర్రి వీర్రెడ్డి, కర్రి నాగిరెడ్డి, కార్యదర్శి ఎల్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రంగస్వామిని కలిసిన ఎమ్మెల్యే గొల్లపల్లి..

**యానం జనవరి 31, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం మత్స్యకారులకు కొన్ని నెలలుగా ఓ ఎన్ జి సి సంస్థ ద్వారా అందవలసిన వేట నిషేదం ఇప్పటి వరకు చెల్లించకపోవడంపై మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే వేట నిషేదం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ముఖ్యమంత్రి రంగస్వామిని కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ పార్లమెంట్ ఎన్నికలకు ముందుగానే ఇవ్వడానికి ఓ ఎన్ జి సి సంస్థ అధికారులుతో ఇప్పటికే చర్చించడం జరిగిందని యానంలో ఉన్న మత్స్యకారులు ఎవరు అధైర్య పడవద్దు అన్నారు. త్వరలోనే లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయి అన్నారు.



# బాధ్యతగా విధులు నిర్వహించే వారికి ఎల్లవేళలా గుర్తింపు..

**అంబాజీపేట,జనవరి 31, ప్రభాతవార్త..**



ఉద్యోగ నిర్వహణలో భాగంగా ప్రజల కోసం బాధ్యత,అంకితభావంతో పనిచేసేవారికి ఎల్లవేళలా గుర్తింపు ఉంటుందని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మిలు అన్నారు అంబాజీపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుంటున్న సిహెచ్ వీరేశ్వరరావు, బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో కె. సత్యనారాయణ మూర్తిలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జడ్పిటిసిలు మాట్లాడుతూ ఆరోగ్య,వ్యక్తిగత కారణాలతో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందుతున్న వీరేశ్వరరావు సేవలు వెలకట్టలేనివన్నారు. అనంతరం వీరేశ్వరరావు, లలిత దంపతులను దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం విశాఖ జిల్లాకు బదిలీపై వెళుతున్న ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తిను పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల మండల సమాఖ్య అధ్యక్షుడు ముతాబత్తుల ప్రశాంత్, ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షురాలు, మాచవరం సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, జి.అగ్రహారం, పుల్లేటికుర్రు,గంగలకుర్రు సర్పంచులు దొంగ నాగేశ్వరరావు, జల్లి బాలరాజు, కాండ్రేగుల శ్రీనివాసరావు, ఎంపీటీసీ కుసుమ వెంకటేష్, ఎంఈఓ కె.వెంకటేశ్వరరావు, ఈఓపిఆర్డి బి.మమత, నాయకులు విత్తనాల శేఖర్ ఉందుర్తి నాగబాబు, మట్టపర్తి హరి, మట్టా వెంకటేశ్వరరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు వి. తాతాజీ,ఆర్.వై.చంటి,లక్ష్మీపతి తదితరులు



# యువశక్తికి సాంకేతిక నైపుణ్యాలే ఆధారం

**అమలాపురం,జనవరి31,ప్రభాతవార్త**

ఏ దేశం యొక్క ప్రగతి అయినా ఆ దేశంలోని,యువతరం యొక్క శక్తి సామర్థ్యాలు,సాంకేతిక నైపుణ్యాల మీద ఆధారపడి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎద్యుకేషన్ వైస్ చైర్మన్, క్యూఏసి డైరెక్టర్ ప్రొఫెసర్ కె రామ్మోహన రావు అన్నారు. స్థానిక ఎస్ కె బి ఆర్ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ వి కుమార్ శాస్త్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని 'రిఫామ్స్ ఇన్ హైయిర్ ఎద్యుకేషన్ - అన్ లెషింగ్ యూత్ ప్రొటన్షియల్ ఇన్ ఏపీ'అనే అంశంపై ప్రసంగించారు.నైపుణ్యాలు కలిగిన యువతరం కోసం ప్రపంచ దేశాలు నేడు ఎదురుచూస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయ్యర్ ఎద్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్యలో సంస్కరణలు యువత సామర్థ్యం ఆవిష్కరణ కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వాటిని ఉపయోగించు కుని ఆంధ్రప్రదేశ్లో డిగ్రీ,పీజీ చదివిన విద్యార్థులందరూ కూడా విద్య నభ్యసించిన వెంటనే ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందడానికి ఈకార్యక్రమాలన్నీతోడ్పడతాయని వివరించారు.జగనన్న విద్యా దీవెన,జగనన్న విదేశీ విద్య,వసతి దీవెన,నాలుగు సంవత్సరాల హానర్స్ డిగ్రీ,10 నెలల ఇంటర్న్ షిప్,స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్, స్టేట్ రీసెర్చ్ బోర్డ్ ప్రోగ్రామ్స్,ప్రాజెక్ట్ మానిటరింగ్,యూనిట్ ప్లేస్మెంట్స్ ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్స్ మొదలైన అనేక విషయాల మీద డిగ్రీ,పీజీ విద్యార్థులకు అవగాహన కలిగిస్తు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ ఎస్ వి కుమార్ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థికి విద్య ఒక్కటే అద్భుతమైన శక్తి అని,కాబట్టి విద్యార్థి దశలో అంకిత భావంతో,క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాల నధిరోహించ వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ సభ్యులు డి ఎస్ ఎన్ రాజు,పి.జి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కృష్ణ కిషోర్,చిట్టూరి పెదబాబు పాల్గొని ప్రసంగించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ కె రామ్మోహన్ రావు ని కళాశాల తరపున ఘనంగా సత్కరించారు.




# ర్యాలీ మ్యాజిక్ హౌస్ వద్ద ఉచిత వైద్య శిబిరం.

## -200 మందికి ఉచితవైద్య సేవలు మందులు పంపిణీ.

**ఆత్రేయపురం, జనవరి 31( ప్రభాత వార్త )**

ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో మ్యాజిక్ హౌస్ వద్ద బుధవారం అనూస్ స్వచ్ఛంద సంస్థ మరియు కొత్తపేట గౌతమీ నేత్రాలయం, హైదరాబాదుకు చెందిన శ్రీ శక్తి గ్రూపు అధినేత డివి మనోహర్ తన తండ్రి జ్ఞాపకార్ధం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మారుమూల గ్రామాల్లో పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ కే వీరబాబు, కంప్యూటర్ పై పరీక్షలు నిర్వహించారు. డి మనోహర్ సౌజన్యంతో కళ్ళజోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లాండ్ లో ఫిజియోథెరపీనిపుణులు డాక్టర్ చింతా మోహిత్, రవీంద్ర, చింతా శ్యామ్ కుమార్ తదితరులు సహకరించారు.



# మత్స్యకారుల ధర్మపోరాటయాత్ర

## ఓఎన్జిసి నష్టపరిహారంకై భారీఎత్తున ధర్నా

**యానం జనవరి 31, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం మత్స్యకారులకు ఒఎన్జసీ నష్టపరిహారం సొమ్మును బాధిత మత్స్యకారులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అధికసంఖ్యలో మత్స్యకారులు నిర్వహించిన మత్స్యకారుల ధర్మపోరాటయాత్ర విజయవంతమయ్యింది. స్థానిక పరిపాలన అధికారి కార్యాలయం వద్ద నిర్వహించిన ఆందోళనకు నియోజకవర్గ పరిధిలోని వివిధ తీరగ్రామాల మత్స్యకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురునేతలు మాట్లాడుతూ గోదావరిలో ఓఎన్జసి సంస్థ వేస్తున్న రెండవగ్యాస్పైప్పులైను వల్ల వేటనష్టపోతున్న మత్స్యకారులుకు ఆ సంస్థ పరిహారం మంజూరు చేసిందని ఆవిధంగా ఆ మొత్తం ప్రభుత్వ ఖాతాలో జమచేశారన్నారు. అయితే గత 24 నెలలనుంచి ఆ సొమ్మును లబ్దిదారులకు ఇవ్వడం లేదని అయితే పక్కనేఉన్న ఆంధ్రామత్స్యకారులకు ఆ ప్రభుత్వం ఇప్పటికే 4 విడతలుగా సొమ్ము లబ్దిదారులకు పంపిణీ చేసిందన్నారు. 5 వ విడత సైతం మరోకొద్దిరోజుల్లో ఇవ్వ నుందన్నారు. అయితే యానాం నియోజకవర్గ మత్స్యకారులుకు మాత్రం పరిహారం సొమ్ము ఇవ్వకుండా జాప్యం చేయడం అన్యాయమన్నారు. బిసిరాష్ట్ర నేత మల్లాడి సత్తిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందన్నారు. మత్స్యకార నాయకుడు మల్లాడి భైరవస్వామి మాట్లాడుతూ పరిహారం పంపిణీ చేయకపోతే పుదుచ్చేరి అసెంబ్లీ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంతకుముందు పట్టణ పరిధిలో పలు వీధుల్లో భారీఎత్తున ర్యాలీని నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అరదాడి పోషియ్య, లంకే జాన్, మల్లాడి రవి, కర్రి పేరియ్య, గుత్తుల రామారావు,లంకె లోవరాజు, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, పండు సిద్దారకుమార్, దుగ్గదుర్తి అనిత, గోపీసురేష్, కాకి నాగేశ్వరరావు, నక్కల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.




# 3న టీడీపీ మాల సాధికార సమావేశం

**అమలాపురం,జనవరి31,ప్రభాతవార్త.**

జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని దళితులకు రక్షణ కరువైందని,27 దళిత సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి దళితులకు విద్య,ఉపాధి అవకాశాలకు మంగళం పాడిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాల సాధికార అధికార ప్రతినిధి సరిపెల్ల రాజేష్ (మహాసేన రాజేష్ )అన్నారు. బుధవారం అమలాపురం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ మాధుర్ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పొద్దోకు నారాయణరావు అధ్యక్షతన పి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి మూడో తేదీన కాకినాడ అంబేద్కర్ భవన్లో జరుగు ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా తెలుగుదేశం పార్టీ మాల సాధికార సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. శాంతి,సామరస్యాలకు నిలయమైన కోనసీమ ప్రాంతానికి అంబేద్కర్ పేరు పెట్టడంలో రాజకీయ ప్రయోజనాలు ఆశించిన అధికార పార్టీ నాయకులు అంబేద్కర్ పేరుతో ఇరు వర్గాల మధ్య మంటరాజేసి అమాయకుల పై అక్రమ కేసులు బనయించార న్నారు.అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన జగన్ ప్రభుత్వం అంబేద్కర్ పేరు,విగ్రహాలను దళితులకు ఎరగా చూపించి దళితుల ఓట్లతో మళ్లీ అధికారం లోకి రావాలని చూస్తున్నా రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల అప్పారావు,చిల్లా పురుషోత్తం, నాగాబత్తుల శ్రీనివాసరావు,చిన్నం బాల విజయరావు,బడుగు భాస్కర్ జోగేష్,మోత వెంకటేశ్వర రావు,పులపర్తి వెంకన్న బాబు, బత్తుల సాయి,పోతుల సుభాష్ చంద్రబోస్,పోతుల నాగరాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు,వస్కా శ్యామ్,బొండాడ నాగమణి,పంబల నాగేంద్ర,మోర్త సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ స్నాతకోత్సవం.




ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్శిటీ, భవిష్యత్తులోకి అడుగు పెట్టడానికి, మీకు సంపూర్ణమైన విద్యను అందించిందని నాకు నమ్మకం ఉందన్నారు. ఈ రోజు ఉత్తీర్ణత సాధించిన కొత్త గ్రాడ్యుయేట్లందరికీ అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. పట్టుదల కృషి కారణంగా మీరు ఈ ముఖ్యమైన మైలురాయిని సాధించారన్నారు.విద్య అనేది ఒక కుండను నింపడం కాని దాని యొక్క ఫలితాలను సమాజ శ్రేయస్సుకు సమర్థవంతంగా వినియోగించడంలో చూపే చతురత అని అన్నారు.మీరు సంపాదించిన జ్ఞానం సంకుచిత, మతపరమైన ఆలోచనలకు దారితీయకూడదన్నారు. జీవితంపై విస్తృత సానుభూతితో కూడిన అవగాహనకు దారితీయాలని, విశ్వవిద్యాలయంలో మీరు పొందిన జ్ఞానం, మీరు ప్రపంచ పౌరులుగా మారడానికి సహాయం చేస్తుందన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి తెలుగు సాహిత్యంలో గొప్ప శాస్త్రీయ కవి నన్నయ పేరు పెట్టబడిందని, అతని కవితా దృష్టి అసమానమైనదని, స్వేచ్ఛానువాదం, మానవ సంస్కృతి అభివృద్ధిలో ఒక గొప్ప యుగంగా పేర్కొన్నారు. గొప్ప ఇతిహాసమైన మహాభారతాన్ని అనువదించే ప్రయత్నంలో, కవి ధర్మం వైపు మానవీయ విలువల యొక్క గొప్ప పరివర్తనను దృశ్యమానం చేసిన మహోన్నత వ్యక్తిగా గవర్నరు పేర్కొన్నారు. డిగ్రీలు పూర్తి చేసిన యువ గ్రాడ్యుయేట్‌లుగా, ఈ దేశం యొక్క ప్రతిష్టాత్మకమైన ఆదర్శాలను, మన రాజ్యాంగాన్ని,మన ప్రాచీన వారసత్వం యొక్క సార్వత్రిక విలువలను సమర్థించడం మీ కర్తవ్యమని స్పష్టం చేసారు. సత్యమే విజయం సాధిస్తుందని మీ అందరు గుర్తెరిగి భాద్యతో కూడీన పౌరులుగా అడుగు వేయాలని కోరారు. భారత దేశ సంస్కృతిలో మమేకమైన ఆధ్యాత్మిక విద్యలో మార్గదర్శకత్వం కోసం ప్రపంచం మొత్తం మన వైపు చూసి విశ్వ గురువు గా ఒక ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతోందన్నారు. యూనివర్సిటీ నుంచి డిగ్రీలు పొందిన ప్రతి విద్యార్థి క్రమ శిక్షణ కలిగి భాద్యతాయుతమైన పౌరులుగా సమాజాభివృద్ధి కృషిచేయాలని పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానం 2020 లక్ష్యంగా రానున్న 15 సంవత్సరాల్లో ఉన్నత విద్యలో భాగస్వామ్య రేటును రెట్టింపు చేయాలని దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. అందుకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నైపుణ్యాభివృద్ధితో కూడిన విద్యావిదానాన్ని అమలు చేస్తున్నామన్నారు. నేడు ప్రపంచం వాతావరణ మార్పుల పెను ముప్పును ఎదుర్కొంటోందని, పర్యావరణ కాలుష్యం గ్లోబల్ వార్మింగ్, అనూహ్య వాతావరణ మార్పులకు దారి తీస్తోందని , ఇది జీవులకు మనుగడకే హానికరంగా మారుతోందన్నారు. “ప్రతి మనిషి అవసరాలను తీర్చడానికి భూమి తగినంతగా అందిస్తుందన , కానీ ప్రతి మనిషి యొక్క దురాశతో మరింతగా ప్రయత్నించడం జరుగుతోందన్నారు. సామరస్యపూర్వక జీవనానికి దారితీసే అంతరాయం కలిగించే సాంకేతికతలను మనం దృష్టిలో పెట్టుకొని వాటిని అదిగమించే దిశగా కృషిచేయాలన్నారు. 2047 నాటికి, బ్రిటీష్ వలసవాదం నుండి మన స్వాతంత్ర్యం యొక్క శతాబ్ది వేడుకలను జరుపుకుంటామన్నారు. ఇప్పటి నుండి దేశానికి స్వాతంత్ర్య శతాబ్ది సంవత్సరానికి దారితీసే కాలాన్ని మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమృత్ కాల్ అని పేర్కొన్నారు. అప్పటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని మన దేశం ఎదురుచూస్తోందని, యువ విద్యార్థులుగా, విక్షిత్ భారత్ఏ2047 యొక్క విజన్‌ను సాకారం చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. మన దేశం అన్ని రంగాలలో సమానమైన మరియు న్యాయమైన సమాజంగా అభివృద్ధి చెందేలా చూడటం మీ లక్ష్యం. సమ్మిళిత అభివృద్ధి మన మార్గదర్శక తత్వశాస్త్రంగా ఉండాలనే డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలన్నారు. మన దృక్పథం ఎల్లప్పుడూ మన ప్రాచీన దృష్టికి అనుగుణంగా ఉండాలని “ఆనో భద్ర క్రతవోయంతు విశ్వతః” అన్ని వర్గాల నుండి జ్ఞానం రావాలని, అందువల్ల, మన నాగరికత యొక్క ప్రత్యేకతను గ్రహించి ఆమేరకు కృషి చేయాలని యువ గ్రాడ్యుయేట్‌లకు పిలుపునిస్తున్నాను. ఈ యూనివర్సిటీ రానున్న రోజుల్లో మన దేశంలోని ప్రధాన సంస్థలలో ఒకటిగా ఎదగాలని కోరుకుంటున్నట్లు గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులందరికీ, బంగారు పతకాలు, మెరిట్ సర్టిఫికేట్‌లు గెలుచుకున్న విద్యార్థులందరికీ నేను మరోసారి అభినందనలు తెలియజేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోసం ఆకాంక్షను వ్యక్తం చేసారు.

# గోడి గురుకుల ఇంటర్ విద్యార్థి అదృశ్యం

**అల్లవరం, జనవరి 31 (ప్రభాతవార్త) :**



అల్లవరం మండలం గోడి గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ రెండోవ సంవత్సరం విద్యార్థి కోరుకొండ యశ్వంత్ కుమార్ మంగళవారం హాస్టల్ నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్ అల్లవరం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పి గన్నవరం మండలం పోలవరం గ్రామానికి చెందిన యశ్వంత్ కుమార్ అద్రృశ్యంపై కారణాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై అల్లవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


**నగరపాలక సంస్థ, కాకినాడ**

**వేలం నోటీసు**

ఆర్.ఓ.సి.నెం.413/15/ఏ1 తేది.29-01-2024.

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 5 మునిసిపల్ మార్కెట్లు మరియు రోడ్డు మార్జిన్లలో (గాంధీనగర్ మార్కెట్ నందు రైతుబజారు ఏర్పాటు చేసిన భాగము మినహా) 2024-25 సంవత్సరమునకు ఫీజులు (ఆసీలు) వసూలు చేసుకొనేహక్కునకు ది.14-02-2024 ఉదయం గం. 11-00 లకు నగరపాలక సంస్థ కార్యాలయములో కమీషనరు గారు కాని వారిచే అనుమతి పొందిన మరియే ఇతర అధికారివారిచే గాని బహిరంగవేలం నిర్వహించబడును.

వేలం ది.06-03-2018వ తేదీ గల గెజిట్ నోటిఫికేషన్ నెం. 30/2018లోని షరతుల ప్రకారము జరుపబడును. సదరు వేలములో పాల్గొనదలచిన వారు నోటిఫికేషన్ నందలి అన్ని వివరములు నగరపాలక సంస్థ కార్యాలయము పనిచేయు దినములలో రెవెన్యూ విభాగము నందు ఎ1 గుమాస్తా వారి నుండి తెలుసుకొనవచ్చును.

| వ. నెం | పాట వివరములు | ప్రధమ ధరావత్తు | ఒక సం॥కాలమున్నకు బ్యాంకు గ్యారంటీ |
|---|---|---|---|
| 1. | 5 మునిసిపల్ మార్కెట్లు (గాంధీనగర్ మార్కెట్ నందు రైతు బజారు ఏర్పాటు చేసిన భాగము మినహా మిగిలినప్రాంతము) మరియు అన్ని రోడ్డు మార్జిన్లలో ఫీజులువసూలు చేసుకొను హక్కు | రూ. 1,50,000/- | రూ. 6,00,000/- |
| 2. | కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో గల మేకలు మరియు గొర్రెల కబేళ ఫీజులు వసూళ్ళు చేసుకొనే హక్కునకు | రూ.30,000/- | రూ. 75,000 |
| 3. | కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 5 ప్రదేశాలలో చెట్ల ఫలసాయము అనుభవించు హక్కునకు | రూ.1,500/- | |

1. పాటదారులు ప్రధమ ధరావత్తు మరియు బ్యాంకు గ్యారంటీని మరియు రూ.1,00,00,000/-లు కోటి రూపాయలు విలువ గల అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లు ఫిబ్రవరి 2024 నెలలో తీసుకున్న ఇ.సి.తో సహా డిపాజిట్ చేయవలెను.
2. మార్కెట్ ఆశీలు పాట ఖాయపర్చబడిన తదుపరి పాటదారుడు 3 నెలల కిస్తీ డిపాజిట్టుతో పాటుగా జి.ఎస్.టి.మరియు రిజిస్ట్రేషన్ చార్జీలను నగరపాలక సంస్థ ట్రెజరీ నందు చెల్లించిన తదుపరి మిగిలిన 9 నెలలకు నెలసరి కిస్తీ మొత్తమునకు గాను 9 పోస్ట్ డేటెడ్ చెక్కులు కూడా నగరపాలక సంస్థ వారికి సమర్పించిన తదుపరి మాత్రమే ఫీజులు వసూలు చేసుకొనుటకు అనుమతించబడును.
3. నగరపరిధిలో గల చెట్ల ఫలసాయము వేలము హక్కు పొందిన వారు చెల్లించిన ప్రధమ ధరావత్తు సొమ్ము పోను మిగిలిన పాట సొమ్ము మొత్తమును చెల్లించిన తరువాత మాత్రమే ఉత్తర్వులు జారీచేయబడును.
4. పాట మొత్తముపై అమలు నందు ఉన్న రేటుపై జి.ఎస్.టి. తప్పనిసరిగా చెల్లించవలయును.

కమీషనర్
నగరపాలక సంస్థ, కాకినాడ


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# సెక్షన్ 30 మరో నెల పొడిగింపు

## డీఎస్పీ అంబికా ప్రసాద్

**అమలాపురం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త.**



అమలాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు పిబ్రవరి 29 2024 వరకు పొడిగించినట్లు అమలాపురం డిఎస్పీ అంబికా ప్రసాద్ తెలిపారు. అమలాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో అమలాపురం టౌన్, అమలాపురం తాలూకా, అల్లవరం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, ఐ. పోలవరం, కాట్రేనికోన పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలకు ఇది వర్తిస్తుందన్నారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీలు లేదన్నారు. అటువంటివి జరపడానికి అమలాపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ( డీఎస్పీ ) వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుందన్నారు..

# తొంబై శాతం పనులు పూర్తి చేశాం.

**సీతానగరం జనవరి 31 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన సీతానగరం గ్రామానికి చెందిన శ్రీ చతుష్పాద సీతారామస్వామి ఆలయం పునర్నిర్మాణం పనులు తొంభై శాతం పనులు పూర్తి చేశామని డి ఈ జి శ్రీనివాస్ తెలిపారు. ఆలయ పనులను పరిశీలించిన డి ఈ మాట్లాడుతూ మండలంలో సీతానగరం, కాటవరం గ్రామాల్లో ఆలయ పనులు జరుగుతున్నాయని అన్నారు. సీతారామస్వామి ఆలయ పనులకు 60లక్షల రూపాయలు మంజూరు కాగా 40 లక్షలు దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులు 20లక్షలు మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ తో పనులు జరుగుతున్నాయని 90శాతం పనులు పూర్తి చేశామని స్థానిక శాసనసభ్యుల సహకారంతో నిధులు కేటాయించడం జరిగిందని, ఆలయ కమిటీ, శాసనసభ్యులతో చర్చించిన అనంతరం ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అన్నారు. ఆలయం పూర్తిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో పునర్నిర్మాణం జరుగుతున్నదని ఏవిధమైన అనుమానాలకు తావు లేదని ఎవరికైనా సందేహాలు ఉంటే ఈఓ శివ ని అడిగి తెలుసుకోవచ్చు నని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అర్చకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైధిక విధులు నిర్వహిస్తూ క్రీడల్లో పాల్గొనడం అభినందనీయం..

## హెచ్ఎం సాయిరామ్..

## అంబాజీపేటలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ క్రికెట్ టోర్నమెంట్..

**అంబాజీపేట,జనవరి 31, ప్రభాతవార్త..**

వైధిక విధులు నిర్వహించే బ్రాహ్మణులు,పురోహితులు, అర్చకులు క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమని అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టూ ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరామ్ అన్నారు. అంబాజీపేట జడ్పీ హైస్కూల్లో రాష్ట్రస్థాయి పురోహితుల క్రికెట్ టోర్నమెంట్ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వాహకులు కర్రా బాబి,ఉప ద్రష్ట విజయ్,మహేంద్ర గండికోట సాయి,పోచినపెద్ది అక్షయ్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 జిల్లాల నుండి 18, తెలంగాణలోని ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి రెండు టీంలు వెరసి 20 క్రికెట్ టీంలు పాల్గొన్నాయన్నారు.గత వారం రోజులుగా ముక్తేశ్వరం హైస్కూల్ క్రీడా ప్రాంగణం, అమలాపురం కిమ్స్ హాస్పిటల్ క్రీడా ప్రాంగణంతో పాటు అంబాజీపేటలో బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీలతో లీగ్ మ్యాచ్ లు ముగిశాయన్నారు.క్వార్టర్ ఫైనల్స్ కు మోపిదేవి, ఖమ్మం, కాకినాడ,అన్నవరం, విజయవాడ,కొవ్వూరు, హుంకుంపేట,నూజివీడు జట్లు అర్హత సాధించాయన్నారు. నిత్యం దైవ కార్యాలు, అర్చనలు, పూజలు, వివాహాలు, యజ్ఞ,యాగాలు వంటి వైధిక విధులు నిర్వహిస్తూ అలుపెరగని జీవితంలో ఆటవిడుపు, మానసిక ఉల్లాసం కోసం గత 18 ఏళ్లుగా ఏడాదిలో పది రోజులు పాటు బ్రాహ్మణ వర్గీయులను ప్రోత్సహించేందుకే క్రీడా పోటీలునిర్వహించు కుంటున్నామన్నారు.ప్రభుత్వ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పోటీలు జరుగుతున్నాయని తెలిపారు.స్థానిక క్రీడా మైదానంలో గురు,శుక్రవారాల్లో క్వార్టర్ ఫైనల్,సెమీఫైనల్ మ్యాచ్లతో పాటు ఫైనల్ మ్యాచ్ను ముగిస్తామని నిర్వాహకులు తెలిపారు. విన్నర్ కు రూ.50 వేలు,రన్నర్ కు రూ.30 వేలు,సెమీఫైనల్స్ లో పాల్గొన్న అన్ని జట్లకు రూ.10 వేలు, బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్ బహుమతులు ఇవ్వనున్నామన్నారు.హెచ్ఎం సాయిరాం మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు.అంతకుముందు క్రికెట్ టోర్నీ ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సుసర్ల ఫణి, కొడమర్తి అరుణ, కంచినాధం కృష్ణ ఫణి శర్మ, కొత్తూరి పండు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి ఎంపికైన వారు వీరే

**పిఠాపురం, జనవరి 31, ప్రభాతవార్త :**



రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో ఎంపికైన జిల్లా జట్టును రగ్బీ అసోసియేషన్ సభ్యులు ప్రకటించారు. బుధవారం పిఠాపురంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి రగ్బీ పోటీలను జరిపించారు. నిర్వహణ కమిటీ సభ్యులు, కోచ్ పి.లక్ష్మణరావు మాట్లాడుతూ రగ్బీ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 85 మంది బాలబాలికలు పాల్గొనగా 12 మంది బాలుర్లు 12 మంది బాలికలు మొత్తం 24 మంది జిల్లా నుండి ఎంపికయ్యారన్నారు. ఫిబ్రవరి 2 నుండి 4 వరకు విశాఖపట్నం జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి ప్రాతినిథ్యం వహిస్తారన్నారు. పోటీల నిర్వహణలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడి శెట్టి నాగేంద్ర కుమార్, టెక్నికల్ కమిటీ చైర్మన్ కే. నాగలింగేశ్వరరావు, కె.పద్మనాభం, బి.వంశీ, నవీన్, సతీష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్కూలు గేమ్స్ మాజీ కార్యదర్శి వై. తాతబ్బాయి, పీడీలు శేషు కుమారి, సునీల్ దేశాయ్, సతీష్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్డంగి పి.హెచ్.సిని సబ్ కలెక్టర్ తనిఖీలి

**రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త**

అల్లూరిజిల్లా, రాజవొమ్మంగి మండలం, జడ్డంగి పి.హెచ్.సిని బుధవారం రంపచోడవరం సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబ్ గదిని చూసి, రికార్డులను పరిశీలించి, వ్యాధి నిర్ధారణ నమోదు రికార్డులను చూసారు. రోగుల వార్డ్, మందులు నిల్వ చేసే గదిని పరిశీలించారు. గాయాలతో వచ్చే వారికి వినియోగించే గది శుభ్రంగా ఉంచాలన్నారు. వైద్య పరీక్షలకు వస్తువులు కావాలని డా.నాగార్జున సబ్ కలెక్టర్ కు తెలిపారు..మందుల నిల్వ వివరాలను తెలుసుకొన్నారు. రోగులు ఒపి వద్ద నిలబడకుండా కుర్చీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వై.వి.సుబ్రమణ్యాచారి, డా .నాగార్జున, విఆర్వో సీతారపు నానాజీ, వైద్య సిబ్బంది లక్ష్మణరావు, దుర్గ, భవాని, రాజబాబు, శ్రీను, రమణమ్మ, పాల్గొన్నారు..



# ఆనందోత్సాహాల నడుమ అంకంపాలెంలో ఆసరా కార్యక్రమం.

## - ముఖ్య అతిథులుగా అమలాపురం ఎంపీ చింతా అనురాధ, ప్రభుత్వ విప్ చి ర్ల జగ్గిరెడ్డి.

**ఆత్రేయపురం, జనవరి 31(ప్రభాతవార్త )**

ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో బుధవారం ఆడపడుచుల ఆనందోత్సాహాల నడుమ నిర్వహించిన ఆసరా కార్యక్రమంలో అమలాపురం ఎంపీ చింతా అనురాధ, రాష్ట్ర ప్రభుత్వ విప్ కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, వైఎస్సార్సీపీ నేత మమ్మీ రఘురాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఉద్దేశించి ఎంపీ అనురాధ మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో 6,333 గ్రూపులలో గల63 వేల 333 మంది డ్వాక్రా మహిళలకు రుణమాఫీ కార్యక్రమం ద్వారా219 కోట్ల 60 లక్షలు రూపాయలు లబ్ధిదారులకు అందించటం విశేషం అన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు. ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 17 వేల ఆడపడుచులకు ఇళ్ల స్థలాలు అందించి, ఇచ్చిన హామీలు నూరు శాతం అమలు చేసి అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రత్యక్షంగా ప్రజల ఖాతాలలోకి నగదువేసి ప్రజలను ఆర్థికంగా పైకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆత్రేయపురం ఎంపీపీ కుండఅన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, సాక ప్రసన్నకుమార్, ఎంపీడీవో నాతి బుజ్జి, వైయస్ఆర్సీపీ నాయకులు గారపాటి గంగారాం చౌదరి, కర్రి నాగిరెడ్డి, పట్టాభి, శ్రీనివాస్, కనుమూరి శ్రీను రాజు, కప్పల శ్రీధర్, ఈవో ఆర్ డి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో మహిళలు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



# ఈవీఎంలపై అవగాహన సదస్సు

**దేవరపల్లి జనవరి 31 (ప్రభాతవార్త)::**

త్వరలో జరగనున్న అసెంబ్లీ జనరల్ ఎన్నికలలో ఈవీఎంల వినియోగం పై దేవరపల్లి సచివాలయం1వద్ద తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల ఓటు ఎలా వేయాలి ఈ వి యం ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ బివి మణికంఠ, కంప్యూటర్ ఆపరేటర్ బిఎంఎస్ కుమార్ ,వీఆర్వో సంతోష్ పాల్గొన్నారు.



# బాడీ బిల్డర్ అబ్బులను అభినందించిన ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం, జనవరి 31, (ప్రభాతవార్త) :**

ఇటీవల అమలాపురంలో జరిగిన జిల్లా జోనల్ బాడీ బిల్డింగ్ పోటీల్లో నియోజక వర్గానికి చెందిన టి. అబ్బులు గోల్డ్ మెడల్ సాధించారు. గోపాలపురంలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అబ్బులను అభినందిస్తూ సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తూ గ్రామ ప్రాంతాల నుండి జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు ఎంతగానో కృషి చేస్తుందని ఆయన అన్నారు అదేవిధంగా అబ్బులు ఎంతోమందిని క్రీడలను తయారు చేస్తూ వారు కూడా వివిధ క్రీడల్లో గెలుపొందటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొల్లి శ్యామ్ సన్, నేకూరి రాజేష్, జిల్లా ఎంఈఎఫ్ ప్రధాన కార్యదర్శి కూడేలి సురేష్, ఏం బాబురావు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏలూరులో జరిగే సిద్ధం సభను విజయవంతం చేయండి

**రౌతులపూడి, జనవరి 31( ప్రభాతవార్త ):**

ఏలూరులో ఫిబ్రవరి 3న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వరుపుల సుబ్బారావు కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వెంకటరమణ రైస్ మిల్లు ఆవరణ యందు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలకు సిద్ధం కావాలని సీఎం సమాయత్తం చేస్తున్నారన్నారు. ఈ సభకు భారీ ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. పదవి పొందే కార్యకర్త కంటే, ఓటు వేసే కార్యకర్తను గుర్తించుకోవాలని వాసిరెడ్డి కృష్ణ సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.




# సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించాలి

## -టిడిపి అద్యక్షులు పోతుల మోహనరావు

**గండేపల్లి జనవరి 31 (ప్రభాతవార్త):**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాల మేరకు గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు కార్యక్రమం గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో పరిణయ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కమిటీ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులతో తెలుగుదేశం పార్టీ ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నామని మన టిడిపి అప్ ద్వారా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండడానికి, బాబు షూటి భవిష్యత్ గ్యారెంటీ, దొంగ ఓట్ల అరికట్టడం, కుటుంబ సాధికారిక కమిటీలు పూర్తి5 చేయడం వంటి వాటిపై శిక్షణ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కోర్పు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కోర్పు లచ్చయ్య దొర, క్లస్టర్ ఇంచార్జిలు బొల్లం రెడ్డి రామకృష్ణ, అడబాల భాస్కరరావు, పాలకుర్తి ఆదినారాయణ, యర్రం శెట్టి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.



# జగ్గయ్య చెరువు ఆక్రమణలు ఆపాలి

## - పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ డిమాండ్

**పిఠాపురం, జనవరి 31, ప్రభాతవార్త :**

స్థానిక జగ్గయ్య చెరువులో భూ ఆక్రమణలు జరగకుండా చూడాలని పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ డిమాండ్ చేశారు. తొలుత ఆయన బుధవారం పిఠాపురం పట్టణం 22వ వార్డుకు చెందినా కాదా రాజు మిత్రబృందం యానాదుల కాలనీ, జగ్గయ్య చెరువు కాలనీల నుండి సుమారుగా 60 మంది తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలు మెచ్చి చేరుతున్నామని తెలిపారు. వీరందరికీ మాజీ ఎమ్మెల్యే వర్మ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదగయ సెంటర్ వద్ద గల ఆటో యూనియన్ సభ్యులు, రాజు మిత్రబృందం పార్టీ కార్యక్రమాలు మెచ్చి అదే విధంగా స్థానిక నాయకుడు ఉంటే అందుబాటులో ఉంటారనే ఉద్దేశ్యంతో చేరడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్స్ కు చాలా సమస్యలు ఉన్నాయని, వైసీపీ ప్రభుత్వం 10 వేలు వేస్తూ అధిక మొత్తంలో కేసులు పెట్టి ఇతరేతర కారణాలతో ఆటో డ్రైవర్స్ నుండి భారీగా పన్నుల రూపంలో సొమ్ములు వసూలు చేయడానికి యూనియన్ పరంగా ఎదురుకుంటున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆటో యూనియన్ అందరిపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఆటోలు సబ్సిడీ పై కలిపించడం, ట్రాఫిక్ సిబ్బంది నుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడడం, సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా ఆటో డ్రైవర్స్ వలన ప్రజలలో చైతన్యం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఆటో లో ప్యాసింజెర్ లు రోజుకు వందలో ప్రయాణిస్తారని తెలిపారు. అనంతరం పిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో జగ్గయ్య చెరువు ఆక్రమణలపై మీడియాతో వర్మ మాట్లాడారు. పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువులో మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వ స్థలంను అధికార పార్టీ కౌన్సిలర్ లు కబ్జా చేసేందుకు పన్నాగాలు చేస్తున్నారన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరామని, సుమారుగా 600 సైటులు అన్యాక్రాంతం అయ్యాయని , ఇది గతంలో పిఠాపురంలో ఎమ్మార్వో గా పనిచేసిన ఆయన మరణించిన తర్వాత బ్రతికున్న సమయంలో విధులలో భాగంగా ఎమ్మార్వో పేరుపై ధ్రువీకరించినట్లు పట్టాలు, స్టాంపులు వేసి వైసీపీ నాయకులు అమ్ముకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఇటివల మున్సిపాల్ కౌన్సిలర్ లు జగ్గయ్య చెరువులో నేలను చదును చేసి ప్రభుత్వ భూమి కూడా అన్యాక్రాంతం చేస్తున్నారన్నారు. జగ్గయ్య చెరువు మొత్తం వ్యవహారంపై విచారణ చేసి ప్రభుత్వ స్థలాలు గుర్తించవలసిందిగా కోరుతున్నామన్నారు . అధికారులు గుర్తించిన స్థలాలు నిరుపేదలకు ఇప్పించాలని, అక్రమంగా కబ్జా చేసిన స్థలాలను గుర్తించి వారిపై రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. పిఠాపురం మున్సిపాల్ అధికారులు, రెవిన్యూ అధికారులు వైసీపీ ఎమ్మెల్యే , ఎంపి గీత ల ఒత్తిడి మేరకు ఇవేమీ బయటకు పొక్కకుండా సుమారుగా రూ.100 కోట్లు స్కాం జరుగుతుందని, దీనిపై దర్యాప్తు చేయాలని పిఠాపురం తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డం భాస్కర రావు, పిల్లి చిన్న, కొండేపూడి సూర్యప్రకాష్, మొల్లి మరిడి రాజు, కౌన్సిలర్ అయితే రాంబాబు, అల్లవరపు నగేష్, కోరుప్రోలు శ్రీను, నల్లా శ్రీను, అద్దూరి శ్రీను, నుతాటి ప్రకాష్, రాయవరపు తిరుమలరావు, వాసంశెట్టి సూరిబాబు, బొబ్బిలి సుబ్రహ్మణ్యం, బోడపాటి అనురాధ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వర్తించాలి..

## నియోజకవర్గ పరిశీలకులు షేక్ సుభాన్..

**అంబాజీపేట,జనవరి 31, ప్రభాతవార్త..**

బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంతో పాటు,ఓటర్ వెరిఫికేషన్ ను సక్రమంగా నిర్వర్తించాలని పి.గన్నవరం నియోజవర్గ పరిశీలకులు షేక్ సుభాన్ సూచించారు. మండలంలోని పుల్లేటికుర్రు క్లస్టర్-9 పరిధిలో క్లస్టర్ ఇంచార్జి దాసరి వీర వెంకట సత్యనారాయణ స్వగృహం వద్ద బూత్ కన్వీనర్లు, కుటుంబ సాధికార సారథులు (కెఎస్ఎస్)లకు శిక్షణా తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాన్ మాట్లాడుతూ ఓటర్ నమోదులో ఎన్నో లోపాలున్నాయని,ఓకే ఇంటి నెంబర్తో దొంగ ఓట్లను నమోదు చేశారని,ఓటర్ లిస్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించి,దొంగ ఓట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాబు షూరిటీ... భవిష్యత్ గ్యారంటీ.. కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసి,మినీ మేనిఫెస్టో (సూపర్ సిక్స్) పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు బత్తుల గణపతి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు,పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, ఎంపీటీసీ సభ్యుడు, పుల్లేటికుర్రు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బినీడి రాంబాబు, తిరుమనాథం హనుమంతరావు,దొమ్మేటి సురేష్ కుమార్, దాసరి శ్రీనివాస్, పెచ్చెట్టి హరిబాబు, మంద రాజేష్, ఆకుల సూరిబాబు, చిక్కం పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో సమాజం పట్ల బాధ్యత కలిగించేందుకు ఆదిత్య కృషి

## - డా నల్లమిల్లి సుగుణ రెడ్డి

## -ఆదిత్య లో మెగా రక్తదాన శిబిరం

**గండేపల్లి జనవరి 31 (ప్రభాతవార్త):**



విద్యార్థులలో సమాజం పట్ల బాధ్యత కలిగించేందుకు ఆదిత్య కృషి చేస్తుందని ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అన్నారు. ఆదిత్య విద్యా ప్రాంగణం సూరంపాలెంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణ రెడ్డి,క్యాంపస్ డైరెక్టర్ డా ఎం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డా. సుగుణ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఆదిత్య వ్యవస్థాపక సభ్యులు, ఆదిత్య విద్యాసంస్థల జనరల్ సెక్రటరీ నల్లమిల్లి లక్ష్మీరాజ్యం జన్మదినం (ఆదిత్య వ్యవస్థాపక దినోత్సవం-ఫౌండర్స్-డే) సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సంవత్సరం కూడా 1251 మంది సిబ్బంది, విద్యార్థులు ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థులలో సమాజ సేవా భావం కలిగించేందుకు ప్రతీ సంవత్సరం విద్యార్థులచే ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాలలో గల ప్రముఖ బ్లడ్ బ్యాంక్ కాకినాడ, రాజమండ్రి, రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కాకినాడ లోని సిద్ధార్థ వాలంటరీ బ్లడ్ బ్యాంకు, రోటరీ, ఇండియన్ రెడ్ క్రాస్, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంకు, రాజమండ్రి లోని విజయశ్రీ, వై.ఎస్.ఆర్. జక్కంపూడి రామ్మోహన్ రావు బ్లడ్ బ్యాంకు రాజమండ్రి,రోటరీ బ్లడ్ బ్యాంకు పెద్దాపురం రక్తాన్ని సేకరించటం జరిగిందని సుగుణ రెడ్డి తెలియజేశారు. రక్తదానాన్ని సిబ్బంది విద్యార్థులందరూ ఒక అలవాటుగా మార్చాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. రక్త దానం మహాదానం, వివిధ సందర్భాలలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మంది జీవితాలను కాపాడటానికి వారి కుటుంబాల్లో వెలుగులు నింపటానికి తోడ్పడే ఈ రక్తదాన శిబిరం లో పాల్గొనే ప్రతి ఒక్కరు అభినందనీయులని డా. సుగుణ రెడ్డి తెలియజేశారు. 2018 వ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఒకే రోజులో అత్యధిక యూనిట్ల రక్తదానం చేసిన సందర్భంగా ఆదిత్య సంస్థ అప్పటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందని రాబోవు రోజులలో ఆదిత్య ఒక రక్తనిధి ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా యజమాన్యం ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాల పట్ల బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్స్ డా.ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డా.డోలా సంజయ్,డా. ఆదిరెడ్డి రమేష్, డా.కె.రవిశంకర్,డా.డి.సతీష్ కుమార్,డా.సంజయ్, ఎస్.టి.వి.ఎస్.కుమార్, డా.రమాశ్రీ, వివిధ బ్లడ్ బ్యాంక్ ల ప్రతినిధులు డాక్టర్లు వివిధ విభాగాధిపతులు, ఎన్.ఎస్.ఎస్.కో.ఆర్డినేటర్ లు పాల్గొన్నారు.




# టీడీపీలో చేరిన స్కూల్ కమిటీ చైర్మన్ వీర్రాజు

**కొత్తపేట, జనవరి 31 (ప్రభాత వార్త)**

కొత్తపేట రెడ్డప్ప వారి పేట స్కూల్ కమిటీ ఛైర్మన్ పల్లి వీర్రాజు, మరి కొంతమంది వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మండలంలోని వాడపాలెం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బండి రాజు ఆధ్వర్యంలో వారు టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కష్టపడి పనిచేసి టీడీపీ ప్రభుత్వాన్ని తెచ్చుకుని మనమనుకున్నది సాధించుకోవాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో పల్లి లక్ష్మణ్, పల్లి శ్రీనివాస్, నంది సుబ్బారావు, పల్లి శేషు, అంబటి సునీల్ కుమార్, పచ్చమల్ల ఆకాష్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ, ముద్రగడ సుబ్బారావు, బూసి విష్ణు, విళ్ల మారుతి, కాశి రాజు, పాలంగి ఆశీర్వాదం, పాలంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సెర్ప్ ఉద్యోగుల సమ్మె

**అమలాపురం,జనవరి31,ప్రభాతవార్త**

తమను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని సెర్ప్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి తొమ్మిదవ రోజుకు చేరుకుంది. ప్రభుత్వం నుండి సరైన హామీ వచ్చేంతవరకు సమ్మె విరమించబోమని జిల్లా సెర్ప్ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు. సెర్ప్ రాష్ట్ర అధికారులను,మంత్రులను రాష్ట్ర జేఏసీ నాయకులు సంప్రదింపులు చేస్తున్నారని సమస్యలు తొందర్లోనే కొలిక్కివస్తాయని వారు అభిప్రాయపడుతున్నారు. 23 సంవత్సరాలు నుండి వివిధ ప్రభుత్వ పథకాలు మహిళలకు అందజేయడంలో తాము కీలకపాత్ర వహిస్తున్నామని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.రాష్ట్ర జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి సమ్మె విరమించి వస్తేనే న్యాయం చేస్తామని మంత్రులు అనడం సబబు కాదని పేర్కొన్నారు.ఇప్పటికీ అనేకసార్లు మమ్మలను మోసగించారని వారు ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సెర్ప్ జేఏసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి. వరాలబాబు,కార్యదర్శి ముత్తాబత్తుల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సెర్ప్ ఉద్యోగులకు అమలు చేసిన విధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ కోరారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సెర్ప్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకు తమకు న్యాయం చేయలేదని వారు వాపోయారు. సమ్మె చేస్తున్న సెర్ప్ ఉద్యోగులకు సిపిఎం నాయకులు కారెం వెంకటేశ్వరరావు,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మురుగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. పి గన్నవరం.మండలం వివోఏలు, సమ్మె చేస్తున్న సెర్ప్ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగులు ఆర్.ఎం.డి గంగాధర్, డి. అజయ్, కే రవిరాజా, బాల వెంకటరమణ, షేక్ సయ్యద్, పీవీవి రమణ, ఎమ్ వి ఎల్ కుమారి, విప్పర్తి వెంకటరమణ, కేతా పైడితల్లి, ఐ. సత్యనారాయణ, దేవుడు, మంగయమ్మ ,భూపతి వర్మ, కే వెంకటలక్ష్మి, ఎమ్. నాగవేణి, అయితాబత్తులు సురేంద్ర, ర్యాలీ అర్జున్, ముత్యాల రమేష్, పి రమాకాంత్, నక్క నాగవేణి, కె.విజయ్, ఎం ధనరాజు, ఎ.రఘురాం, కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలంతా ఎన్నికలకు సన్నద్ధం కావాలి

## ప్రత్తిపాడు వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు

**శంఖవరం జనవరి 31 ప్రభాత వార్త**

పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న, వైసీపీ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించేందుకు కార్యకర్తలంతా సన్నద్ధం కావాలని ప్రతిపాడు వైసిపి ఇన్చార్జ్ వరుపుల సుబ్బారావు పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి అడపా సోమేశ్ స్థలం వద్ద శంఖవరం మండల వైస్సార్సీపీ నాయుకులుకు, కార్యకర్తలుకు ఏలూరు లో జరగబోతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి సిద్ధం సభను విజయవంతం చేయుటకు సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని ఈ గ్రామానికి వెళ్ళిన కార్యకర్తలంతా విశేషంగా ఆదరిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం తథ్యమన్నారు. పార్టీ కోసం కష్టించిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని, ఏలూరులో నిర్వహించే సభకు నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి ప్రత్తిపాడు సత్తా చూపించాలని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీ పర్వత రాజబాబు వైసిపి నాయకులు గౌతునాగు మండల కో ఆప్షన్ సభ్యులు, గాబు కృష్ణ మండల పార్టీ కన్వీనర్ నరాల శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గాబుగంగాధర్, ఎంపీటీసీలు జిలకర విష్ణు చల్లా సత్యప్రసాద్ వైసిపి నాయకులు గౌతు అర్జుబాబు, కొప్పిశెట్టి బాబులు పినక సతీష్, సకురు గు ర్రజు, సతీష్ కొండపల్లి అప్పారావు బలుపు రాంబాబు అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు



# తెలుగుదేశం జనసేన పార్టీలు విజయ సునామి సృష్టించబోతున్నాయని

## టిడిపి ఇన్చార్జి దివ్య

## అడుగడుగునా మహిళలు హారతులు

**తొండంగి ( శంఖవరం) జనవరి 31 ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలు విజయ సునామీ సృష్టించబోతున్నాయని తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యనమల దివ్య అన్నారు. మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమంలో భాగంగా తొండంగి మండలం కృష్ణాపురంలో యువనేత్రి యనమల దివ్య పర్యటించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడితో కలిసి విచ్చేసిన యనమల దివ్య కు ప్రజల అడుగడుగునా నీరాజనాలు పట్టారు. మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. టిడిపి జనసేన కార్యకర్తలతో ఇంటింటికి వెళ్లిన దివ్య తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు ఈ సందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పలకాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి సంక్షేమానికి తెలుగుదేశం జనసేన కూటమిని గెలిపించాలని కోరారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు ...జగన్ రెడ్డి దుర్మార్గ పాలనపై నిప్పులు జరిగారుఈ కార్యక్రమంలో,చొక్కా అప్పారావు,యనమల భాస్కర్, పెకేటీ హరికృష్ణ, కోడా రమణ,జనసేన నాయకులు బెండపూడి నాయుడు,చొక్కా కాశీ, , మాకినిడి శ్రీదర్ ,స్థానిక నాయుకులు బైరజుల చందు,వేన్నా మురళికృష్ణ, మకినీడి నారాయణరావు, , కందా సతీష్, బండారు,సూర్యనారాయణ, కందా నాగేశ్వరరావు, ఎన్నా బాబ్జీ అన్నెం బాబ్జీ నరం ఏసుబాబు, మకినీడి పెద్దకాపు, సిద్ది రెడ్డి శ్రీను యెన్న శ్రీను మరియు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# నాగులాపల్లిలో జాబ్ మేళా లో 130 ఎంపిక

**యు.కొత్తపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :**

మండలం లోని నాగులాపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో వైఎస్సార్ సీపీ నాయకుడు వడిశెట్టి నారాయణ రెడ్డి, సర్పంచి వడిశెట్టి గౌరీ రాజేశ్వరి, వికాస ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళా లో 630 మంది హాజరు కాగా 130 మంది ఎంపికైనట్లు నారాయణ రెడ్డి తెలిపారు. ఎంపికైన వారికి హాజరైన సంస్థల ప్రతినిధులు నియామక పత్రాలను నారాయణరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఇటువంటి జాబు మేళాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇటువంటి మేళాలు తరచూ నిర్వహించి నిరుద్యోగ యువతకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మాదిరెడ్డి దొరబాబు, సర్పంచ్ లు నక్కా మణికంఠ బాబు, కంబాల మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం కులగణన ను చట్టబద్ధంగా చేయాలి

## ఆర్ సిపిఐ -జిల్లా కార్యదర్శి ఎం నాగమణి డిమాండ్

**అమలాపురం టౌన్, జనవరి 31 ప్రభాతవార్త.**



రాష్ట్రంలో వైసిపి చేయిస్తున్న కుల గణన పై భారత విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది, ఈ నేపథ్యంలో డా.భీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పార్టీ ఆర్గనైజనింగ్ కార్యదర్శి ఎమ్.నాగమణి మాట్లాడుతూ రాష్ట్రం లో సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల చే కుల గణన అంటూ వైసిపి ప్రభుత్వం కొత్త రాజకీయ నాటకాన్ని తక్షణమే అపాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జనగణన కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యాన మాత్రమే జరుగుతుందని. జనగణన కానీ, కులగణన కానీ అనధికార వ్యక్తుల చేతులలోకి సదరు సమాచారం, వార్డు, గ్రామ స్థాయిల వరకు ఉన్న సమాచారం వెళ్ళ కూడదు. సమగ్ర సమాచారం మాత్రమే విడుదల చేయాలి తప్పితే ఏ ప్రాంతంలో ఎవరు ఎక్కువగా ఉన్నారు అనే సమాచారం బయటకి పొక్కకూడదు. ఇది గోప్యతకు చెందిన చట్టపరమైన అంశం. ప్రభుత్వం చేయిస్తున్న కులగణనకు చట్టభద్దత ఉందా అని ప్రశ్నించారు, పైగా గ్రామ, వార్డు వాలంటీర్ల సహాయంతో వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగులు సదరు కులగణన 10 రోజులలో పూర్తి చేసి, విశ్లేషణ చేసి, సమగ్ర నివేదిక ఇస్తారని వదంతులు వస్తున్నాయి, అసలు దీనికి ఉన్న శాస్త్రీయత, హేతుబద్ధత, చట్టబద్ధత ఏమిటి?ఇటువంటి అశాస్త్రీయమైన, అసంగతమైన, అసహజమైన, చట్టబద్ధత లేని కులగణన లా అనిపిస్తుందని, ఈ అనధికార వ్యవస్థతో చేయించే కులగణన ను నిలిపివేయాలని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ ఆర్ సి పి ఐ డిమాండ్ చేస్తుందని నాగమణి తెలిపారు. కేవలం ఓట్ల కోసం రాబోయే ఎన్నికల్లో సీట్ల కోసం జరుగుతున్న కులగననలా ఉందని, దీనికి ప్రభుత్వ ధనాన్ని సమయాన్ని వృధా చేయడం రాజ్యాంగ విరుద్ధంగా ఉందని ప్రకటనలో తెలిపారు.

# నాగులపల్లిని టిడిపి అభివృద్ధి చేస్తుంది

## మాజీ ఎమ్మెల్యే వర్మ

**యు.కొత్తపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :**

వైయస్సార్సీపి నాయకులు నాగులపల్లి గ్రామ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తుందని టిడిపి అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. మండలంలోని నాగులపల్లిలో బుధవారం మూడవరోజు మన ఇంటికి మన వర్మ బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపీ ప్రభుత్వంలో పెదవేరు ఆధునీకరణను , ఎస్సీ కాలనీ వద్ద వంతెన నిర్మాణాన్ని పట్టించుకోలేదని, కనీసం కళింగల మరమ్మత్తులు కూడా కనీసం చేపట్టలేదని, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు నిర్లక్ష్యం వహించార న్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాగులపల్లిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తమిలిశెట్టి శేషారెడ్డి, కూలిసెట్టి గంధాల రెడ్డి, బిళ్ళకుర్తి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్మశానంలో బోరు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీపీ.

## సుంకర శ్రీవల్లి వీరబాబు.

**గోకవరం జనవరి 31. ప్రభాత వార్త**

గోకవరం మండలం రంప ఎర్రంపాలెం శివారు గ్రామమైన పెంటపల్లిలో పంచాయతీ నిధులతో స్మశానంలో బోరు నిర్మాణ పనులను గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఇప్పటికే ఎంపీపీ నిధులతో సుమారు 6 లక్షల రూపాయలువ్యయంతో పెంటపల్లి స్మశానాన్ని అభివృద్ధి పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంపయర్రం పాలెం సర్పంచ్ బాదంపూడి హర్షిత ప్రకాష్, ఎంపీటీసీ గండికోట వెంకటరమణ ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు వార్డు మెంబర్లు పగిలిపోయిన నూకరత్నం గారబోయిన శివరామకృష్ణ పాల్గొన్నారు.



# కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కులగణన

**లిక్కర్ కేసులో బిజిగా లేకపోవడంతో కవిత పూలే నినాదం**

**రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, జనవరి 31,ప్రభావార్త:** కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ అనేక సందర్భాలలో బలహీనవర్గాలకు న్యాయం చేయాలని దాని కోసం కులగణన చేయాలని అంటున్నారని గుర్తుచేశారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో కులగణన చేస్తామని పేర్కొన్నామని ఇటీవల ముఖ్యమంత్రి కూడా శాఖల పరంగా చర్చలు జరిపినపుడు కులగణన విషయంలో కట్టుబడి ఉన్నామని తెలిపారని వివరించారు. కాంగ్రెస్ బలహీన వర్గాల పార్టీ వచ్చేశాసనసభ సమావేశాలలో బిసికులగణన చట్టబద్దంగా చర్చజరిపి విద్యావంతల సలహాలుతీసుకొని శాస్త్రీయంగా కులగణ జరపడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అవసరమైన నిధులు కూడా కేటాయింపులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కవిత నాలుక దగ్గరపెట్టుకొని మాట్లాడాలి పది సంవత్సరాలు బిఆర్ఎస్‌కు పూలే గుర్తుకు రాలేదు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ ఎస్టీ, బిసిలకు పార్టీ పదవులు ఇచ్చి సామాజికన్యాయం గురించి మాట్లాడాలని పొన్నం ప్రభాకర్ అన్నారు. కవిత లిక్కర్ కేసులో బిజిగా లేనట్లుఉంది అందుకే కొత్త నినాదం అందుకొంది. పూలే విగ్రహంతో కవిత రాజకీయాలు చేస్తోంది. పది సంవత్సరాలుగా మీరే అధికారంలో ఉన్నారు కదా ఎందుక ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. శాసనసభ ఆవరణలో రాజకీయాలు చేయడం తగదని కవితకు పొన్నం హితవు చెప్పారు. రాజకీయాలు చేయాలను కుంటే బయట చేసుకోండి. మెస్ చార్జీలు ఆగకుండా విడుదల చేస్తున్నాం అని ఆయన తెలిపారు. గ్రీన్‌ఛానల్ ఏర్పాటు చేస్తాం గత కొద్ది సంవత్సరాలుగా మెస్‌చార్జీలు బకాయిలు ఉన్నాయి. వెల్ఫేర్ ఎడ్యుకేషన్‌లో టీచింగ్ నాన్ టిచింగ్ పోస్టులు భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. నేను గతంలో పార్లమెంట్‌లో కూడా ఓబిసి కమిటీ మెంబర్‌గా ఉన్నానని వందశాతం బిసిలకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు.

టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ మాటాడుతూ కవిత ఇప్పుడే నిద్రలేచింది. విహను మంతరావు ఎన్నో ఏండ్లుగా పూలే విగ్రహం కోసం కష్టపడుతున్నారని గుర్తు చేశారు.

# రాష్ట్ర అకౌంటెంట్ జనరల్(ఆడిట్)గా మాధవి బాధ్యతలు చేపట్టిన ఇండియన్ ఆడిట్ అకౌంట్ సర్వీస్ అధికారి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ (ఆడిట్)గా పి మాధవి నియామకమయ్యారు. ఆమె బుధవారం అకౌంటెంట్ జనరల్‌గా బాధ్యతలను స్వీకరించారు. 2001 ఇండియన్ ఆడిట్, అకౌంట్ సర్వీస్ బ్యాచ్‌కు చెందిన ఆమె ప్రస్తుతం కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ స్థాయి హోదాలో ఉన్నారు. గతంలో మహారాష్ట్ర ఏజీగా, చెన్నై ప్రాంతీయ శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. కొలొంబో, పోర్ట్ లూయిస్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, న్యూయార్క్‌లలోనూ ఆడిట్‌లను నిర్వహించారు. బుధ వారం బాధ్యతలు స్వీకరించిన ఆమెను పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

# డిప్లొమా, డిగ్రీ అర్హతతో రైల్వేలో ఉద్యోగాలు

## రాత పరీక్ష లేకుండానే నియామకం

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జూనియర్ టెక్నికల్ అసోసియేట్ పోస్టులను భర్తీ చేయనుంది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఈ పోస్టులను భర్తీ చేయనుండగా, ఎలాంటి రాత పరీక్షలు లేకుండానే నియామక ప్రక్రియను పూర్తి చేయనుంది. అకడమిక్ ఇయర్‌లో వచ్చిన మార్కుల ఆధారంగానే పోస్టులను భర్తీ చేస్తారు. అర్హులైన అభ్యర్థులు కేవలం ఆఫ్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అండ్ సిగ్నల్ టెలికమ్యూనికేషన్ విభాగాలలో డిప్లొమా, ఇంజనీరింగ్‌లో డిగ్రీలో ఐటి, సిఎస్, కంప్యూటర్ ఇంజనీరింగ్, సివిల్, మెకానికల్, ఎలక్ట్రిక్, ఎలక్ట్రికల్‌లో ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి. వయసు 18 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలనీ, రిజర్వేషన్ అభ్యర్థులకు సడలింపు ఉంటుందనీ, విద్యార్హతలో సాధించిన మార్కులు, పని అనుభవం, పర్సనాలిటీ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఉంటుందని పేర్కొంది. మొత్తం 100 మార్కులలో అకడమిక్ విద్యార్హతతో వచ్చిన మార్కులకు 55 శాతం, వర్క్ ఎక్స్‌పీరియన్స్‌కు 30 శాతం, పర్సనాలిటీ టెస్ట్‌కు 15 శాతం మార్కులు కేటాయించినట్లు ద.మ.రైల్వే పేర్కొంది.

# పెరిక సామాజిక వర్గం చైతన్యానికి రాష్ట్రవ్యాప్త సదస్సులు: పెరిక సురేష్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీ కులాల్లో అనాదిగా ఒకటి రెండు కులాలకే రాజకీయ అవకాశాలు దక్కుతున్నాయని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ సోషల్ మీడియా సభ్యుడు పెరిక సురేశ్ అన్నారు. త్వరలో పెరిక సామాజిక వర్గం చైతన్యానికి రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ఆయన బుధవారం ఇక్కడ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పించాలనీ పార్టీ అధిష్టానాన్ని కోరారు. గత మూడు దశాబ్దాలుగా పార్టీ నినాదాన్ని, హిందుత్వ వాదాన్ని ఎత్తుకుని పార్టీ కోసం పని చేస్తున్నట్లు వెల్లడించారు. తనకు పార్టీ టికెట్ ఇస్తే చేవెళ్ల, భువనగిరి, మల్కాజ్‌గిరి, నల్గొండ పార్లమెంట్ స్థానాల్లో ఎక్కడి నుంచైనా ఎంపీగా గెలిచి తన సత్తా చూపిస్తానన్నారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని భుజానికి ఎత్తుకుంటున్న బీజేపీ ఈ దఫా రాజకీయంగా పెరిక సమాజిక వర్గానికి అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీని అంటి పెట్టుకుని ఉన్న తనకు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు పోటీ చేసే అవకాశం దక్కుతుందని ప్రశ్నించారు. ఇటీవల పార్టీకి సహకరించిన వారిని వదిలిపార్టీలు మారే వారికి ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నారనీ విమర్శించారు. ఇప్పటికైనా పార్టీ పట్ల విధేయతతో ఉన్న వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించే దిశగా అధినాయకత్వం నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా పెరిక సురేష్ విజ్ఞప్తి చేశారు.

# స్ట్రీట్ హోటల్ మూసివేతపై స్పందించిన ప్రభుత్వం



**అదే స్థానంలో కొనసాగించాలని ఆదేశాలు**
**త్వరలో కుమారీ ఆంటీ హోటల్‌ను ముఖ్యమంత్రి సందర్శిస్తారని ప్రకటన**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 31 ప్రభాతవార్త:** మాదాపూర్ స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారీ ఆంటీ హోటల్ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా పోలీసులు కుమారీ ఆంటీ హోటల్‌ను తరలించగా, అదే స్థానంలో హోటల్ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. మాదాపూర్‌లోని కోహినూర్ రహదారిలో ఉన్న స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి కుమారీ అంటీ హోటల్‌పై గతకొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తీవ్ర చర్చ కొనసాగుతున్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో వచ్చిన క్రేజ్‌తో గతవారం రోజులుగా కుమారీ ఆంటీ హోటల్‌కు కస్టమర్లు భారీ ఎత్తున తరలివచ్చారు. దీంతో ఐటి కారిడార్ పరిధిలోని కోహినూర్ రహదారి పూర్తిగా వాహనాలతో నిండిపోయి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. హోటల్‌కు వచ్చిన కస్టమర్ల హడావిడితో పాటు కస్టమర్ల ద్విచక్రవాహనాలు, కార్లు రహదారి మీదనే పార్కింగ్ చేస్తుండడంతో ఈ దారిలో ప్రయాణించే వారికి ట్రాఫిక్ ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ట్రాఫిక్ పోలీసులు కుమారీ అంటీ హోటల్‌ను మూసివేయించి, సామాగ్రిని అక్కడి నుంచి తరలించారు. ఈ విషయమై మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం సోషల్ మీడియా వేదికగా స్పందించింది. కుమారీ అంటీ హోటల్‌ను తిరిగి అదే స్థానంలో కొనసాగించే విధంగా మున్సిపల్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశం చారని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుమారీ అంటీ హోటల్‌ను సందర్శిస్తారని సిపిఆర్ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజాపాలన అంటే ప్రభుత్వం పేదల పక్షాన నిలువడమేనని, పేద వ్యాపారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. గత నెలరోజుల క్రితం ఐటి కారిడార్ పరిధిలో రహదారులు, ఫుట్‌పాత్‌లను అక్రమించి ఏర్పాటు చేసిన సముదాయాలను పోలీసులు తొలగించగా, కోహినూర్ రోడ్డులో ఉన్న వ్యాపారులు కోర్టుకు వెళ్లి స్టేతెచ్చుకొని తిరిగి అదేప్రాంతంలో వ్యాపారాలు చేస్తున్నారు. కొన్నిరోజులుగా కుమారీ అంటీ సోషల్ మీడియాలో ఫేమస్ కావడంతో కస్టమర్లు పెరిగిపోవడం, కార్లు, బైక్‌లు రహదారి మీదనే పార్కింగ్ చేస్తుండడంతో ఈదారిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్ సమస్య పేరుతో కుమారీ అంటీహోటల్‌ను అక్కడి నుంచి తొలగించారు. కేవలం కుమారీ అంటీ ఒక్క హోటల్‌ను మాత్రమే అధికారులు తొలగించడంపై

# వసంత పంచమి ఉత్సవాలకు రండి

**మంత్రి కొండాకు బాసర ఆలయ అర్చకుల ఆహ్వానం**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 14న అమ్మవారి జన్మదినోత్సవమైన వసంత పంచమి మహోత్సవానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ అధికారులు అర్చకులు ఆహ్వానించారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో మంత్రి కార్యాలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ జ్యోతి, వరంగల్ జోన్ ఉప కమిషనర్ శ్రీకాంత్‌రావు, ఆలయ ఈవో విజయ రామారావు, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, వేదపండితులు నవీన్ శర్మ తదితరులు వసంత పంచమిని పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా దేవాదాయ శాఖ మంత్రి హోదాలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించాలని కోరారు. ఈ సందర్భంగా వసంత పంచమి వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు.

**యాదాద్రి అర్చకుల సన్మానం**

యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో పనిచేసే పలువురు మినిస్టీరియల్, అర్చక, నాల్గవ తరతగి ఉద్యోగులు మంత్రి కొండా సురేఖ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను మంత్రికి అందజేశారు. దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులు సౌకర్యవంతంగా స్వామి వారిని దర్శించుకునేందుకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

# చిత్తడి నేలలను పరిరక్షించకుంటే భవిష్యత్ తరాలకు ప్రమాదం: మంత్రి కొండా

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త :** జీవ వైవిధ్యానికి ఆలవాలంగా నిలిచే చిత్తడి నేలలను పరిరక్షించుకోకపోతే భవిష్యత్ తరాలు ప్రమాదంలో పడతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. చిత్తడి నేలల పరిరక్షణకు సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేయాల్సిన పరిస్థితులు ప్రస్తుతం ఏర్పడ్డాయని పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి కొండా అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీ ప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిత్తల్, పిసిసిఎఫ్ దోబ్రియాల్‌తో పాటు అటవీ, పర్యావరణ, నీటి పారుదల, పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఫిషరీస్, టూరిజం శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎన్నో మొక్కలు, పక్షులు, జంతువులకు ఆవాసంగా నిలుస్తున్న చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సి ఉందని మంత్రి సూచించారు. ఒక్కొక్క శాఖ నుంచి నోడల్ అధికారి ఈ వివరాలను చిత్తడి నేతల గుర్తింపుకు సంబంధించిన మార్గదర్శకాలతో పాటు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలలను గుర్తిస్తుందని స్పష్టం చేశారు. తద్వారా చిత్తడి నేలలుగా గుర్తించిన వాటిని సంరక్షించేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు చిత్తడి నేలల గుర్తింపు వీలు కల్పిస్తుందని తెలిపారు. రామ్‌సర్ ఒప్పందంలోని ప్రమాణాలకు అనుగుణంగా దేశంలో 75 సైట్లు ఉండగా, తెలంగాణలో ఒక్క సైట్‌నూ గుర్తించకపోవడం విచారించాల్సిన విషయమనీ, గత ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అందరికి సంక్షేమం, సామాజిక న్యాయం

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతరావు

**హైదరాబాద్, జనవరి 31,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పాలనలోనే అణగారిని వర్గాలకు సంక్షేమపథకాలు సామాజిక న్యాయం లభిస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు తెలంగాణలో గెలిపించాలని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. ఇందిరాభవన్‌లో బుధవారం హైదరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు తైసిన్ సుల్తానా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మొగిలి సునితరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను మహిళలకు తెలియజేయాలని ఆమె కోరారు. ఉమెన్ మెనిఫెస్టో ప్రత్యేకంగా కాంగ్రెస్ పెడుతున్నదని ఆమె అన్నారు. పార్లమెంట్ పరిధిలోని వార్డుకమిటిలుల అన్ని మహిళా కమిటీ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలుగా పోటీచేసిన ఉస్మాన్, హర్షద్, నీలంపద్మ పాల్గొన్నారు.

**13500 మెగావాట్లకు చేరిన వినియోగం**
**గత ఏడాది ఇదే సమయానికి 12936 మెగావాట్లే**
**వేసవిలో గరిష్టంగా 16000కు చేరే అవకాశం**

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** ఇంకా వేసవి కాలం రాకుండానే తెలంగాణలో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో కరెంటు వినియోగం 13500 మెగావాట్లకు చేరింది. గత ఏడాది ఇదే సమయానికి 12936 మెగావాట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. ఇప్పటికే ఓపెన్ యాక్సెస్ ద్వారా నెలకు సుమారు 3,805 కోట్ల రూపాయలతో విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. గత ఏడాది అగస్టులో ఒక్క నెలలో అదనపు విద్యుత్ కొనుగోలుపై 1,000 కోట్ల రూపాయలను ఖర్చు చేశాయి. ఈ పరిస్థితుల్లో ఇక వేసవి వస్తే కరెంటు వినియోగం మరింత పెరిగి డిస్కంలపై భారీగా ఆర్థిక భారం పడుతుందని ఆందోళన చెందుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో రాష్ట్రంలో 16000 మెగావాట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడే అవకాశం ఉందని డిస్కంలు అంచనా వేస్తున్నాయి. సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్లు (సిజిఎస్), ఓపెన్ యాక్సెస్ మార్కెట్ల ద్వారా పవర్ యుటిలిటీస్ ఏజెన్సీలు 50 శాతం వరకూ డిమాండ్‌ను తీర్చగలవని భావిస్తున్నాయి. మరోపక్క వినియోగదారుల నుండి కరెంటు బిల్లుల కింద నెలకు సగటున 2,726 కోట్ల రూపాయల మేర రెవెన్యూ వస్తోంది. వ్యవసాయనికి పూర్తిగాను, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు 101 యూనిట్ల వరకూ ఉచితంగా కరెంటు సరఫరా, ఎత్తిపోతల పథకాలకు వినియోగించే కరెంటు బిల్లులకు కలిపి మొత్తంగా రాయితీ కింద ప్రతీ నెలా రాష్ట్ర ప్రభుత్వం 958 కోట్ల రూపాయలను మంజూరు చేస్తోంది. దీంతో కలిపి విద్యుత్ పంపిణీ సంస్థలకు నికరంగా నెలకు రెవెన్యూ 3,684 కోట్ల రూపాయలు వరకూ సమకూరుతోంది. అంతేకాకుండా పాత బకాయిలకు నెల వారీగా కిస్తీల కింద 558 కోట్ల రూపాయలు, వడ్డీలకు మరో 246 కోట్ల రూపాయలు, ఉద్యోగుల వేతనాలకు ఇంకో 461 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం దాదాపు 5,075 కోట్ల రూపాయల వరకూ అవసరం ఉంటోంది. ఈ నేపథ్యంలో వస్తున్న ఆదాయానికి, చేస్తున్న వ్యయానికి మధ్య పొంతన లేకపోవడంతో ప్రతీ నెలా దాదాపు 1,390 కోట్ల రూపాయల మేర లోటు ఏర్పడుతోంది. ఈ విధంగా గత అక్టోబరు నాటికి 81,516 కోట్ల రూపాయల అప్పులు, నష్టాలు 62,461 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. కాగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.74 కోట్ల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో 1.27 కోట్లు గృహ, 17,92,92 గృహేతర, 1,04,281 పారిశ్రామిక, 18,849 కుటీలర పరిశ్రమలకు సంబధించి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం విద్యుత్ డిమాండ్‌లో దాదాపు 37 శాతం వ్యయం వినియోగదారులు ఉపయోగిస్తుండగా, మిగిలిన 63 శాతం గృహ, పారిశ్రామిక రంగాలకు వినియోగిస్తున్నట్లు డిస్కంలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో వచ్చే వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా, కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రేవంతరెడ్డి ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. అంతేకాకుండా పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న డిస్కంలకు 3 వేల కోట్ల రూపాయల మేర రుణం తీసుకునేందుకు రాష్ట్ర సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రుణం తీసుకునేందుకు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ప్రతిపానదలను గత ప్రభుత్వ ఆమోదానికి మూడు నెలల క్రితమే పంపించింాయి. అయితే ఇందుకునబిఆర్ఎస్ ప్రభుత్వం అంతగా ఆసక్తి చూపకపోవడంతో ఆ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండిపోయాయి.

తాజాగా 3 వేల కోట్ల రూపాయల రుణానికి సంబంధించి ప్రతిపాదనల గూర్చి అధికారులు రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సుముఖత వ్యక్తం చేసింది. దీంతో రుణాలు తీసుకురావడం వాటిని పాత బకాయిలు తదితర వాటికి చెల్లించడం, వాటిని తీర్చడానికి మళ్లీ అప్పులు తీసుకురావడం సర్వసాధారణమైంది. ఈ నేపథ్యంలో రుణానికి ప్రతిపాదనలు చేయగా, రాష్ట్ర సర్కార్ గ్యారంటీ ఉండేందుకు నిర్ణయించింది.

# ఆ నోటీసులు కోమటిరెడ్డికే పంపండి మాణికం ఠాగూర్‌కి కెటిఆర్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి31:** తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల మాజీ ఇన్‌చార్జీ మాణికం ఠాగూర్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. సిరిసిల్లలో చేసిన ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తానని ఆయన పేర్కొన్నడాన్ని ప్రస్తావిస్తూ ఎక్స్(ట్విట్టర్)లో కౌంటర్ ఇచ్చారు. నోటీసులు ఎందుకు తప్పుగా ఇస్తున్నారు? పీసిసి అధ్యక్ష పదవి కోసం మీకు రేవంత్‌రెడ్డి రూ.50 కోట్లు లంచం ఇచ్చారని గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆన్ రికార్డుగానే ఆయన ఆరోపణలు చేశారు. పరువు నష్టం నోటీసులు నాకు కాదు... సచివాలయంలో కూర్చున్న కోమటిరెడ్డికి పంపండి' అని కెటిఆర్ పేర్కొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల కోసం దరఖాస్తుల స్వీకరణ షురూ

**ఔత్సాహిక అభ్యర్థులు దరఖాస్తుకు రెడీ**

**తొలి రోజు 7 గురు దరఖాస్తు**

**హైదరాబాద్,జనవరి 31, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే ఔత్సాహికులనుంచి బుధవారం దరఖాస్తుల స్వీకరణ గాంధీభవన్‌లో షురువైంది. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ఎన్నికల్లో పోటీ చేసే ఔత్సాహికులు నిర్ణీత ప్రొఫార్మాల దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో ఔత్సాహికులు ఆ ప్రొఫార్మను ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొంటున్నారు. పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు ఇతరకుల స్థులైతే 50వేల డిడిని జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని నిబంధనలు విధించారు. వెనుకబడిన తరగతులు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 25వేల రూపాయలు చెల్లిస్తూ దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. తొలిరోజు మల్కాజ్‌గిరి నియోజకవర్గంఆశిస్తూ కపిలవాయి దిలీప్‌కుమార్ నాగర్‌కర్నూల్ స్థానానికి మల్లు రవి తనయుడు మల్లు సిద్దార్ గాంధీభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తొలిరోజు స్పందన తక్కువగాఉంది. నాగర్‌కర్నూల్ నుంచి ఇద్దరు, వరంగల్ నుంచి ఒక్కరు, మల్కాజ్‌గిరి నుంచి 1 భువనగిరి నుంచి 2మహబూబాబాద్ నుంచి 1 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా ఏడు దరఖాస్తులు వచ్చినాయి. ఫిబ్రవరి 3తో గడువు ముగిస్తుంది.

# బీసీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

## బిసిసంక్షేమ శాఖ మంత్రికి పీఆర్‌టీయూ టీఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి విన్నవించారు. బీసీ గురుకులాలకు సంబంధించి పనివేళలను మార్చాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, పీఆర్‌జీటీఏ నాయకులు దిలీప్‌రెడ్డి, ఉప్పు అశోక్ తదితరులు బుధవారం మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీటీఏ రూపొందించిన 2024క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. బీసీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. బీసీ గురుకులాల పనివేళలను మార్చాలని కోరారు. జీవో 317 ద్వారా తలెత్తిన సమస్యలను పరిష్కరిస్తూ వచ్చే వేసవి సెలవుల్లో పదోన్నతులు కల్పించాలని కోరారు. బీసీ గురుకుల ఉపాధ్యాయులకు టీఎస్‌జీఎల్ఐ అమలు పరచాలని, రెండవ శనివారం సెలవు ప్రకటించాలని మరియు 010ద్వారా వేతనాలను అందించాలని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్టు శ్రీపాల్ తెలిపారు.

# పత్తి రైతుల పరేషాన్

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** పత్తికి ధరలు రాక రైతులు నష్టాలపాలవుతున్నారు. ప్రధానంగా కొందరు దళారులు, మిల్లర్లు ఏకమై రైతులను దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో కుమ్మకైన దళారులు రైతులను మోసం చేస్తున్నారు. తక్షణ చెల్లింపుల పేరుతో తక్కువ ధరలకు కొనుగోలు చేసి తమ జేబులు నింపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరుగా మిల్లులకు తీసుకెళితే చెల్లింపులు జాప్యం అవుతుండటంతో డబ్బులు అవసరమైన రైతులు విధిలేక దళారులకు పత్తిని అమ్ముకుంటున్నారు. జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని విక్రయించిన రైతులకు రెండు వారాల వరకూ బిల్లులు చెల్లించడం లేదు. సీసీఐ ద్వారా క్వింటాలుకు 7,020 రూపాయల చొప్పున మద్దతు ధరకు కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ తేమ శాతంలో తేడాలు చూపుతూ క్వింటాలుకు 7,005 రూపాయలను మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. అది కూడా దాదాపు పది రోజుల వరకూ సమయం పడుతున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని మిల్లుల వద్ద పాగా వేసిన దళారీలు తక్షణమే నగదు చెల్లిస్తామంటూ రైతులను యదేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. వెంటనే నగదు ఇస్తున్నామని చెప్పి తక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా క్వింటాలుకు 6 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. అయితే రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలుచేసిన పత్తినిమిల్లులవద్ద రూ. 7,020లు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. రాష్ట్రంలో ఈ సాగుకు ఉన్న అవకాశాలు, ఆవశ్యకతకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆయిల్ పామ్ సాగుపై హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం 1.97 లక్షల ఎకరాల్లో సాగవుతోంది, తద్వారా 53,700 టన్నుల ముడి పామ్ ఆయిల్ ఉత్పత్తి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర అవసరాల కోసం 3 లక్షల టన్నులకు పైగా ఆయిల్ అవసరమని వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో నూనె సంగ్రహణ శాతం 19.02 శాతంగా ఉందని, ఇది దేశంలోనే అత్యధికమన్నారు. అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు 14 కంపెనీలకు అనుమతి ఇవ్వగా, ఇప్పటి వరకూ 40 నర్సరీలను ఏర్పాటు చేశాయని వివరించారు. ఆయిల్‌ఫెడ్ స్థాపించిన రెండు ప్రాసెసింగ్ మిల్లులు రాష్ట్రంలో ఉన్నాయని, వీటి సామర్థ్యం గంటకు 90 టన్నులుగా ఉందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ 52 వేల ఎకారాల్లో సాగు చేపట్టినట్లు చెప్పారు.

**సహకార సంఘాల బలోపేతానికి చర్యలు:** రాష్ట్రంలోని సహకార సంఘాల బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మరోసమావేశంలో మాట్లాడుతూ వివిధ పథకాల నిమిత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి రైతులకు లబ్ది చేకూర్చాలన్నారు.

# వృద్ధురాలిని హత్యచేసి బంగారు ఆభరణాలు చోరీ

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 31, ప్రభాతవార్త:** ఒక వృద్ధురాలిని హత్య చేసి, బంగారు ఆభరణాలను దొంగిలించుకుపోయిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్‌పరిధిలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం దోమలగూడలోని గగన్‌మహల్ రాధా మదన్ నివాస్‌లో మహేష్‌కుమార్(65), స్నేహలత (61) అనే దంపతులు కుమారుడు పవన్‌తో కలసి నివసిస్తున్నారు. మహేష్‌కుమార్, పవన్‌లు ప్లైవుడ్ షాపు నడుపుతూ ఉండటంతో బుధవారం ఉదయం వారు షాపుకు వెళ్లిపోయారు. స్నేహలతకు అనారోగ్యం ఉండటంతో రెండు నెలల క్రితం ఆమెకు సాయంగా బీహార్‌కు చెందిన మహేష్ అనే వ్యక్తిని సర్వెంట్‌గా పెట్టుకున్నారు. తల్లికి పవన్ సాయంత్రం ఫోన్‌చేయగా ఆమె ఎత్తకపోవటంతో అనుమానం వచ్చిన కుమారుడు పక్క ఇంటి వారిని చూడమని చెప్పగా ఆమె ఆపస్మారకస్థితిలో ఉంది. విషయం తెలుసకుని వచ్చిన కుటుంబసభ్యులు ఆమెను హైదర్‌గూడ అపోలోకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. స్నేహలత వంటిపై బంగారు ఆభరణాలు లేకపోవటం, బీరువాలో ఉండవలసిన నగలు కూడా మాయం కావటంతో నగల కోసమే హత్య చేసినట్లు భావిస్తున్నారు.


# కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల ఎమ్మెల్సీల నియామకానికి ఆటంకం కలిగించడం సరైంది కాదు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** గవర్నర్ కోటాలో నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్టు మీర్ అమీర్ అలీ ఖాన్‌ల నియామకంపై బీఆర్ఎస్ ఆటంకాలు సృష్టించడాన్ని తెలంగాణ సమాజం హర్షించబోదని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జేఏసీ సారధిగా ఉంటూ, సకల జనులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మమేకం చేసిన కోదండరామ్‌ను ఎంఎల్‌సీ కాకుండా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. సీనియర్ జర్నలిస్టు అమీర్ అలీఖాన్ నియామకం విషయంలో కూడా అలా వ్యవహారించడం సమర్థనీయం కాదన్నారు. తక్షణమే హైకోర్టులో బీఆర్ఎస్ నేతలు తమ కేసును ఉపసంహారించుకొని, నామినేటెడ్ ఎమ్మెల్సీ నియామకానికి సహకరించడం ద్వారా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా తన పాత్ర పోషించాలని కూనంనేని బీఆర్ఎస్ నేతలకు సూచించారు.

# ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు

**హైదరాబాద్, జనవరి 31, ప్రభాతవార్త:** కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16వ తేదీన కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. దీంతో ఈ సమ్మెలో తెలంగాణలోని అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొనాలని నిర్ణయించారు. ఈ మేరకు దీనికి సంబంధించి జిల్లాల వారీగా అంగన్వాడీ ఉద్యోగులు సంబంధిత అధికారులకు సమ్మె నోటీసులు ఇస్తున్నారు. ఫిబవరి 16వ తేదీన జరుగుతున్న ఒక్క రోజు సమ్మెలో తాము కూడా పాల్గొంటున్నామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలోని సమీకృత శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) అధికారులకు అంగన్వాడీ ఉద్యోగులు నోటీసులు ఇస్తున్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సర్వీసు క్రమబద్దీకరణ, వేతనాలు పెంపుదల, ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగ భద్రత తదతర సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.

# ముక్కుతో ఈల వేసి ప్రపంచ రికార్డ్..




ఈల ఒకప్పుడు అబ్బాయిలకు మాత్రమే సొంతమైన నైపుణ్యం కానీ ఈ తరం అమ్మాయిలు అబ్బాయిలతో పోటీపడి మరి ఈల వేస్తున్నారు. సాధారణంగా ఈల అంటే నోటితో వేయడం మనకు తెలుసు. కానీ, కెనడాకు చెందిన లులు లోటస్ అనే మహిళ మాత్రం అందరిలా నోటితో కాకుండా ముక్కుతో ఈల వేస్తూ ఆశ్చర్యపరుస్తూంది. తన ప్రత్యేకతతో తాజాగా 'గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించుకంఉది. మరి, లులుకు ఇదెలా సాధ్యమైందో తెలుసుకుందామా..

**ఏడేళ్ల వయసులో...** లులుది కెనడాలోని మిస్సిసాగా అనే ప్రాంతం. అందరిలాగే సాధారణ అమ్మాయిలా పెరిగిన లులుకి. తనలో ముక్కుతో ఈల వేసే నైపుణ్యం ఉందన్న విషయం ఏడేళ్ల వయసులో తెలుసుకుందట! ఈ క్రమంలోనే తన నైపుణ్యాన్ని అందరి ముందూ ప్రదర్శించడానికి విపరీతమైన ఆసక్తి కనబరిచేదట. ఈ క్రమంలో అప్పుడప్పుడూ తరగతి గదిలోని టీచర్లు, స్నేహితులతో ప్రాంక్ చేసేదట. తను ముక్కుతో ఈల వేసినప్పుడు ఆ శబ్దం ఎక్కడ నుంచి వస్తుందోనని తన చుట్టూ ఉన్న వారంతా తెగ వెతికేవారట. ఇలా ఎవరూ కనిపెట్టకుండా ముక్కుతో ఈల వేస్తూ అందరినీ ఆటపట్టించడం చాలా సందర్భాల్లో ఆస్వాదించినట్టు లులు ఎప్పుకొచ్చింది.

**ఆ డాక్యుమెంటరీతో....** లులు తన గొంతు కండరాలను సవరించుకొని ముక్కులోంచి గాలి వచ్చేలా చేస్తుంది. తద్వారా ముక్కుతో ఈల వేస్తుంటానని లులు అంటోంది. ఓ సందర్భంలో సంగీత కళాకారుడు స్టీవ్ అయోకి సంబంధించిన డాక్యుమెంటరీని చూసిందామె. ఈ క్రమంలో అతడు తన సంగీత ప్రతిభతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకున్నాడని తెలుసుకుంది. దాంతో లులు కూడా తన ప్రత్యేకతతో ప్రపంచ రికార్డ్ సొంతం చేసుకోవాలని నిర్ణయించుకుంది. అప్పట్నుంచి గిన్నిస్ రికార్డే లక్ష్యంగా ప్రయత్నించనంటోందామె.

**ఆ క్షణం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ...** గిన్నిస్ రికార్డు కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? రికార్డు సాధించాలంటే ఎలా ముందుకెళ్లాలి? వంటి వివరాలన్నీ తెలుసుకున్న లులు.. ఈ క్రమంలో 'ఈల'ను రికార్డ్ చేయడానికి వివిధ రకాల పరికరాలను ఉపయోగించాలని తెలుసుకుంది. అలా ముక్కుతో ఈల వేసి ఓ పరికరం సహాయంతో రికార్డు చేసిన ఈల శబ్దం 44.1 డెసిబుల్స్‌గా నమోదైంది. దాంతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు లులు ఘనతను అత్యంత బిగ్గరగా వేసి ఈల'గా గుర్తించారు. తాజాగా సంబంధిత రికార్డు పత్రాన్ని ఆమెకు అందించారు. దాంతో తన చిరకాల స్వప్నం నెరవేరిందని సంబరపడిపోతోందామె. గది లోపల ఈల శబ్దాన్ని రికార్డ్ చేయడానికి వాతావరణం అనువుగా ఉంది. అక్కడున్న అధునాతన సాంకేతికత, నిపుణుల సహాయంతో అనుకున్న దానికంటే వేగంగానే ఈలను రికార్డ్ చేయగలిగాను. అంటున్న లులు. తన ఈల రికార్డ్‌కు సంంధంచిన వీడియోని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా రెండు రోజుల్లోనే 7 లక్షలకు పైగా వీక్షణలు వచ్చాయి. దాంతో లులు ప్రత్యేక నైపుణ్యాలు ప్రపంచమంతా పాకాయి.

**వేధింపుల్ని ఎదుర్కొని....** లులు ప్రత్యేకత గురించి తెలుసుకుంటే ఎంత ఆశ్చర్యం కలుగుతుందో ఆమె వ్యక్తిగత జీవితం గురించి తెలిస్తే అంతే బాధ కూడా కలుగుతుంది. ఒకానొక సమయంలో లులు తన భర్త చేతిలో గృహహింసను ఎదుర్కొంది. ఆ బాధను తట్టుకోలేక వివాహబంధం నుంచి బయటికొచ్చి. తన ఇద్దరు పిల్లలతో ఒంటరి జీవితాన్ని గడుపుతోంది. లులు వీగన్ డైట్‌ను అనుసరిస్తుంది. అయితే ఈ డైట్ వల లెన్నో ప్రయోజనాలున్నాయని చెబుతోన్న ఆమె. పిల్లలకూ వీగన్ డైట్‌పై అవగాహన పెంచాలనుకుంది. ఈ క్రమంలోనే ఈ ఆహార శైలిపై పలు స్టోరీ బుక్స్ రాసి మార్కెట్లోకి విడుదల చేస్తోంది. అలాగే తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా వివిధ అంశాలపై వీడియోలు రూపొందిస్తూ పోస్ట్ చేస్తుంటుంది ఆమె. లులు ఐదేళ్ల కొడుక్కి కూడా ఈ ప్రత్యేకమైన నైపుణ్యం ఉందట. తన బాబు కూడా ముక్కుతో ఈల వేస్తాడని అంటోన్న ఈ విజల్ మామ్. పెద్దయ్యాక తన కొడుకే తన రికార్డును చెరిపేసినా ఆశ్చర్యం లేదంటోంది.



# సహజంగా పరిమళిద్దాం..



పార్టీ, ఫంక్షన్ ఉంటే చాలు, అందంగా ముస్తాబు అయిపోతాం. తాజాదనం కోసం పెర్ఫ్యూమ్స్ వాడేస్తాం. అయితే వాటిల్లోని రసాయనాల కారణంగా కొన్నిసార్లు దుస్తులు పాడయ్యే అవకాశం ఉంది. అలా జరగకూడదంటే ఈ సహజ నూనెలు వాడాల్సిందే..

**లావెండర్..** ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. లావెండర్ ఆయిల్ నరాలను శాంతపరచి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి సాయపడుతుంది.

**పెప్పర్‌మింట్..** ఈ నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా దీన్ని పెర్ఫ్యూమ్‌గా వాడుకుంటే రోజంతా ఆహ్లాదంగా దీన్ని పెర్ఫ్యూమ్‌గా వాడుకుంటే, రోజంతా ఆహ్లాదంగా ఉంటుంది.

**గంధం నూనె..** చందనం శీతలీకరణ గుణాలకు అనుగుణంగా ఉంటుంది. చర్మ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన గంధపు ఎసెన్షియల్ ఆయిల్‌ను పెర్ఫ్యూమ్‌గానూ ఉపయోగించవచ్చు. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచి తాజాదనాన్ని అందిస్తుంది.

**రోజ్ ఎసెన్షియల్ ఆయిల్..** ఉత్తేజపరిచే సువాసనను కలిగి ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఆందోళన, ఒత్తిడులను తగ్గిస్తుంది. ఇది చర్మ సంరక్షణకు కూడా మంచిది.

# మళ్లీ వెల్వెట్ ఫ్యాషన్..







మృదుత్వం, సుకుమారం పడతుల సొంతం. వారి కోసం మళ్లీ వచ్చింది వెల్వెట్ ఫ్యాషన్. సుతిమెత్తగా మెరిసే ఈ మఖ్‌మల్ దుస్తుల్లో అందం రెట్టింపు అవుతోందిన. సంప్రదాయపు చీరకు జతగా పొడవు చేతుల బ్లవుజుతోపాటు బ్లేజర్, లెహెంగా, పెప్లం బ్లవుజు, జాకెట్స్, స్లిమ్ స్ట్రెచ్ బెల్‌బాటం అంటూ పాశ్చాత్య డిజైన్లలో పడతులు మెరిసిపోతున్నారు.





# మిర్చి పచ్చడి..



రోటి పచ్చడి పేరుచెబితే చాలు మనందరికీ నోరూరుతుంది కదూ! వంకాయ, దోసకాయ లాంటి పచ్చళ్లు ఇష్టంగా తింటాం. ఇక పచ్చిమర్చి గురించి చెప్పాల్సిందే ముంది. చాలా నచ్చేస్తుంది. కానీ మిర్చితో చేస్తే ఆ మంట నసాళానికి అంటుతుంది. అంత ఘాటు తట్టు కోలేం. కొంచెం తగ్గాలంటే ఇలా ప్రయత్నించండి. ఇది చేయాలంటే. పావు లేద పచ్చిమిరప కాయలకు అంతే తూకంలో చింపండు, ఉప్పు, వెల్లుల్లి, కరివేపాకు, చిక్కటి పుల్లమజ్జిగ, తాలింపు దినుసులు, నూనె ఉంటే సరిపోతుంది. కడాయిలో నూనె కొద్దిగా కాగాక పచ్చిమర్చి వేసి వెంటనే మజ్జిగ పోయాలి. సన్న సెగ మీద మజ్జిగను ఇంకావ్వాలి . పొయ్యి కట్టేసి చల్లారాక నానపెట్టిన చింతపండు, ఉప్పు, వెల్లుల్లి రెబ్బలు జతచేసి గ్రైండ్ చేసి, తాలింపు వేస్తే సరి ఘుమఘుమలాడే మజ్జిగ మిరి పచ్చడి' సిద్ధం. మజ్జిగ మరగడం వల్లప్రతూప్యేకమైన రుచి వస్తుంది. కారం కూడా తగ్గుతుంది. ఇది అన్నం, దోశ, చపాతీ, పునుగులు ఎందులోకైనా బాగుంటుంది.

## చెలి చిట్కా

- సూప్‌ను స్టవ్‌మీదనుండి దించి రెండుచెంచాల పాలమీగడ కలపండి రుచిగా ఉండటమే కాక చిక్కదనం వస్తుంది.
- కొత్తచీపురు ఎక్కువకాలం రావాలంటే కొంచెం నీటిలో ఉప్పువేసి వేడిచేయండి వేడిచేసిన నీటిలో చీపురు మొదళ్ళను నానబెట్టండి.

# తక్షణం చికిత్స చేయించండి ..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న: మా అమ్మాయి విపరీత ధోరణి ప్రదర్శిస్తోంది. స్నేహితులతో కలిసి తిరుగుళ్ళు నేర్చుకున్నది. చదువులో బాగా వెనకబడింది. రాత్రంతా ఫోన్‌లో మాట్లాడుతూ ఉంటుంది. ఒంటరిగా గదిలో కూర్చుని స్నేహితులతో ఛాటింగ్ చేస్తుంటుంది. పగలంతా నిద్రపోతుంది.. కొద్ది రోజులు చాలా బుద్ధిమంతురాలుగా ఉంటుంది. మరికొద్ది రోజులు విపరీతంగా ప్రవర్తిస్తుంది. ఆమెకు ఏదైనా సలహా ఇస్తే ఎదురు తిరిగి మాట్లాడుతుంది. ఒక్కోసారి చేతిలో ఏది ఉన్నా నేలకేసి విసిరికొడుతుంది. ఇప్పటికే కొన్ని సెల్‌ఫోన్లు, టివి రిమొంట్‌లు పగిలి పోయాయి. కొన్ని సందర్భాలలో ఏడుస్తుంది. మరి కొన్ని సార్లు విపరీతంగా ప్రవర్తిస్తుంది. గత నెల కాలేజి యాజమాన్యం మమ్మల్ని పిలిపించి అమ్మాయి ప్రవర్తన బాగాలేనందున తీసుకుని వెళ్ళమన్నారు. ఇక చేసేదిలేక వెంట బెట్టుకుని వచ్చాము. ఉన్న ఒక బిడ్డ పరిస్థితి ఇలా కావడంతో నేను, నా భర్తకూడ దిగులుపడ్డాము. మా అత్తగారి సలహా మేరకు గ్రహశాంతి పూజలు చేశాము. ఒక ప్రముఖ మాంత్రికుని చేత తాయెత్తులు కట్టించాము. అయినా ఆమె ప్రవర్తనలో మార్పురాలేదు. ఇటీవల ఒక రోజు ఎలాగో నిద్రమాత్రలు తెచ్చుకుని మింగేసింది. ఎంతకూ నిద్రతేవకపోయేసరికి అనుమానం వచ్చి డాక్టర్ వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించాము. తాను నిద్ర కోసం మాత్రలు ఎక్కువగా మింగాను తప్ప ఆత్మహత్యా ప్రయత్నం చేయలేదని చెప్పింది. అయితే ఆమె మాటల్లో అప్పుడప్పుడు ఆత్మహత్యా భావనలు కనిపిస్తున్నాయి. ఈ వివరాలు తెలుసుకున్న డాక్టరు ఆమెకు సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించడం మంచిదని సలహా ఇచ్చారు. అయితే కౌన్సెలింగ్ ద్వారా నయం చేయించవచ్చుని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. ఇచ్చే మందుల వల్ల సైడ్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. ఎక్కువగా మత్తులో ఉండటం వల్ల శరీర బరువు విపరీతంగా విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని తెలిసింది. ఆమె వయస్సు 21 సంవత్సరాలు. ఎంబిఎ చదువుతున్నది. ఎత్తు ఐదు అడుగుల నాలుగు అంగుళాలు. బరువు 65 కిలోలు ఉంది. అప్పుడప్పుడు తలనొప్పి, వళ్లు నొప్పులు అంటుంది. ఆకలి తగ్గింది, నిద్ర పట్టడం లేదంటుంది. గత కొద్ది నెలలుగా రుతుక్రమం బాగా ఆలస్యం అవుతున్నది. గత కొంత కాలంగా ఎవరితోను కలవకుండా గదిలోనే ఉంటున్నది. రాత్రంతా ఫోన్‌లో మాట్లాడుతూ, ఛాటింగ్ చేస్తూ గడిపేస్తుంది. ఉదయం ఆలస్యంగా నిద్రలేస్తుంది. నిదానంగా స్నానం చేసి తిని మళ్లీ పడుకుంటుంది. పెళ్ళీడుకు వచ్చిన కూతురు ఇలా ఉండటం చూసి మా అత్త నన్ను విమర్శిస్తోంది. ఆడపిల్లను ఇలాగే నా పెంచేది అంటూ ప్రశ్నిస్తోంది. నేను ఒక కాలేజీలో లెక్చరర్‌గా ఉన్నాను. మావారు కూడ ప్రభుత్వ ఉద్యోగి. నలుగురికి చెప్పే స్థితిలో ఉన్న నేను ఇప్పుడు నలుగురి చేత మాట పడాల్సి వస్తోంది. ఒక్కోసారి నేను కూడా డిప్రెషన్‌కు గురవుతున్నాను. మావారు, మా అత్త పరిస్థితులను అర్థం చేసుకోకుండా నన్ను నిందించడాన్ని సహించలేకపోతున్నాను. ఈ పరిస్థితులలో నాకు ఒక్కోసారి ఆత్మహత్య చేసుకుంటే పోతుందన్న భావన కలుగుతున్నది. ఈ నేపథ్యంలో మా అమ్మాయిని మామూలు మనిషిగా మార్చాలి. అంటే ఏమి చేయాలి. కౌన్సెలింగ్ ద్వారా పూర్తిగా మార్చవచ్చాలేక సైకియాట్రిస్టు వద్ద చికిత్స తప్పని సరా? అన్న విషయాలను వివరించగలరు.

**- ఒక సోదరి, విశాఖపట్నం**



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయి సమస్య అర్థం అయ్యింది. ఆమే తీవ్రమైన మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నది. మీరు అందించిన సమాచారం ప్రకారం ఆమె సెల్‌ఫోన్ అడిక్షన్ వల్ల పలు సమస్యలు కొనితెచ్చుకున్నది. నిరంతరం సెల్‌ఫోన్‌తో గడపడం, రాత్రుల్లో ఎక్కువగా మేల్కోవడం వల్ల మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత తలెత్తి ఉంటుంది. అలాగే ఆమెలో ప్రేమ వ్యవహారాలు ఉండే అవకాశం ఉంది. లేదా అశ్లీల వీడియోలు ఊడటం లాంటి వ్యసనం కూడ ఉండవచ్చు. ఇవి అనుమానం మాత్రమే నిజం కాక పోవచ్చు. అయితే మానసిక సమస్యలు, రుగ్మతలను అన్ని కోణాలలో పరిశీలించాలి. వ్యక్తిత్వం, ప్రవర్తన, ఆలోచనలల్లో లోపాలను కౌన్సెలింగ్ ద్వారా తగ్గించవచ్చు. తీవ్రమైన రుగ్మతలకు సైకియాట్రిస్టు చికిత్స తప్పని సరి. సైకియాట్రిస్టు ఇచ్చే మందుల వల్ల కొంతసైడ్ ఎఫెక్ట్ ఉంటాయి. అనడంలో సందేహం లేదు. చాలమందుల్లో సైడ్ ఎఫెక్ట్స్ కలిగించే పదార్థాలు ఉంటాయి. అయితే వాటి నుంచి బయట పడే మార్గాలు ఉంటాయి. డాక్టరును అడిగితే జాగ్రత్తలు, సూచనలు చెపుతారు. మాత్రలు వేసుకుంటే మత్తు కలుగుతుంది. బరువు పెరుగుతుంది, సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అనడం సహేతుకం కాదు. అన్ని మానసిక రుగ్మతలను కౌన్సెలింగ్, ఇతర ప్రక్రియలతో తగ్గించడం సాధ్యం కాదు. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమెలో ఉద్వేగ లోపాలు, మానసిక ఒత్తిడి, డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఆమె సెల్‌ఫోన్సు, రిమోట్లు పగలకొట్టడం బట్టి సైకోసిస్ లక్షణాలు కూడ ఉన్నాయనిపిస్తుంది. అయితే పూర్తి పరీక్షలు చేయకూడా రుగ్మతలను నిర్ధారించలేము. కాబట్టి తక్షణం సైకియాట్రిస్టు ద్వారా పరీక్షలు చేయించి చికిత్స ప్రారంభించండి. అనవసరంగా మీలో మీరు బాధపడటం మాని పరిష్కారం కోసం ప్రయత్నం చేయండి.

వ్యధ

# షిరిడీయే కాశీ

షిరిడీ మాఝే పండరీ పుర, సాయి బాబా రమావర' అంటూ కీర్తిస్తాడు దాసగణు మహారాజ్. డాక్టర్ రామస్వామి అయ్యంగార్, బచ్చు పాపయ్య శ్రేష్ఠితో కలసి షిరిడీ యాత్ర చేశారు. రామస్వామి గారికి షిరిడీయే కాశీ క్షేత్రమనిపించింది. దాసగణుకు షిరిడీని కాశీగా తలంచి, సాయిని విశ్వనాథునిగా సేవించి ఊరుకోలేదు. కాశీ యాత్ర చేసినవారు తమకు ఇష్టమైన ఒకదానిని కాశీలో విడచి పెట్టటం సామాన్యంగా జరిగే విషయము. ఇక్కడ డాక్టర్ రామస్వామి గారు కూడా అలాగే చేయాలని నిశ్చయించుకున్నారు. చిన్న తనం నుండి తమలపాకులు వేసుకోవటం ఆయనకు అలవాటు. అట్టి తమలపాకులను వదలటానికి నిర్ణయించుకున్నాడు.

ఆ ఇద్దరూ సాయిని దర్శించుకుని తిరుగు ముఖం పట్టారు 27 ఏప్రిల్ 1938న. షిరిడీ నుండి ఎద్దుల బండిపై వారు ప్రయాణం సాగిస్తున్నారు. చెట్టియార్ తన పాన్ డబ్బాను తీసి, తమలపాకులను యథావిధిగా వేసుకుంటున్నాడు. అయనయంగారికి తాను షిరిడీ నుండి కాకుండా మద్రాసు నుండి పాన్‌ను వదిలితే బాగుంటుంది అనిపించింది. పాన్ డబ్బా తీసి ఆకు, వక్కలను నమలసాగాడు. వెంటనే నోరంతా పొక్కింది. నాలుక పుండైంది. ఏదోలే అనుకున్నాడు. ఈ లోగా రహతా వస్తే తన వెంట పాన్ డబ్బాను బండిలోనే ఉన్న చెట్టియార్ దగ్గర ఉంచి, తమలపాకులు కొని తెచ్చుకున్నాడు. వాటిని దబ్బాలో పెడదామని చూస్తే డబ్బా కనిపించలేదు. ఏమైంది? చెట్టిగారక్కడే కూర్చున్నారు ఆశ్చర్యపాకులు వేసుకోవటం కాదుగదా, చివరకు ఏ పదార్థాన్ని నమలలేక, మ్రింగలేక పోయాడు. ఇలా 18 రోజులు గడిచాయి. అయ్యంగారికి తెలిసింది. తాను సాయికి ఇచ్చిన మాటను ఉల్లంఘించినందుకు అంటు తమలపాకులను అక్కడనే వదిలి, మరల అక్కడే వేసుకోవటం, మొదటనే రామదాసు నుండి వదలి పెడతాను అనుకుని, ప్రయాణంలో వేసుకుని ఉండవచ్చు. కాని అయ్యంగారు అట్లా చేయలేదు. సాయిపై ప్రేమాభిమానాలు అయనయంగార్‌కు ఉప్పొంగాయి. తన ప్రతి నడవడికను సాయి గమనిస్తున్నాడని గ్రహించాడు. సాయికి సంపూర్ణ శరణాగతుడయ్యాడు. ఈనాడు ఏప్రిల్ 27 సాయితో మొక్కుబడులు, తీర్చడాలు మొదలగు వాటితో జాగ్రత్తగా వ్యవహరించాలి అని గ్రహిద్దాం.



**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం



# మూడోసారి ఎసిసి ఛైర్మన్‌గా జైషా

**న్యూఢిల్లీ:** బిసిసిఐ కార్యదర్శి జైషా మరోసారి ఆసియన్‌క్రికెట్ మండలి అధ్యక్షుడిగా ఎన్నికయానయరు. ఎసిసి ఛైర్మన్‌గా ఎన్నిక కావడంజైషాకు వరుసగా ఇది మూడోసారి. శ్రీలంక క్రికెట్ అధనయక్షుడు షమ్మి సిల్వా జైషా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఎసిసి సభునయలంతా దానికి మద్దతుపలికారు. ఇండోనేషి యాలోని బాలి వేదికగా జరిగె నెసిసి వార్షిక సమావేశంలో జైషాను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు ఏసీసి ప్రకటించింది. తొలిసారిగా 2021లో బంగ్లాదేశ్‌క్రికెట్‌బోర్డు అధ్యక్షుడు నజ్ముల్ హసన్ వారసుడిగా బాధ్యతలు చేపట్టాడు. జైషా హయాంలో ఏసీసీ 2022లో ఆసియాకప్ టి20, 2023లో వన్డే ఫారానమట్‌లలో ఈ టోర్నీలను విజ యవంతంగా నిర్వహించారు. ఏసీసీ ఛైర్మన్‌గా ఎన్నికవడంపై జైషా స్పందిస్తూ నాపై నమ్మకం ఉంచినందుకు ధనన్యవాదా లని, ఆసియాలో ఇంకా ఈక్రికె ట్‌ను విస్తరించేందుకు మా వంతు కృషిచేస్తామని చెప్పాడు. జైషా హయంలోబంగ్లాదేశ్, ఇండియా, పాకిస్థాన్, శ్రీలం కలు,

# విశాఖ టెస్టుకు నలుగురు స్పిన్నర్లతో టీమిండియా!




**హైదరాబాద్:** ఇంగ్లండ్‌తో తొలిటెస్టులో ఘోరపరాభవం చవిచూసిన టీమిండియా రెండో టెస్టుకు మరింత సమస్యలు ఎదుర్కొంటున్నది. ఓవైపు గాయాల బెడద టీమిండియాను వేధిస్తుండగా మరోవైపు టీమ్ కాంబినేషన్ ఎంపిక తలనొప్పిగా మారింది. ముఖ్యంగా స్పిన్‌తోపాటు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వైజాగ్ పిచ్‌పై ఎలాంటి వ్యూహాలతో దిగాలనేది టీమిండియాకు సవాల్‌గానే కనిపిస్తోంది. స్టార్‌ప్లేయర్‌రవీంద్రజడేజా కెఎల్‌రాహుల్‌లుగాయాలతో దూరం కాగా వ్యక్తిగత కారణాలతో కోహ్లీ అందుబాటులో లేడు. మరోవైపు శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్ దారుణ వైఫల్యం ఇబ్బందిగా మారింది. కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వాలా సీనియర్లనే కొనసాగించాలా అనేది తేల్చుకోలేకుండా ఉంది. ఎక్స్‌ట్రా బ్యాటర్‌తో బరిలోకిరావాలా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకోవాల అనేది కూడా అంతుబట్టకుండా ఉంది. స్పిన్‌పిచ్‌లపై మహ్మద్ సిరాజ్‌పెద్దగానరపభావంచూపించకపోవడంతో ఆతనిస్థానంలో ఒక ఎక్స్‌ట్రా బ్యాటర్‌ను తీసుకోవాలని, నలుగురు స్పిన్నర్లతో బరిలోకి రావాలని మరికొందరు కోరుతున్నారు. మరోవైపు ఇంగ్లండ్‌కోచ్ మెక్‌కల్లమ్ నలుగురుస్పిన్నర్లతో ఆడేందుకు తాము సిద్ధమని చెప్పాడు. ఈక్రమంలోనే టీమిండియా టీమ్ కాంబినేషన్‌పై దృష్టిపెంచింది. తొలిటెస్టు తరహాలో ఇదనదరుపేసర్లు,ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగితే జట్టులో స్వల్పమార్పులుమాత్రమే ఉంటాయి. ఓపెనర్లుగా రోహిత్ జైస్వాల్ ఆడుతుంటే మూడోస్థానంలో శుభ్‌మన్‌గిల్, నాలుగోస్థానంలో రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్‌లు ఆడే అవకాశం ఉంది. శ్రేయస్ అయ్యర్ ఐదోస్థానంలో ఆడవచ్చు. గిల్‌పై వేటువేస్తే సర్ఫరాజ్‌తోపాటు రజత్‌పటీదార్ ఇద్దరూ అరంగేట్రంచేస్తారు. బ్యాటింగ్‌కోచ్ విక్రమ్ రాథోడ్ మాటలుచూస్తే గిల్‌కు ఛాన్స్ వస్తుంది. వికెట్‌కీపర్‌గా కెఎస్‌భరత్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్‌లు ఆడతారు. మూడోస్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్, వాషింగ్టన్ ఉందర్‌లలో ఒకరు బరిలోకి దిగుతారు. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకుంటే ఈ ఇద్దరూ ఆడతారు. పేసర్లుగా బుమ్రా, సిరాజ్‌లు ఉంటారు.ఎక్స్‌ట్రా బ్యాటర్ స్పిన్నర్‌ణు తీసుకుంటే సిరాజ్ బెంచ్‌కే పరిమితం. తుది అంచనా జట్టుపరంగాచూస్తే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్; రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్‌లు ఉంటారని

# హాలీవుడ్ వేడుకలా క్రికెట్ ఆస్ట్రేలియా అవార్డులు పంపిణీ




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా క్రికెట్ అవార్డుల వేడుకలు ఘనంగాజరిగాయి. సినిమా వేడుకలమాదిరిగా సాగిన ఈ కార్యక్రమంలో ఆటగాళ్లు సతీసమేతంగా హాజరయ్యారు. హాలివుడ్ హీరో హీరోయిన్లను తలపించేలా ఆసీస్ ఆటగాళ్లు తయారయి వచ్చారు. వారిభార్యలు కూడా హాలివుడ్ హీరోయిన్‌ల మాదిరిగా కెమేరాలకు ఫోజులిచ్చారు. గత ఏడాది అసాధారణ ప్రతిభ చూపించిన క్రికెటర్లకు క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు అవార్డులు అందించింది. క్రికెట్ ఆస్ట్రేలియా అందించే అవార్డుల్లో ఉత్తమ అవార్డు అలెన్‌బోర్డర్ మెడల్ మిచెల్‌మార్ష్‌కు దకినకంది. రెండు ఐసిసి టైటిళ్లు గెలిపించిన ప్యాట్‌కమిన్స్‌కు బదులు మిచెల్ మార్ష్‌కు ఈ అవార్డు ఇవ్వడం గమనార్హం.గత ఏడాది క్రికెట్‌కు వీడ్కోలు పలికిన షాన్ మార్ష్, మెగ్ లాన్నింగ్, ఆరోన్‌ఫించ్, డేవిడ్ వార్నర్లను కూడా ఘనంగా సన్మానించారు. ఇక మిచెల్‌మార్ష్‌కు అలెన్‌బోర్డు అవార్డుదక్కితే బెలిండా క్లార్క్ అవార్డును అష్లే గార్ట్‌నర్‌కు దకినకంది. షేన్‌వార్న్ పురుషుల బెస్ట్ టెస్ట్‌ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా నాథన్ లయన్‌కు వచ్చింది. పురుషుల వన్డే ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా మిచెల్‌మార్ష్, మహిళల వన్డే ప్లేయర్, టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎల్లిస్ పెర్రీ, పురుషుల టీ20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్ జాసన్‌బెహ్రెండార్ఫ్, పురుషుల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయార్‌గా కామెరూన్ బెన్‌క్రాఫ్ట్, మహిళల డొమెస్టిక్ క్రికెట్ ఆఫ్‌ది ఇయర్‌గా సోఫీడే, ఎలిస్ విల్లనీ, బ్రాడ్‌మన్‌యంగ్‌క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఫెర్గస్ ఓనీల్‌కు దక్కాయి. ఇక బెట్టీ విల్సన్ యంగ్‌క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ ఎమ్మాడీ బ్రౌఫ్, కమ్యూనిటీ ఇంపాక్ట్ అవార్డు ఆష్లే గార్టనర్, బిబిఎల్ ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ మాథ్యూషార్ట్, డబ్ల్యుబిబిఎల్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా చమరి ఆటపట్టు, పూల్‌వర్స్ క్రికెట్ బ్లాస్టర్ అవార్డు తాజ్‌బోవర్‌కు లభించాయి.




# రెండో టెస్ట్‌కు జాక్‌లీచ్ దూరం

**విశాఖపట్టణం:** టీమిండియాపై తొలిటెస్టులోజోరుమీదున్న ఇంగ్లండ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కీలక స్పిన్నర్ జాక్ లీచ్ రెండోమ్యాచ్‌కు దూరం అవుతున్నాడు. మోకాలి గాయం కారణంగా ఆతడు విశాఖ టెస్టుకు అందుబాటులోకి రాకపోవచ్చు. జాక్ లీచ్ స్థానంలో పాక్‌మూలాలున్న యువ స్పిన్నర్ షోయబ్ బషీర్ ఇంగ్లండ్ తరపున అరంగేట్రంచేయనున్నట్లు వినవస్తోంది. ఉపఖండ పిచ్‌లపై బంతి బాగా టర్న్ అవుతుందన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ తొలిటెస్టులో ఇంగ్లండ్ ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లతో బరిలోకి దిగింది. సీనియర్ జాక్ లీచ్‌తోపాటు యువ బౌలర్లు రెహాన్ అహ్మద్, టామ్ హార్ట్లీలను తుదిజట్టులో ఆడించింది. వీరంతా మెరుగ్గా ఆడి జట్టు విజయంలో పాలుపంచుకోగా పార్ట్‌టైమ్ స్పిన్నర్ జోరూట్‌కూడా బాగా రాణించాడు. హార్ట్లీ ఏకంగా తొమ్మిది వికెట్లు తీస్తే రూట్‌ఐదు, రెహాన్‌మూడు, జాక్‌లీచ్‌రెండు వికెట్లు తీసారు. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో జాక్‌లీచ్ ఎడమ మోకాలికి గాయం అయింది. బానయటర్ ఒలిపోప్ మంచి ఇన్నింగ్స్‌కు తోడుగా బౌలర్లు రాణించడంతో తొలిటెస్టులో ఇంగ్లండ్ 28పరుగులతో భారత్‌పై గెలిచింది. ఫిబ్రవరి రెండవ తేదీనుంచి విశాఖ స్టేడియంలో రెండో టెస్ట్ మొదలవుతుంది. ఇప్పటికే ప్రాక్టీస్ సెషన్ మొదలుకాగా జాక్‌లీచ్‌నెట్ సెషన్‌కు దూరంగా ఉన్నాడు.

# ప్యారిస్ ఒలింపిక్స్‌కు శరవణన్ క్వాలిఫైడ్!

**న్యూఢిల్లీ:** గత ఏడాది హ్యాంగ్‌జౌ వేదికగా ముగిసిన ఆసియా క్రీడల్లో కాంస్యపతకం సాధించిన భారత సెయిలర్ విష్ణుశరవణన్ పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. సెయిలింగ్‌క్రీడలో భారత్‌నుంచి అర్హత సాధించిన తొలి సెయిలర్ విష్ణునే కావడం గమనార్హం. ఆస్ట్రేలియాలోని అడిలైడ్ వేదికగాజరుగుతున్న ఐఎల్‌సిఎ-7 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రాణించిన ఆతడు ప్యారిస్ బెర్త్‌ను దక్కించుకున్నాడు. ఈ ఈవెంట్‌లో ఆసియా దేశాలనుంచి ఏడు బెర్త్‌లుండగా ఆసియా గేమన్సతోపాటు ఇటీవలికాలంలో మెరుగ్గారాణిస్తూ ర్యాంకులపంట పండిసునతన్న హాంకాంగ్, థాయిలాండ్, సింగపూర్‌సెయిలర్లను శరవణన్ వెనక్కి నెట్టేశాడు. ఆర్మీలు ప్రస్తుతం సుబేదార్‌గాపనిచేస్తున్న24 ఏళ్ల విష్ణు ఓవరాల్‌గా ఈ ఈవెంట్‌లో 174 స్కోరుచేసాడు. మ ఒత్తంగా 152మంది పాల్గొంటున్నఈ ఈవెంట్‌లో విష్ణు 26వ స్థానంలో ఉన్నాడు. ఆసియా దేశాల తరపున విష్ణు అగ్రస్థానంలోనిలిచాడు. విష్ణు 2019లో అండర్ 21 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం పొందాడు.

# ఐసిసి టాప్‌టెన్‌లో కోహ్లీ ఒక్కడే!




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ఐసిసి తాజాగా విడుదలచేసిన టెస్ట్ ర్యాంకుల్లో టీమిండియానుంచి విరాట్‌కోహ్లీ ఒక్కడే టాప్ 10లో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ 767 రేటింగ్ పాయింట్స్‌తో ఆరోస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌తో తొలిరెండు టెస్ట్‌లకు వ్యక్తిగత కారణాలతో కోహ్లీ తప్పుకున్న సంగటతి తెలిసిందే. తొలిటెస్టు ఆడకపోయినా కోహ్లీ ఒకస్థానం మెరుగుపరుచుకుని ఆరోస్థానంలో నిలిచాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 729 రేటింగ్ పాయింట్స్‌తో ఒకస్థానం దిగజారి 12వ స్థానంలో నిలిచాడు. గత ఏడాది ఆటకు దూరంగా ఉన్న రిషబ్‌పంత్ 721 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జోరూట్ 832, ఆసీసన స్టార్ బానయటర్ స్టీవ్‌స్మిత్ 818 న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్‌మిచెల్ 786, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 768 వరుసగా టాప్ ఐదుస్థానాల్లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 853 రేటింగ్‌పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇక జస్‌ప్రీత్‌బుమ్రా ఒకస్థానం ఎగబాకి నాలుగోస్థానంలో ఉన్నాడు.రవీంద్రజడేజా నాలుగోప్లేస్‌లో ఉన్నాడు. దక్షిణాఫ్రికా స్టార్ పేసర్‌కగిసో రబాబా ఆసీస్ కెప్టెన్‌ప్యాట్ కమిన్స్ రెండుమూడు ప్లేస్‌ల్లో ఉన్నారు. టెస్ట్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్రజడేజా, రవిచంద్రన్ అశ్విన్ తమ టాప్-2 రానయంకులు నిలబెట్టుకున్నారు. అక్షరపటేల్ ఒకస్థానం దిగజారి ఆరోస్థానంలో నిలిచాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ తన మూడోస్థానం నిలబెట్టుకున్నాడు.

## వాణిజ్యం

# మారుతిసుజుకి నికరలాభం రూ.3130 కోట్లు



**న్యూఢిల్లీ, జనవరి 31:** మారుతి సుజుకి మూడో త్రైమాసికం లాభాలు 33శాతం పెరిగాయి. మార్కెట్ నిపుణుల అంచనాలు సైతం అధిగమించి లాభాలు నమోదు చేసింది. ఎస్‌యువిల అమ్మకాలు భారీ ఎత్తున పెరగడంతో రాబడులు పెరిగి లాభాలు కూడా పెరిగాయి. నికరలాభాలు రూ.3130 కోట్లుగా డిసెంబరు త్రైమాసికంల నమోదు చేసింది. కంపెనీ అంతకుముందు ఏడాది ఈ సారి మార్కెట్ నిపుణుల అంచనాల ప్రకారం రూ.2978 కోట్లుగా ఉన్నప్పటికీ వాటిని అధిగమించి నమోదు చేసింది. రాబడులు కూడా 15శాతం పెరిగి రూ.33,309 కోట్లకు చేరాయి. ఇతర సర్వేల్ల 33,470 కోట్లుగా మాత్రమే అంచనా వేసింది. నిర్వహణ లాభాలు 38శాతం పెరిగి రూ.3908 కోట్లకు చేరాయి. అదే మార్కెట్ అంచనాల్ల రూ.3902 కోట్లు మాత్రమే ఉన్నాయి. పన్నుల చెల్లింపులకు ముందున్న లాభాల మార్జిన్ 11.73శాతం పెరిగింది. అంతకు ముందు కేవలం 9.75శాతం మాత్రమే ఉన్నాయి. మార్కెట్ అంచనాలు 11.7శాతం మాత్రమే నని తేలింది. ఇక అమ్మకాలు 7.6శాతం పెరిగి 5.01 లక్షల యూనిట్లను ఈ త్రైమాసికంల విక్రయించారు. ఎస్‌విల విక్రయాలు కంపెనీ రాబడులు లాభాలను పెంచినట్లు నిపుణులు చెపుతున్నారు. అలాగే ఉత్పత్తి వ్యయం తగ్గడం, ఎగుమతులు గతంల ఎన్నడూ లేని విధంగా పెరగడంతో లాభాలు అత్యంత ఎక్కువ నమోదు చేసాయి. అమ్మకాల పర్సంటేజి 170 బేసిస్ పాయింట్లు పెరిగి 74శాతంగా డిసెంబరున త్రైమాసికంల నమోదు చేసాయి. మారుతిసుజుకి షేర్లు రెండుశాతం ఎగువన 10,152.05 రూపా యలుగా ఎన్‌ఎస్‌ఇల ట్రేడ్ అయ్యాయి. అంతకుముందు బెంచ్ మార్క్ నిఫ్టీల 0.77శాతంగా పెరిగి నట్లు తేలింది. మొత్తంగా చూస్తే ఆట మొబైల్ రంగంల మారుతి సుజుకి లాభాలు, రాబడులపరంగా నంబర్‌వన్‌గా నమోదయిం దని చెప్ప వచ్చు.

# రిలయన్స్ మళ్లీ నం.1!

**ముంబై, జనవరి 31:** ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరోసారి సత్తాచాటింది. భారత్ నుంచి అత్యంత విలువైన కంపెనీల జాబితాల అగ్రస్థానంల నిలిచిది. 2023 సంవత్సరానికి సంబంధించి హురున్ గ్లోబల్ ప్రపంచంల అత్యంత విలువైన 500 కంపెనీల జాబితాను బుధవారం విడుదలచేసింది. ఈ జాబితాల రిలయన్స్ 44వ స్థానంల నిలిచింది. భారత్ నుంచి గతేడాది కూడా అగ్రస్థానంల నిలిచిని రిలయన్స్, ఈ సారి మాత్రం 198 బిలియన్ డాలర్ల విలువతో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. అయితే కంపెనీ విలువ 2శాతం మేర క్షీణించడంతో ఓవరాల్ ర్యాంకుల్ల 10 స్థానాలు కోల్పోయింది. టాప్-500 జాబితాల భారత్ నుంచి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 60వ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 68వ ర్యాంకులను దక్కించుకున్నాయి. 2023ల టిసిఎస్ విలువ 14శాతం పెరిగి 158 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో అంతకుముందు యేడాదితో పోలిస్తే ఐదు స్థానాలను మెరుగుపరుచుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల హెచ్‌ఇఎఫ్‌సి విలీనంవల్ల కంపెనీవిలువ అమాంతం పెరిగింది. దీంతో ఈ బ్యాంకు ఏకంగా 43స్థానాలను మెరుగుపరుచుకుంది. భారత్‌నుంచి కొత్తగా టైటాన్, సన్‌ఫార్మా కొత్తగా టాప్-500 జాబితాల చోటు దక్కించుకున్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీటు టల్‌గ్యాస్ కంపెనీలు వాటా విలువలు కోల్పోయి ఈ జాబితాల నుంచి వైదొలి గాయి. ఇటీవల కాలంల ఆయా కంపెనీల విలు వలు పెరగడం విశేషం. భారత్ నుంచి మొత్తంగా 18 కంపెనీలతో ఈ జాబితాల భారత్ ఆరో స్థానంల నిలిచింది. ఇక ప్రపంచ వ్యాప్తంగా చూస్తే, ఆపిల్,మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్, అమెజాన్, ఎన్విడియా అత్యంత విలువైన కంపెనీల జాబితాల టాప్-5ల చోటు దక్కించుకున్నాయి. ఈ కంపెనీలన్నీ తొలిసారి ఒక లక్ష కోట్ల డాలర్లు దాటడం విశేషం. ఇందుల తొలి నాలుగు కంపెనీలు గతేడాది కూడా అవేస్థానాల్ల ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, ఎన్విడియా ఏఐ కంపెనీ చాట్‌జిపిటితో సంబంధం కలిగి ఉండడంతో వాటి విలువ భారీగా పెంచుకోగలిగాయి. చాట్‌జిపిటి మాతృ సంస్థ ఓపెన్‌ఏఐల మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు పెట్టింది.



# 5% తగ్గిన పసిడి గిరాకీ

**ముంబై, జనవరి 31:** ప్రపంచవ్యాప్తంగా బంగారం గిరాకీ 2023ల ఐదు శాతం తగ్గి 4,448.4 టన్నులకు చేరిందని 'ప్రపంచ స్వర్ణ మండలి(డబ్ల్యూజిసి)' నివేదిక తెలిపింది. ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల పెట్టుబడుల నుంచి ఉపసంహరణల వల్లే గిరాకీ తగ్గిందని వివరించింది. 2022ల 4,699 టన్నుల బంగారానికి గిరాకీ నమోదైనట్లు గుర్తుచేసింది. అత్యధికంగా ఐరోపాల పసిడి గిరాకీ 180 టన్నుల మేర తగ్గింది. 2013 తర్వాత ఈ ప్రాంతంల ఈ స్థాయి క్షీణత ఇదే తొలిసారి. ఈక్విటీ మార్కెట్లు రాణించడం, వడ్డీరేట్ల కోత అంచనాల్ల అనిశ్చితి వల్లే పసిడి ఇటిఎఫ్‌ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ పెద్దఎత్తున నమోదైం దని డబ్ల్యూజిసినివేదిక వివరించింది. కేంద్ర బ్యాంక్ ఆఫ్ చైనా 225 టన్నులు, బ్యాంకు ఆఫ్ పోలెండ్ 130 టన్నుల బంగారాన్ని తమ నిల్వల్ల చేర్చుకున్నాయని వెల్లడిం చింది. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఉజ్బెకిస్థాన్, నేషనల్ బ్యాంకు ఆఫ్ కజకిస్థాన్ అత్యధికం గా విక్రయించాయి. 2010 నుంచి కేంద్ర బ్యాంకులు నికర పసిడి కొనుగోలుదారులుగా నిలుస్తున్నాయి. అప్పటి నుంచి దాదాపు 7,800 టన్నుల బంగారాన్ని కొన్నాయి. దీంట్ల మూడో వంతు నిల్వలను గత రెండేళ్ల నే సమకూర్చుకొన్నాయి. మన భారతీయ రిజర్వు బ్యాంకు గత యేడాది 16.2టన్ను ల బంగారాన్ని కొనుగోలు చేసింది. నాణేలు, బిస్కెట్లకు గిరాకీ మూడు శాతం తగ్గింది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఆభరణాల మార్కెట్ల గిరాకీ 17శాతం పుంజుకోవడం విశేషం. భారత్‌ల మాత్రం ఈ విభాగంల తొమ్మిది శాతం క్షీణత నమోదైంది.

# విప్రోల వందల మంది టెక్కీల లేఆఫ్స్..

**ముంబై, జనవరి 31:** దేశంల ని టాప్ టెక్ కంపెనీల్ల నాలుగో స్థానంల ఉన్న విప్రో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఐటి సేవల సంస్థ అత్యల్ప ఆదాయ మార్జిన్లను డిసెంబర్ త్రైమాసిక ఫలితాల్ల పోస్ట్ చేసింది. దీంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోం ది. లాభదాయకత 16శాతా నికి పడిపోవడంతో లేఆఫ్‌మంత్రాన్ని అందుకుంది. ఈసమయంల టిసిఎస్ మార్జిన్లు 25శాతం, ఇన్ఫోసిస్ మార్జిన్లు 20.5శాతం ఉండగా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లాభదాయకత 19.8శాతంగా ఉన్నట్లు ఫలితాల్ల ప్రకటించాయి. కంపెనీ ఖర్చుల తగ్గింపుకు దిగడంతో లేఆఫ్స్ మొదలవగా బాధిత ఉద్యోగులకు నెల ప్రారంభంల నోటీసులను విప్రో యాజమాన్యం పంపినట్లు వెల్లడైంది. ఈ క్రమంల వంద లాది మంది మిడ్-లెవల్ ఎగ్జిక్యూటివ్‌లు లేఆఫ్ అవుతున్నారు. విప్రో 2021ల క్యాప్కో కన్సల్టింగ్‌ను 1.45బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది. అయితే కరోనా తర్వాత వ్యాపారం మందగించడంతో కంపెనీకి కొత్త కష్టాలు ఎదురయ్యాయి. ప్రస్తుత త్రైమాసికంల లాభాలను మెరుగుపరిచే బాధ్యతను విప్రో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అపర్ణ అయ్యర్‌కు అప్పగించారు. అయితే ఇప్పటి వరకు లేఆఫ్ నివేదికలపై విప్రో అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే మారుతున్న మార్కెట్ వాతావరణంతో పాటు ఏఐ సవాళ్ల మధ్య టాలెంట్ రీస్ట్రక్చరింగ్ వ్యూహాన్ని కంపెనీ ప్రస్తుతం అవలంభిస్తోందని తెలుస్తోంది.

# సుజ్లాన్ ఎనర్జీ నికర లాభం రూ.203 కోట్లు

**ముంబై, జనవరి 31:** ఇండియాతో పాటు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక ఇంధనం వైపు మళ్లుతున్నాయి. పైగా భారత ప్రభుత్వం కూడా రానున్న కాలంల ఈ రంగాన్ని ప్రోత్సహించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్ల రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి చెందిన విండ్ ఎనర్జీ కంపెనీ సుజ్లాన్ మూడవ త్రైమాసిక ఫలితాలను నమోదు చేసింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసిక కాలానికి కంపెనీ నికర లాభం రూ.203 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే కాలంల కంపెనీ ఆదాయం రూ.78.36 కోట్ల కంటే ప్రస్తుత లాభాలు 159.11 శాతం అధికంగా ఉన్నాయి. ఎఫ్‌వై24 మూడవ త్రైమాసికంల కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 7.17 శాతం పెరిగి రూ.1,552.91 కోట్లకు చేరుకుంది. ఇది అంతకు ముందు యేడాది కాలంల కేవలం రూ.1,448.97 కోట్లుగా ఉన్నాయి. బుధవారం కంపెనీ తన కార్పొరేట్ వ్యాపార ఫలితాలను ప్రకటించడంతో స్టాక్ ధర 4.86 శాతం పెరిగి యేడాది గరిష్ట స్థాయి రూ.45.95కు చేరింది. పెట్టుబడిదారులు కూడా తక్కువ ధరల అందుబాటుల ఉన్న కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తిని కనబరచడంతో షేర్ ధర కొత్త జీవితకాల గరిష్టాలకు చేరుకుంది. కంపెనీ ప్రస్తుతం కొత్త కస్టమర్ల నుంచి గణనీయంగా ఆర్డర్లను పొందుతూ పటిష్టంగా ఉన్నట్లు సుజ్లాన్ గ్రూప్ వైస్-ఛైర్మన్ గిరీష్ తంతి వెల్లడించారు. వ్యాపారంల కస్టమర్లు తమకు అందించిన నమ్మకంతో గ్రీన్ ఎనర్జీ ఆకాంక్షలను సాకారం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.





# మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకం తగ్గింపు

**న్యూఢిల్లీ, జనవరి 31:** బడ్జెట్ ప్రసంగానికి ఒక రోజు ముందు మోడీ ప్రభుత్వం మొబైల్ విడిభాగాల దిగుమతిపై సుంకాన్ని 15శాతం నుంచి 10శాతానికి తగ్గించింది. దీనిపై దేశంల మొబైల్ తయారీ పరిశ్రమ సంతోషం వ్యక్తం చేస్తోంది. తాజాగా చేసిన ప్రకటనతో రానున్న కాలంల మొబైల్ ఫోన్ ధరలు దేశంల తగ్గనున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే 5జి సాంకేతికత ఉన్న ఫోన్లను కొనాలనుకుంటున్న చాలా మంది వినియోగదారులకు ఇది పెద్ద శుభవార్తని చెప్పుకోవచ్చు. ఐఫోన్ వంటి దిగ్గజ కంపెనీ కూడా ఇండియాల తన ఫోన్ల తయారీ, అసెంబ్లింగ్ కేంద్రాలను భారీగా విస్తరిస్తున్న విషయం విదితమే. ప్రపంచవ్యాప్తంగా వీటిని ఎగుమతి చేస్తోంది. దీనికి తోడు మేడ్ ఇన్ ఇండియా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేసేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే మంచి ఫీచర్లు ఉన్న ఫోన్ల ధరలు తగ్గడం దేశీయ సామాన్య ప్రజలకు ఖర్చులను తగ్గిస్తూ ఊరటను కలిగిస్తుందని వారు అంటున్నారు. భారత్‌ల స్మార్ట్‌ఫోన్‌ల తయారీ వ్యయాన్ని తగ్గించడానికి, దానితో సమానంగా పోటీపడేందుకు మొబైల్ ఫోన్ రంగానికి సంబంధించిన కంపెనీలు దాదాపు 10 యేళ్లుగా దిగుమతి సుంకాన్ని తగ్గించడం విశేషం. ఈ వ్యాపారంల చైనా, వియత్నాం వంటి పోటీదారులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ ప్రోత్సాహం ఇండస్ట్రీని ప్రేరేపిస్తుంది. భారత్ నుంచి మొబైల్ ఫోన్ ఎగుమతులు వచ్చే రెండేళ్లల మూడు రెట్లు పెరిగి 39 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని భారత సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పేర్కొంది. అలాగే 2024ల భారతీయ మొబైల్ పరిశ్రమ సుమారు 50 బిలియన్ డాలర్లు విలువైన మొబైల్ ఫోన్‌లను తయారు చేస్తుందని అంచనా వేయబడింది.



# భారీ లాభాల్ల ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ లాభాల్ల ముగిసాయి. గురువారం కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుండగా, ఈ నేపథ్యంల అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. ఉదయం స్వల్ప నష్టాల్ల ప్రారంభమైన సూచీలు, భారీ లాభాల్ల ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 71,073.04 పాయింట్ల వద్ద నష్టాల్ల మొదలైంది. తర్వాత కాసేపటికే లాభాల్లకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేల 70,846-71,851.39 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 612.21 పాయింట్ల లాభంతో 71,752.11 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 203.60 పాయింట్ల లాభంతో 21,725.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంల రూపాయి విలువ రూ.83.04గా ఉంది. ఎల్‌అండ్‌టి, టైటాన్ వంటి షేర్లు మినహా మిలిగిన అన్ని షేర్లూ లాభాల్ల ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 81.78 వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ ధర 2055 డాలర్ల స్థాయిల కొనసాగుతోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.